నేటి మీ కపిల్ చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
46 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

ESTD: 1999
www.voodayam.com

# వుదయం


నేటి మీ కపిల్ చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
46 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

హైదరాబాద్ 04-05-2026 సోమవారం | సంపుటి : 27 | సంచిక : 62 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | Follow us on

## ఆశావహులు

# ఆగాల్సిందేనా..?

### మంత్రివర్గ విస్తరణ ఇప్పట్లో లేనట్టే



కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చినప్పటి నుంచి మంత్రి పదవిపై ఆశగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా రేసులో ఉన్నారు. ఈసారి ఆయన ఆశగా కూడా ఉన్నారు. అయితే కోమటిరెడ్డి బ్రదర్స్ విషయంలో హైకమాండ్‌దే ఫైనల్ నిర్ణయం కానుంది. మంత్రి పదవి కోసం చూస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు కేబినెట్ హోదాతో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చినా బాధ్యతలు చేపట్టలేదు. వీరితో పాటు మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు కేబినెట్‌లో చోటుకోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇప్పటివరకు మంత్రులుగా ఉన్నవారిలో పలువురి పనితీరుపై కాంగ్రెస్ హైకమాండ్ అసంతృప్తితో ఉందని.. ఈ నేపథ్యంలోనే ఒకరిద్దరికి కేబినెట్ నుంచి ఉద్వాసన పలికి.. వారి స్థానంలో కొత్త వారిని తీసుకువస్తారనే చర్చ జరుగుతోంది. అదే జరిగిందే.. ఎవరినైతే తొలగిస్తారో.. అదే సామాజిక వర్గం నుంచి ఇంకొకరికి అవకాశం కల్పించనున్నారు. ఇక కీలక శాఖలు కూడా ఒకరి నుంచి మరొకరికి మార్చే అవకాశాలు కూడా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది.

- ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు, విజయోత్సవ సంబరాల తర్వాతే కేబినెట్ విస్తరణ
- రెండు ఖాళీల్లో ఒకటి ఎస్టీలకు కేటాయించే అవకాశం
- పలువురు మంత్రులకు ఉద్వాసన పలికి కొత్త వారికి ఛాన్స్

హోం మంత్రిత్వ శాఖను ఒక సీనియర్ మంత్రికి అప్పగించే అవకాశాలు ఉన్నాయని, ఇతర శాఖల్లో కూడా కొన్ని మార్పులు, చేర్పులు ఉంటాయని తెలుస్తోంది. అయితే ఒక శాఖను మార్చితే.. దాన్ని సర్దుబాటు చేసేందుకు చాలా మార్పులు చేయాల్సి వస్తుందని.. అలా చేయడంతో మరింత గందరగోళం తలెత్తుందనే భయాల నేపథ్యంలో ఆ ప్రయత్నం జరగకపోవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం దృష్టిపెట్టేందుకు కాస్త సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

**హైదరాబాద్, మే 3 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో మంత్రి వర్గంలో మార్పులు, కొత్త వారికి అవకాశం కల్పించడంపై నెలకొన్న సస్పెన్స్ కు ఇప్పట్లో తెరపడే పరిస్థితి కానరావడం లేదు. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన ఉంటుందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నా దానికి ఇంకొన్ని రోజులు ఆగాల్సిన పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుతం 5 రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కాగా.. నేడు ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలోనే కేరళలో కాంగ్రెస్ కూటమి యూడీఎఫ్‌కు మెజార్టీ వస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాల మధ్య.. హస్తం పార్టీ హైకమాండ్.. అటు వైపు దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణ ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన వారికే కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోద ముద్ర వేసే అవకాశాలు ఉన్నాయి. అదే సమయంలో ఇప్పటికే కేబినెట్‌లో ఉన్న పలువురు మంత్రుల వ్యవహార శైలిపై హైకమాండ్

మిగతా 2లో

# ఇండ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేదు

### త్వరలోనే రెండో విడత 'ఇందిరమ్మ' ఇళ్ల మంజూరు

- సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేదు
- ప్రజా దర్బార్లలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసమే దరఖాస్తులు
- గత ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ పరిస్థితి కారణం
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే ప్రభుత్వ బాధ్యత
- కూసుమంచి ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి భరోసా

2



ఖమ్మం జిల్లా లోని కూసుమంచి ప్రజా దర్బార్‌లో ఓ మహిళతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కరచాలనం

# ఇంకా ఎప్పుడు కొలిక్కి వచ్చేనో..?

- చమురు ఉత్పత్తి పెంపునకు
- ఒపెక్+ ఓకే.. కానీ, కాగితాల మీదేనా?
- హోర్ముజ్ జలసంధి తెరుచుకోకపోవడం,
- ఇంకా కొలిక్కి రాకపోవడంతో ఒపెక్+
- దేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితిలో లేవు



**వుదయం డెస్క్, మే 3 :** జూన్ నెలలో చమురు ఉత్పత్తి కోటాను పెంచేందుకు చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్+ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సంబంధించిన వర్గాలు తెలిపాయి. ఇరాన్– అమెరికా వ్యవహారం ఇంకా కొలిక్కి రాకపోవడం, హర్మూజ్ జలసంధి తెరుచుకోకపోవడంతో వాస్తవంలో ఒపెక్+ దేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితిలో లేవు. దీంతో ఈ అంగీకారం కేవలం కాగితాలకే పరిమితం కానునట్టు కనిపిస్తుంది. ఫిబ్రవరి చివర్లో ప్రారంభమైన యుద్ధం కారణంగా ప్రపంచంలోనే చమురు రవాణాకు అత్యంత కీలక మార్గం 'హర్మూజ్ జలసంధి' మూతపడింది.

మిగతా 2లో

# కోల్ మైన్‌కు గ్రీన్ సిగ్నల్

### రామగుండం కోల్ మైన్ కు పర్యావరణ అనుమతులు

- 2 ఓసీ గనులు, 3 భూగర్భగనుల బొగ్గు నిల్వల తవ్వకం కోసం రూపొందించిన విశిష్ట ప్రాజెక్టు
- భూగర్భ బొగ్గు నిల్వల గరిష్ట వినియోగం కోసం ప్రణాళిక
- 314.98 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సద్వినియోగమే లక్ష్యం
- ఏడాదికి 210 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి
- 25 ఏళ్లపాటు కొనసాగనున్న బొగ్గు తవ్వకాలు
- రామగుండం రీజియన్ కు కొత్త ఊపిరిలు పోస్తున్న ప్రాజెక్ట్



సాధారణంగా భూగర్భంలో బొగ్గు తవ్వకం అయిపోయిన తర్వాత కూడా కొంతమేర బొగ్గు గనిలో మిగిలిపోతుంది. ప్రకృతి వరప్రసాదమైన బొగ్గును ఈ విధంగా వదిలివేయకుండా సద్వినియోగం చేసుకోవడం కోసం సింగరేణి సంస్థ గతంలో మూతపడిన భూగర్భ గనుల ప్రదేశంలో ఓపెన్ కాస్ట్ గనులను ప్రతిపాదించి అనుమతులు సాధించి బొగ్గు తవ్వకాలు విజయవంతంగా నిర్వహించింది. వీటిలో కొత్తగూడెంలోని గౌతమ్ ఖని ఓపెన్ కాస్ట్ గని, మణుగూరులో మణుగూరు ఓపెన్ కాస్టు గని మరికొన్ని ఓసీ గనులతో పాటు తాజాగా కొత్తగూడెంలోని వీకే కోల్ మైన్ ను పేర్కొనవచ్చు. ఇదే తరహాలో రామగుండం–1 ఏరియాలో మూతపడిన జీడీకే–10 ఇంక్లైన్ గనిలో మిగిలి ఉన్న 56.79 మిలియన్ టన్నుల బొగ్గు, రామగుండం–2 ఏరియాలో త్వరలో మూతబడనున్న వకీల్ పల్లి గనిలో మిగిలి ఉండే 28.99 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీయడం కోసం అక్కడ ఓపెన్ కాస్ట్ తరహా మైనింగ్ జరపాలని యోచించింది.

**హైదరాబాద్, మే 03 (వుదయం ప్రతినిధి) :** సింగరేణి సంస్థ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వినూత్నమైన రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ ఇటీవల ప్రాథమిక అనుమతుల మంజూరుకు అంగీకారం తెలిపింది.. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ నుండి సింగరేణి యాజమాన్యానికి సందేశం ఇచ్చింది. మరో పది రోజుల్లో అనుమతి పత్రాలు రానున్నాయి. సంస్థ సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి మార్గనిర్దేశంలో డైరెక్టర్లు, అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించడం విశేషం.సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా ఏడాదికి 210 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యంతో రూపొందించిన ఈ వినూత్న ప్రాజెక్టుకు ప్రాథమిక పర్యావరణ అనుమతులు లభించడంతో సింగరేణి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. మూతపడుతున్న పాత గనుల ఉత్పత్తిని భర్తీ చేయడానికి, ఇప్పటికే కనీస అనుమతులు ఉన్న 2 ఓపెన్ కాస్ట్ గనులు, 3 భూగర్భ గనుల పరిధిలోని బొగ్గును ఇంకా తవ్వి తీయటానికి అనువుగా ఉన్న 314.98 మిలియన్ టన్నుల నిల్వలను ఉత్పత్తి చేయడానికి ఈ ప్రాజెక్టును రూపొందించారు.

మిగతా 2లో

# పట్ట పగలు పక్కా ప్లాన్

- కరీంనగరంలో కాల్పుల కలకలం
- పట్టపగలే సినీ ఫక్కీలో పీఎంజే జ్యువెలరీ షాపులో భారీ దోపిడీ
- సిబ్బందిపై తుపాకులతో తెగబడ్డ ఐదుగురు దుండగులు
- కొనసాగుతోన్న పోలీసుల దర్యాప్తు

ముగ్గురికి తీవ్ర గాయాలు




**కరీంనగర్, మే 03 (వుదయం ప్రతినిధి) :** కరీంనగరం తుపాకుల మోతతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అత్యంత రద్దీగా ఉండే పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో ఆదివారం సినీ ఫక్కీలో భారీ దోపిడీ జరిగింది. ఈ ఘటన స్థానికంగా భయాందోళనలు సృష్టించింది. పథకం ప్రకారం రెండు బైకులపై వచ్చిన ఐదుగురు దుండగులు.. సినిమా ఫక్కీలో షోరూమ్‌లోకి చొరబడి సిబ్బందిని తుపాకులతో బెదిరించారు. దోపిడీని అడ్డుకునేందుకు ప్రయత్నించిన సిబ్బందిపై దుండగులు కనికరం లేకుండా కాల్పులు జరిపారు.ఈ కాల్పుల్లో దుకాణానికి చెందిన ఒక సిబ్బంది అక్కడికక్కడే రక్తపు మడుగులో కుప్పకూలాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా..

మిగతా 2లో

# ఉత్కంఠకు నేటితో తెర

- బ్యాలెట్ లో ఎవరిదో విజయం
- నేడు 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికల ఫలితాలు
- కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన ఎన్నికల కమిషన్




2

# తెలంగాణ జిల్లాల్లో వర్షం



**హైదరాబాద్, మే 3 (ఎంఎంస్) :** భానుడి ఎండవేడిమికి కాస్త ఉపశమనం కలిగించాయి వానలు. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడ్డాయి. ఎండవేడితో అల్లాడుతున్న ప్రజలకు ఊరటనిచ్చాయి. సూర్యాపేటలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది.

మిగతా 2లో

# పార్టీల్లో టెన్షన్.. టెన్షన్..

### ఓట్ల లెక్కింపునకు బెంగాల్ సిద్ధం • ఆ 11 జిల్లాల్లో ఎందుకు హై అలర్ట్?



**న్యూఢిల్లీ, మే 3 (వుదయం బ్యూరో) :** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేడు వెలువడతుండడంతో తీవ్ర ఆసక్తి నెలకొంది. ప్రధానంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మాత్రం ప్రత్యేకమైన ఎవరు గెలుస్తారన్న టెన్షన్ ప్రధాన పార్టీల్లో ఉంది. పశ్చిమ బెంగాల్‌లో సోమవారం ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించింది. ఎన్నికల ఫలితాల సమయంలో హింస చెలరేగే అవకాశమున్న 11 జిల్లాలను అత్యంత సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించింది. ఆయా జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించి.. భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించింది. ఈ జాబితాలో ముర్షిదాబాద్, ఉత్తర 24 పరగణాలు, దక్షిణ 24 పరగణాలు, కూచ్ బెహార్, మాల్దా, నాడియా, బీర్భూం, హుగ్లీ తదితర జిల్లాలున్నాయి. ఫలితాల సమయంలో ఎటువంటి గొడవలు, అల్లర్లు జరగకుండా ఉండేందుకు అన్ని కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలను హై అలర్ట్‌లో ఉంచినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 75వేల మంది కేంద్ర పారామిలిటరీ దళాలను మోహరించినట్లు కేంద్ర హోం శాఖ అధికారులు పేర్కొన్నారు. బుల్లెట్లు, పేలుళ్లను తట్టుకోగల అధునాతన 'మార్క్స్ మ్యాన్' సాయుధ వాహనాలను రంగంలోకి దించారు. బంగ్లాదేశ్‌ను ఆను కుని ఉన్న సరిహద్దు జిల్లాల్లో అదనపు నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే కంటెంట్‌ను వ్యాప్తి చేయకుండా అడ్డుకునేందుకు రాజకీయ పార్టీల సోషల్ మీడియా అకౌంట్లు, వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ముఖ్యమైన ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఎన్‌ఐఏ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. అధికారిక వర్గాల ప్రకారం.. 2011 ఎన్నికల సమయంలో 25మంది ప్రాణాలు కోల్పోయారు. 2016 ఎన్నికల్లో 30 మంది మృతిచెందగా.. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అత్యధికంగా 58మంది మరణించారు. మళ్లీ అటువంటి హింస జరగకుండా నివారించేందుకు ఈ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు.

# యువరాణులపై హత్యాయత్నం

- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు
- గొడ్డళ్లు స్వాధీనం
- నెదర్లాండ్స్ రాజు విల్లెం-అలెగ్జాండర్ 59వ జన్మదినోత్సవంలో చోటుచేసుకున్న ఘటన



**వుదయం డెస్క్, మే 3 :** నెదర్లాండ్స్ యువరాణులపై హత్యాయత్నానికి ప్రయ త్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. డచ్ రాజ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న ఓ వ్యక్తి ఫిబ్రవరిలో యువరాణి కేథరీనా–అమాలియా, ఆమె చెల్లి అలెక్సియాలను హత్య చేయడానికి ప్రయత్నించినట్లు పోలీసులు వెల్లడించారు. భద్రతా కారణాల వల్ల ఈ విషయాన్ని ఇప్పటి వరకు బయటకు వెల్లడించలేదన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని.. అతడి వద్ద ఉన్న రెండు గొడ్డళ్లు, విద్వేషపూరిత వ్యాఖ్యలు ఉన్న కాగితాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. నెదర్లాండ్స్ రాజు విల్లెం– అ లెగ్జాండర్ 59వ జన్మదినోత్సవం పురస్కరించుకొని రాజకుటుంబం ఓ కార్యక్రమంలో పాల్గొన్న క్రమంలో అధికారులు విషయాన్ని తెలిపారు. యువరాణి కేథరీనా–అమాలియా భద్రతపై వార్తలు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఆమె అనేక భద్రతాపరమైన సమస్యలు ఎదుర్కొన్నారు. 2020లో ఓ వ్యక్తి యువరాణిపై సోషల్ మీడియాలో అత్యాచార, హింస బెదిరింపులకు పాల్పడ్డాడు. ఆమె అజ్ఞాతంలోకి వెళ్లా రు. రెండేళ్ల తర్వాత ఆమ్‌స్టర్ డామ్ లోని తన విద్యార్థి వసతి గృహాన్ని ఖాళీ చేసి.. హేగ్‌లోని అత్యంత పటిష్టమైన భద్రత గల రాజభవనానికి మారారు. తర్వాత కూడా పలు అంతర్జాతీయ మాదకద్రవ్యాల ముఠాలు బెదిరింపులకు పాల్పడడంతో నెదర్లాండ్స్ ను వదిలి, ఏడాది స్పెయిన్‌లో తలదాచుకున్నారు.

# కోల్ మైన్‌కు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గు ప్రధానంగా సమీపంలోని ఎన్టీపీసీ రామగుండం వారికి, ఇతర బొగ్గు ఆధారిత పరిశ్రమలకు ఇంధన సరఫరా ఒప్పందం ప్రకారం సరఫరా చేయనున్నారు.

**ప్రకృతి వరమైన బొగ్గును గరిష్టంగా వెలికి తీయడమే లక్ష్యం**

మూతపడిన జీడీకే-10 ఇంక్లైన్, మూతపడనున్న వకీల్ పల్లి భూగర్భ గనులను ఓపెన్ కాస్ట్ గనులుగా మార్చి అక్కడ మిగిలి ఉన్న బొగ్గును సంపూర్ణంగా వెలికి తీయడంతో పాటు, ఈ గనులకు ఆనుకొని ఉన్న రామగుండం ఓపెన్ కాస్ట్-1 విస్తరణ ప్రాజెక్టు ఫేజ్ 2, రామగుండం ఓపెన్ కాస్ట్-2 విస్తరణ ప్రాజెక్టు, అడ్రియాల షాఫ్ట్ అండర్ గ్రౌండ్ విస్తరణ ప్రాజెక్టుల అంచుల్లో మిగిలిన బొగ్గును కూడా గరిష్టంగా వెలికి తీయడం కోసం, వీటన్నింటినీ కలిపి రామగుండం కోల్ మైన్ అనే ఒక విశిష్ట ప్రాజెక్టుకు కంపెనీ రూపకల్పన చేశారు. ఇప్పటికే ఉన్న అనుమతులను సద్వినియోగం చేస్తూ తక్కువ పెట్టుబడులతో, పర్యావరణకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా దీన్ని తయారు చేశారు. మూతపడుతున్న గనుల ఉత్పత్తిని భర్తీ చేసుకోవడంతో పాటు ఈ గని రామగుండం రీజియన్ కు మరో 25 ఏండ్ల జీవిత కాలాన్ని అందించనుంది.

**ఈ విశిష్టతల ప్రాజెక్టు వివరాలు**

సాధారణంగా భూగర్భంలో బొగ్గు తవ్వకం అయిపోయిన తర్వాత కూడా కొంతమేర బొగ్గు గనిలో మిగిలిపోతుంది. ప్రకృతి వరప్రసాదమైన బొగ్గును ఈ విధంగా వదిలివేయకుండా సద్వినియోగం చేసుకోవడం కోసం సింగరేణి సంస్థ గతంలో మూతపడిన భూగర్భ గనుల ప్రదేశంలో ఓపెన్ కాస్ట్ గనులను ప్రతిపాదించి అనుమతులు సాధించి బొగ్గు తవ్వకాలు విజయవంతంగా నిర్వహించింది. వీటిలో కొత్తగూడెంలోని గౌతమ్ ఖని ఓపెన్ కాస్ట్ గని, మణుగూరులో మణుగూరు ఓపెన్ కాస్టు గని మరికొన్ని ఓసీ గనులతో పాటు తాజాగా కొత్తగూడెంలోని వీకే కోల్ మైన్ ను పేర్కొనవచ్చు. ఇదే తరహాలో రామగుండం-1 ఏరియాలో మూతపడిన జీడీకే-10 ఇంక్లైన్ గనిలో మిగిలి ఉన్న 56.79 మిలియన్ టన్నుల బొగ్గు, రామగుండం-2 ఏరియాలో త్వరలో మూతబడనున్న వకీల్ పల్లి గనిలో మిగిలి ఉండే 28.99 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీయడం కోసం అక్కడ ఓపెన్ కాస్ట్ తరహా మైనింగ్ జరపాలని యోచించింది. దీంతో పాటు ఈ రెండు గనులకు ఆనుకొని ఉన్న రామగుండం ఓపెన్ కాస్ట్-1 విస్తరణ ప్రాజెక్టు ఫేజ్-2 కు మధ్య సరిహద్దు ప్రాంతంలో రక్షణ నిమిత్తం వదిలేసిన 25.98 మిలియన్ టన్నుల బొగ్గు, ఇంకా ఈ గనులకు పక్కన అటు ఇటు ఉన్న బొగ్గు నిల్వలు 3.90 మిలియన్ టన్నులు, రామగుండం ఓపెన్ కాస్ట్-2 విస్తరణ ప్రాజెక్టు, అడ్రియాల షాఫ్ట్ అండర్ గ్రౌండ్ విస్తరణ గనుల సరిహద్దు తలాల వద్ద మిగిలి ఉన్న బొగ్గును కూడా ఈ ప్రాజెక్టు కిందనే తవ్వి తీయాలని నిర్ణయించింది. ఇందులో ఓపెన్ కాస్ట్ గనుల ప్రాంతం నుండి 182.28 మిలియన్ టన్నుల బొగ్గు, భూగర్భ గనుల ప్రాంతం నుండి 132.70 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉత్పత్తి చేయనున్నారు. ఇక్కడి సగటు బొగ్గు గ్రేడు జీ-10 గా గుర్తించబడింది. ఈ మొత్తం 5 గనుల పరిధిలోని బొగ్గును తవ్వడం కోసం ఇప్పటికే ఉన్న అనుమతులకు అదనంగా మరికొన్ని అనుమతులను సాధించాలని నిర్ణయించి రామగుండం కోల్ మైన్ అనే పేరుతో ఒక కొత్త ప్రాజెక్టు రూపుదిద్దుకుంది.



**ప్రాజెక్టు ఎలా ప్రారంభమవుతుంది?**

ముందుగా మూతపడిన జీడీకే-10 ఇంక్లైన్ భూగర్భ గనిని ఓపెన్ కాస్ట్ గనిగా మారుస్తారు. దీనిని ఓపెన్ కాస్ట్-1 గనిని ముందుకు కొనసాగిస్తూ షావెల్-డంపర్ పద్ధతిలో తవ్వుతూ వెళ్తారు. ఈ క్రమంలో వచ్చే ఓవర్ బర్డెన్ మట్టిని ప్రస్తుతం ఆర్.జి ఓసీ-1 ఎక్స్ టెన్షన్ ఫేజ్-2 లో బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ ప్రదేశంలో నింపుతూ వస్తారు. ఇలా జీడీకే-10 ఇంక్లైన్ ప్రాంతంలోని బొగ్గు తవ్వకానికి ఎనిమిదేళ్లు పడుతుంది. ఆ తర్వాత వకీల్ పల్లి గనిని ఓపెన్ కాస్ట్ గనిగా మారుస్తారు. ఈ క్రమంలో వకీల్ పల్లి ఓపెన్ కాస్ట్ గని ప్రాంతం నుండి వచ్చే ఓవర్ బర్డెన్ మట్టిని అప్పటికే తవ్వకం పూర్తయిన జీడీకే-10 ఇంక్లైన్ క్వారీలో ఏర్పడే ఖాళీ ప్రదేశంలో నింపుతారు. ఈ విధంగా రెండు భూగర్భ గనులను ఓపెన్ కాస్ట్ గనులుగా మార్చినప్పటికీ ఆ క్వారీలలో అక్కడ ఉత్పత్తి జరిగే ఓవర్ బర్డెన్ మట్టితోనే నింపుతారన్న మాట.

ఇది ఒక భారీ పర్యావరణహిత చర్యగా పేర్కొనవచ్చు. అలాగే రామగుండం కోల్ మైన్ లో భాగంగా ఉన్న ఇతర ఓపెన్ కాస్ట్ గనుల బొగ్గు తవ్వకాలను కొనసాగిస్తారు.

ఈ మొత్తం బొగ్గు తవ్వకాన్ని లాంగ్ వాల్, కంటిన్యూయస్ మైనర్, బోర్డర్ మైనర్స్, రోడ్డు హెడర్స్ ద్వారా అలాగే షావెల్-డంపర్ ప్రక్రియలో నిర్వహిస్తారు. కాగా ఈ మొత్తం ప్రాజెక్టుకు 4326.08 హెక్టార్ల విస్తీర్ణం గల భూమి అవసరం ఉంది. ఈ ప్రాజెక్టులో మొత్తం 5,403 మంది సింగరేణి ఉద్యోగులతో పాటు మరో 600 మంది కాంట్రాక్టు సిబ్బంది పని చేయనున్నారు. మొత్తం రూ. 2,194.05 కోట్ల మూల పెట్టుబడులతో ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. రామగుండం రీజియన్ కు ఒక వరంగా ఆర్.జి కోల్ మైన్ రామగుండం రీజియన్ లోని 3 ఏరియాలలో కొన్ని పాత గనులు మూతపడుతున్నందున సింగరేణి సంస్థ ఆ గనుల్లోని ఉద్యోగులకు వేరే చోట పని కల్పించడానికి, బొగ్గు ఉత్పత్తి లోటు తీర్చడానికి ఈ ఆర్.జి కోల్ మైన్ ఒక వరంగా మారనుంది. ఈ ప్రాజెక్టులో సుమారు 5,500 మంది ఉద్యోగులకు పని చేసే అవకాశం లభించబోతోంది. వ్యాపారపరంగా కూడా సింగరేణికి ఇది ఒక అద్భుత అవకాశం. రామగుండంలోని ఎన్టీపీసీ కి సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా బొగ్గు సరఫరా చేస్తుంది. సింగరేణికి ఉన్న అతి పెద్ద వినియోగదారు ఎన్టీపీసీ. పాత గనులు మూతపడుతున్న నేపథ్యంలో తగినంత బొగ్గును ఎన్టీపీసీ కి అందించలేని పరిస్థితి ఏర్పడేది కానీ రామగుండం కోల్ మైన్ కు అనుమతి రావడం వల్ల ఎన్టీపీసీతో సింగరేణి వ్యాపార బంధం ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగనుంది. కనుక సింగరేణికి ఈ కొత్త ప్రాజెక్టు ఒక వరప్రదాయనిగా పేర్కొనవచ్చు.

## పట్ట పగలు పక్కా ప్లాన్

మొదటి పేజీ తరువాయి

ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని హైదరాబాద్ కు తరలించారు. కాల్పుల అనంతరం దుండగులు షోరూమ్ కౌంటర్లలో ఉన్న విలువైన బంగారు, వజ్రాభరణాలను బ్యాగుల్లో నింపుకుని బైకులపై అక్కడి నుంచి పరారయ్యారు. కాగా పట్టపగలు, వందలాది మంది సామాన్యులు తిరిగే రోడ్డుపై ఇలా తుపాకులతో కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడటం పోలీసు యంత్రాంగాన్ని సైతం ఆశ్చర్యానికి గురిచేసింది.

**సీసీటీవీ కెమెరాల్లో దుండగుల కదలికలు..**

ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న కరీంనగర్ కమిషనర్ సహా ఉన్నతాధికారులు బలగాలతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. పోలీసులు క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరించారు. షోరూమ్‌లోని సీసీటీవీ కెమెరాల్లో దుండగుల కదలికలు రికార్డయ్యాయి. హెల్మెట్లు ధరించిన నిందితులు ఏ భాషలో మాట్లాడారు ? వారు ఎటువైపు నుంచి వచ్చారు ? అనే కోణంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. మరోవైపు.. దోచుకెళ్లిన నగలు కిలోల సంఖ్యలో ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నప్పటికీ వాటి పూర్తి విలువను షోరూమ్ యాజమాన్యం ఇంకా నిర్ధారించాల్సి ఉంది. నిందితులు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన ముఠా సభ్యులేనా ? అనే కోణంలోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నగరంలోని అన్ని సరిహద్దుల వద్ద పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ దారుణ ఘటనతో కరీంనగర్ వ్యాపారులు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్కంఠకు నేటితో తెర

**న్యూఢిల్లీ, మే 3 (వుదయం బ్యూరో) :** పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటీవలే ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు (సోమవారం) జరగనుంది. దీనికోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. నేటి ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఈ ఫలితాల ద్వారా కీలక రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, స్టాలిన్, విజయన్‌ల భవితవ్యం తేలనుంది. గతానికి భిన్నంగా ఆయా రాష్ట్రాల్లో ఈసారి భారీగా పోలింగ్ నమోదైంది. ఎగ్జిట్ పోల్స్ మిశ్రమ ఫలితాలను అందించడంతో ఈ రాష్ట్రాల్లో ఎవరు గెలుస్తారనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఫలితాల ప్రభావం జాతీయ రాజకీయాలపై ఉంటుందని పలువురి అభిప్రాయం.

## ఇంకా ఎప్పుడు కొలిక్కి వచ్చేనో..?

మొదటి పేజీ తరువాయి

దీంతో చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. సౌదీ అరేబియా, కువైట్, అల్జీరియా, కజక్‌స్థాన్, రష్యా, ఒమన్ దేశాలు ఆదివారం సమావేశమై చమురు ఉత్పత్తి పెంపునకు పచ్చజెండా ఊపాయి. ఇటీవల ఈ సమాఖ్య నుంచి యూఏఈ వైదొలిగిన సంగతి తెలిసిందే. అంతకుముందు జరిగిన సమావేశంలోనూ చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి ఒపెక్+ అంగీకరించింది. రోజుకు 1,88,000 బ్యారెళ్ల మేర చమురు ఉత్పత్తిని పెంచాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిస్తోంది.

## తెలంగాణ జిల్లాల్లో వర్షం

మొదటి పేజీ తరువాయి

ఇక్కడి మార్కెట్‌యార్డులో ధాన్యం, మొక్కజొన్న తడవడంతో రైతులు ఆందోళన పడ్డారు. మంచిర్యాల జిల్లా మందమర్రి, రామకృష్ణాపూర్‌లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల ధాటికి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మందమర్రి, సింగరేణి కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ములుగు జిల్లా ఏటూరు నాగారంలో గాలి దుమారంతో భారీ వర్షం పడింది. ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ, నేరేడుచర్ల, త్రిపురాంలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది.

## నేత్ర పర్వంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం



**తొగుట, మే 3 ( వుదయం ) :** సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణ మహోత్సవం ఎంతో భక్తి శ్రద్ధలతో నేత్ర పర్వంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణం నిర్వహించడం జరిగింది. కళ్యాణం అనంతరం దాతల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు. కళ్యాణం అనంతరం స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తూ పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఈ పల్లకి సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోవింద నామస్మరణతో ఊరంతా భక్తి మయంగా మారింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో స్థానిక ప్రముఖులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కవిత పార్టీతో ఎవరికీ ఎలాంటి లాభం లేదు

**తన ఆస్తులను కాపాడుకునేందుకే కవిత ఆరాటం**

**2008లోనే కవిత నన్ను రూ. 10కోట్లు అడిగింది**

**కేసీఆర్ ఇవ్వొద్దని చెప్పడంతో ఇవ్వలేదు**

**ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్**



**హైదరాబాద్, మే 3 (ఎఎంఎస్) :** తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన టీఆర్ఎస్ పార్టీతో ఎవరికీ ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వ్యాఖ్యానించారు. కేవలం తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే కవిత ఆరాటపడుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన అమెరికా పర్యటన బిజీ కారణంగా ఇన్ని రోజులు తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించలేకపోయానని పేర్కొన్నారు. తండ్రి కేసీఆర్‌తో వచ్చిన విభేదాల కారణంగానే కవిత కొత్త పార్టీని స్థాపించారని పాల్ తెలిపారు. గతంలో కవిత ముఖ్యమంత్రి పదవి అడిగితే కేసీఆర్ నిరాకరించారని ఆయన వెల్లడించారు. 2008లోనే కవిత తన వద్దకు వచ్చి పార్టీ నిధుల కోసం రూ.10 కోట్లు అడిగారని గుర్తు చేశారు. అప్పట్లో తాను రూ. 15 కోట్లు ఇద్దామనుకున్నానని, కానీ కవితకు ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని కేసీఆర్ కోరడంతో వెనక్కి తగ్గానని చెప్పారు. అలాగే ప్రస్తుతం అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధాన్ని నివారించేందుకు తాను డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలు జరిపే పనిలో ఉన్నానని కేఏ పాల్ తెలిపారు. ఈ యుద్ధం ఆగకపోతే ప్రపంచవ్యాప్తంగా 850 కోట్ల మంది ప్రజలు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. డొనాల్డ్ ట్రంప్ సహా పలు దేశాల ప్రతినిధులు తన సలహాలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. తానూ అప్పులు తీసుకురాగలనని, తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేయగలనని ధీమా వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా మేధావులు, సామాన్యులు అందరూ ప్రజాశాంతి పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

## అబద్ధాలకు కేరాఫ్ తెలంగాణ భవన్

**కేసీఆర్, హరీశ్ రావు అబద్ధాలకోర్లు**

**సీఎం పై అక్కసుతోనే మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపణలు**

**మీడియాతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**హైదరాబాద్, మే 3 (ఎఎంఎస్) :** అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ భవన్ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అబద్ధాల కోరులని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డిపై అక్కసుతోనే మాజీ జీవన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కానీ ప్రజలు రేవంత్ రెడ్డి పాలనే కోరుకుంటున్నారన్నారు. ఆదివారం సీఎల్పీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆది శ్రీనివాస్.. పార్టీ మారిన జీవన్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఆయన కాంగ్రెస్‌లో ఉండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని అనేక వేదికలపై చెప్పారన్నారు. కండువా మార్చగానే మాట మార్చారని ఎద్దేవా చేశారు. అక్కడికి వెళ్లగానే జీవన్ రెడ్డి కూడా అబ్బద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను జీవన్ రెడ్డి పొగిడిన మాట వాస్తవం కాదా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. సన్నబియ్యం పథకం గేమ్ చేంజర్ స్కీమ్ అని అన్నది మీరే కదా అని నిలదీశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాపాల పాలనపై ఒంటరి పోరాటం చేశానని చెప్పిన జీవన్ రెడ్డి ఇప్పుడు ప్రజా పాలన పోవాలని అనడంపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు రేవంత్ రెడ్డే కావాలని, రేవంత్ రెడ్డినే మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేసిందని ఆరోపించారు. పదేళ్లలో గ్రూప్-1 ఉద్యోగాలు భర్తీ చేయలేదని దుయ్యబట్టారు. యువత త్యాగాలను బీఆర్ఎస్ ఏనాడు పట్టించుకోలేదన్నారు.

## ఆశావహులు ఆగాల్సిందేనా..?

మొదటి పేజీ తరువాయి

అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో వారిని తప్పించి.. కొత్త వారికి అవకాశం కల్పించే సూచనలు కూడా కనిపిస్తున్నాయి. ఇప్పటికే మంత్రివర్గంలో రెండు ఖాళీలు ఉండగా.. మంత్రులను తప్పిస్తే మరింత మందికి అవకాశాలు రానున్నాయి.

**ఒకరు ఎస్టీ.. మరొకరు జనరల్**

ఇప్పటికే ఉన్న రెండు ఖాళీల్లో ఒకటి ఎస్టీలకు కేటాయించే సూచనలు ఉన్నాయి. దీంతో బాలూ నాయక్, రామచంద్రు నాయక్ వంటి వారు ఆ కేటగిరీలో మంత్రి పదవి కోసం ఎదురుచూస్తున్నారు. డిప్యూటీ స్పీకర్ పోస్టుకు గతేడాది రామచంద్రునాయక్‌ను కాంగ్రెస్ పార్టీ ఫైనల్ చేసినా అది అసెంబ్లీలో ఎంపిక జరగకపోవడంతో ఎటూ తేలలేదు. గత అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ ఆఫీసును రెడీ చేసినా ఆ ప్రక్రియ మాత్రం ముందుకు సాగలేదు. ఇక మిగిలిన సీటు కోసం ఎవరిని ఎంపిక చేస్తారనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది. కేబినెట్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో వారికి అవకాశం దక్కుతుందనే ప్రచారం జరుగుతోంది. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు సలహాదారుగా కేబినెట్ మంత్రి హోదాలో మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి ఉన్నారు. కేబినెట్ భేటీలకూ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉన్నారు. ఆయనను కేబినెట్‌లోకి తీసుకోవాలనే ప్రయత్నం ఎప్పటినుంచో జరుగుతుండటంతో మళ్లీ ఆయన పేరు తెరపైకి వస్తోంది. అదే జిల్లాకు చెందిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కొచ్చనే ప్రచారం జరుగుతున్న వేళ.. తమ ఇద్దరి ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం గమనార్హం. గతంలో వైఎస్-డీఎస్‌లాగా రేవంత్-మహేష్‌కుమార్‌గౌడ్ జోడి పని చేస్తుందని సీఎం పలు సభల్లో స్పష్టం చేశారు. దీంతో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ చీఫ్‌గానే కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చినప్పటి నుంచి మంత్రి పదవిపై ఆశగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా రేసులో ఉన్నారు. ఈసారి ఆయన ఆశగా కూడా ఉన్నారు. అయితే కోమటిరెడ్డి బ్రదర్స్ విషయంలో హైకమాండ్‌దే ఫైనల్ నిర్ణయం కానుంది. మంత్రి పదవి కోసం చూస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు కేబినెట్ హోదాతో.. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చినా బాధ్యతలు చేపట్టలేదు. వీరితో పాటు.. మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు కేబినెట్‌లో చోటుకోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు మంత్రులుగా ఉన్నవారిలో పలువురి పనితీరుపై కాంగ్రెస్ హైకమాండ్ అసంతృప్తితో ఉందని.. ఈ నేపథ్యంలోనే ఒకరిద్దరికి కేబినెట్ నుంచి ఉద్వాసన పలికి.. వారి స్థానంలో కొత్త వారిని తీసుకువస్తారనే చర్చ జరుగుతోంది. అదే జరిగిందే.. ఎవరినైతే తొలగిస్తారో.. అదే సామాజిక వర్గం నుంచి ఇంకొకరికి అవకాశం కల్పించనున్నారు. ఇక కీలక శాఖలు కూడా ఒకరి నుంచి మరొకరికి మార్చే అవకాశాలు కూడా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. హోం మంత్రిత్వ శాఖను ఒక సీనియర్ మంత్రికి అప్పగించే అవకాశాలు ఉన్నాయని.. ఇతర శాఖల్లో కూడా కొన్ని మార్పులు, చేర్పులు ఉంటాయని తెలుస్తోంది. అయితే ఒక శాఖను మార్చితే.. దాన్ని సర్దుబాటు చేసేందుకు చాలా మార్పులు చేయాల్సి వస్తుందని.. అలా చేయడంతో మరింత గందరగోళం తలెత్తుందనే భయాల నేపథ్యంలో ఆ ప్రయత్నం జరగకపోవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం దృష్టిపెట్టేందుకు కాస్త సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

## ఇండ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేదు

**ఖమ్మం, మే 03 (వుదయం ప్రతినిధి) :** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి అర్జీలు స్వీకరించి పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పారదర్శక పాలనను ప్రజల గడప వద్దకే తీసుకెళ్తున్నామని, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి నిర్వహిస్తున్న ఈ ప్రజా దర్బార్లలో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును రాజకీయ పార్టీలకు అతీతంగా పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. సాదా బైనామా, నిషేధిత జాబితా , భూమి రికార్డుల వంటి దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా సంక్షేమ పథకాలను మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే తమ ప్రభుత్వ బాధ్యతని, ఇందులో ఎలాంటి జాప్యానికి తావులేదని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్లలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసమే దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణ నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోందని, మే నెలాఖరు నాటికి రెండో దశ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించారు. వడ్లు, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామని, వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 25 లక్షల మందికి రుణమాఫీ చేశామని, రైతు భరోసాను ఎకరానికి 12 వేలకు పెంచడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తున్నామని గుర్తుచేశారు. మే 5 నుంచి 7 వరకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ సర్కార్ మనుగడ

**రాష్ట్రంలో రైతు బతికి ఉన్నాడంటే కేంద్ర ప్రభుత్వమే కారణం**

**రాష్ట్రంలో నిధుల లేవని సీఎం ఒప్పుకున్నారు**

**కాంగ్రెస్ నేతలు చిప్ప చేతిలో పట్టుకుని నిధుల కోసం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలుస్తున్నరు**

**హైదరాబాద్ వచ్చి మళ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నరు**

**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**సంగారెడ్డి, మే 02 (వుదయం ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ ప్రభుత్వం బతుకుతోందని చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నిధుల లేవని సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో రైతు బతుకుతున్నాడంటే అందుకు కేంద్ర ప్రభుత్వమే కారణమన్నారు. ఆదివారం సంగారెడ్డిలో జిల్లా బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు చిప్ప చేతిలో పట్టుకుని నిధుల కోసం ఢిల్లీకి పోయి కేంద్ర మంత్రులను కలుస్తున్నా రని ఎంపీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వారే హైదరాబాద్ వచ్చి మళ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తారని పేర్కొన్నారు. మరి చిప్ప చేత పట్టుకొని ఢిల్లీకి ఎందుకు పోతున్నారో? సమాధానం చెప్పాలంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను నిలదీశారు. తెలంగాణకి ప్రధాని మోదీ ఏం చేశారని కొంత మంది విమర్శిస్తున్నా రని మండిపడ్డారు. కాళేశ్వరం కూలిపోయిన తర్వాత తెలంగాణలో ఇంకా ఎక్కువ వరి పంట పండుతోందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు. దేశంలోనే తెలంగాణ నుంచే అత్యధిక ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేస్తోందని చెప్పారు. దేశంలోనే ఎక్కువ యూరియా తెలంగాణకు కేటాయిస్తున్నామని తెలిపారు. యుద్ధ సంక్షోభం కారణంగా పెట్రోల్ ధరలు తప్పనిసరిగా పెరుగుతాయన్నారని స్పష్టం చేశారు. ప్రపంచంలో పెట్రో ధరలు పెంచని ఏకైక దేశం భారత్ మాత్రమేనని అన్నారు. ఈ నెల 10న హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో 10 లక్షల మందితో సభ నిర్వహిస్తామన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ సారి బీజేపీ కచ్చితంగా గెలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. సోమవారం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయన్న ఎంపీ...వీటితో దేశవ్యాప్తంగా సంబరాలు మారోగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ జన సమితి రాష్ట్ర 4వ ప్లీనరీని విజయవంతం చేయండి




**సిద్దిపేట, మే 3 ( వుదయం ) :** తెలంగాణ జన సమితి రాష్ట్ర 4వ ప్లీనరీని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ బైరీ రమేష్ గారు పిలుపునిచ్చారు. మే 12వ తేదీన హైదరాబాద్‌లోని జలవిహార్ కన్వెన్షన్‌లో జరిగే ఈ ప్లీనరీకి సంబంధించి, సిద్దిపేట రంగనాథంపల్లి చౌరస్తా అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి పార్టీ కార్యకర్తలతో కలిసి ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బైరీ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం మరియు తెలంగాణ అమరుల ఆకాంక్షల సాధన కోసం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం గారి నాయకత్వంలో నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి మాట్లాడుతూ, గతంలో ప్రొఫెసర్ కోదండరాం గారితో కలిసి మల్లన్న సాగర్ బాధితుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. తెలంగాణ అస్తిత్వ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ఏర్పడిన టీజేఎస్ పార్టీ అదే దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసరీ స్వామి, పార్టీ నాయకులు ప్రవీణ్, అమోస్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న జహీరాబాద్ ఇంచార్జ్ చెంద్రశేఖర్

**జహీరాబాద్ మే 3 (వుదయం ప్రతినిధి) :** మొగుడంపల్లి ఎస్. వి. కె. ఫంక్షన్ హాల్ లో జరిగిన మొగుడంపల్లి మాజీ సర్పంచ్ చింతభాయ్ బక్కయ్య కుమారుని వివాహానికి, జహీరాబాద్ పట్టణంలోని మిలాన్ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గోపంన్ పల్లి మాజీ ఎంపీటీసీ రామచందర్ మనుమడు శ్రీశైలం వివాహానికి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చెంద్రశేఖర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్ , జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు , కౌన్సిలర్ మహేష్ , మాజీ ఎంపీటీసీ అశోక్. కాంగ్రెస్ నాయకులు శాంసన్ , గౌసోద్దీన్ , సోహైల్ ,తదితరులు పాల్గొన్నారు





# గ్రేటర్ హైదరాబాద్



## మాజీ సర్పంచ్ సొంత నిధులతో బోరు మోటర్ ప్రారంభం



**జిన్నారం, మే 3 (వుదయం ప్రతినిధి) :** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధి లోని మాదారం పదో వార్డులో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించారు. మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ సొంత నిధులతో వార్డులో వేయించిన బోరు మోటర్ ను ఆదివారం స్వయంగా ప్రారంభించారు. వార్డు ప్రజల మౌలిక సమస్యలకు కృషి చేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, కౌన్సిలర్లు మల్లేష్, రాజు గౌడ్ భగవాన్ సింగ్ నాయకులు దుర్గయ్య అశోక్ దశరథ్ బాబు వెంకటేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గణేష్ స్థానికులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కోతకు గురైన కొడకంచి ఇంద్రేశం రోడ్డు

### రాత్రి వేళల్లో పొంచి ఉన్న ప్రమాదం



**జిన్నారం, మే 3(వుదయం ప్రతినిధి) :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి నుంచి ఇంద్రేశం వెళ్లే రోడ్డు డెక్కన్ ఆటో పరిశ్రమకు కూతవేటు దూరంలో కోతకు గురైంది. రాత్రింబవళ్లు ప్రయాణాలు సాగించే వాహనదారులు ప్రయాణికులు కోతకు గురైన రోడ్డుతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణం పోతే గాని స్పందించరా అంటూ వాహనదారులు మండిపడుతున్నారు. గతంలో కురిసిన వర్షాలకు రోడ్డు పక్కన మట్టి కుంగిపోయి కోతకు గురైంది. రోడ్డుకి ఇరువైపులా కాంట్రాక్ట్ దారులు నాసిరకంగా మట్టి పనులు చేపట్టడంతోనే వర్షాలకు రోజురోజుకు కోతకు గురవుతోందని వాపోతున్నారు. కోతకు గురైన రోడ్డు పక్కన మట్టి పోసే పరిస్థితి లేదని చెబుతున్నారు. సంబంధిత అధికారులు గుర్తించి మట్టి పోయించి మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చేర్యాల జూనియర్ సివిల్ కోర్టు రెగ్యులర్ న్యాయమూర్తి గా శ్రీరామ్

### స్వాగతం పలికిన బార్ అసోషియోషన్ అధ్యక్షుడు వీర మల్లయ్య




**చేర్యాల, మే 03 (వుదయం):** చేర్యాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతనంగా విచ్చేసిన న్యాయమూర్తి శ్రీరామ్ కు సాదర స్వాగతం పలికిన చేర్యాల బార్ అసోషియేషన్ సభ్యులు. అనంతరం చేర్యాల బార్ అసోషియోషన్ అధ్యక్షులు ఆరెల్ల వీరమల్లయ్య మాట్లాడుతూ చేర్యాల కోర్టుకు నూతనంగా విచ్చేసిన నూతన న్యాయమూర్తి శ్రీరామ్ గారికి సాదర స్వాగతం పలుకుతూ చేర్యాల ప్రాంత కక్షిదారులకు సత్వర న్యాయం చేకూరే విధంగా నూతన న్యాయమూర్తి కృషి చెయ్యాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో చేర్యాల బార్ అసోషియోషన్ ప్రధాన కార్యదర్శి మేరుగు రమేష్ సహాయ కార్యదర్శి పొన్నం సురేష్ కోశాధికారి గుస్క వెంకటేశం సీనియర్ న్యాయవాదులు భూమి గారి మనోహర్ బూర్గు యాదగిరి గౌడ్ ఆరెల్ల మహేందర్ తాటికొండ ప్రణిత్ గూడెం శ్రీధర్ పర్వతం రాములు అంకని సురేందర్ దర్శనం ప్రశాంత్ రిక్కల రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్బర్‌పేట్ భూంపల్లి చౌరస్తాలో రైతుల ధర్నా

- గ్రేడ్‌ల విధానాన్ని వెంటనే రద్దు చేయాలి
- కొన్నిచోట్ల తూకంలో అవకతవకులపై రైతుల ఆగ్రహం
- ఇదే విధానం కొనసాగితే రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తాం
- బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ బిజెపి మాధవనేని భాను ప్రసాద్





**అక్బరుపేట/ భూంపల్లి, మే 03 (వుదయం) :** వరి కొనుగోలు కేంద్రాల్లో అమలు చేస్తున్న గ్రేడ్‌ల విధానం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బొప్పాపూర్ సర్పంచ్ బిజెపి మాధవనేని భాను ప్రసాద్ అన్నారు. ఆదివారం అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మండల రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రైతులు ఎన్నో ఆశలతో, అప్పులు చేసి, ఎండను వానను లెక్కచేయకుండా పంట పండిస్తే, ధాన్యం అమ్ముకునే సమయంలో మాత్రం అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఒకవైపు పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతుండగా, మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం, మిల్లర్ల నిర్లక్ష్యం, గ్రేడ్‌ల పేరుతో కోతలు విధించడం రైతులను మరింత ఆర్థికంగా దెబ్బతీస్తోందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ట్రాక్టర్లు, లారీలు రోజుల తరబడి నిలిపివేయడం వల్ల రవాణా ఖర్చులు పెరిగిపోతున్నాయని, రైతులు రాత్రింబవళ్లు ధాన్యం దగ్గరే కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కొన్ని చోట్ల త్రాగునీరు, టెంట్లు, హమాలీల సౌకర్యాలు కూడా సరైన విధంగా లేవని విమర్శించారు.తేమ, రంగు, గ్రేడ్ పేర్లతో ధాన్యాన్ని తిరస్కరించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అదే ధాన్యాన్ని తర్వాత మిల్లర్లు తీసుకుంటున్న పరిస్థితి రైతుల్లో పలు అనుమానాలకు తావిస్తుందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రైతులకు పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఐకేపీ కేంద్రాల్లో టోకెన్లు ఇచ్చి కూడా ధాన్యం వెంటనే కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందని, అధికారులు రైతుల పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.రైతు దేశానికి అన్నం పెట్టే వ్యక్తి, అలాంటి రైతునే కొనుగోలు కేంద్రాల వద్ద అవమానించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, గ్రేడ్‌ల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే మంగళవారం భారీ సంఖ్యలో రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరిగే కృష్ణ,బాపురెడ్డి,శ్రీరామ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి బాసటగా నిలిచిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దౌల్తాబాద్, మే 3 (వుదయం):** దౌల్తాబాద్ మండలం శేరిపల్లి బందారం గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల స్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కొద్ది కాలానికే ఆయన కుమారుడు కూడా అనారోగ్యంతో కన్నుమూయడం కుటుంబాన్ని తీవ్ర దుస్థితిలోకి నెట్టింది.

కుటుంబానికి ఆధారంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు కోల్పోవడంతో ప్రస్తుతం ఆయన భార్య పేదరికంలోనే తన కుమార్తెను పోషిస్తూ జీవనం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో కుమార్తె రితిక ( సంజన) వివాహ బాధ్యత పూర్తిగా ఆమెపై పడటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఈ విషయం దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. యువతికి వివాహానికి అవసరమైన పూస్తె మట్టెలతో పాటు రూ.25,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీకి సేవలందించిన కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కుటుంబం ఒంటరిగా లేదని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేవలం రాజకీయాలకు పరిమితం కాకుండా, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపు రం(గొల్లపల్లి) కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సీనియర్ నాయకులు పిల్లలమర్రి ( కర్నాల) శ్రీనివాసరావు, ట్రైలర్ రమేష్, టీ పీ సీ సీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, జనగామ మల్లారెడ్డి, అన్నారెడ్డి గారి సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, యేసు(మహేష్) చెట్ల నర్సంపల్లి సర్పంచి కుమారుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

### విజయవంతం చేయాలని నేతల పిలుపు



**దౌల్తాబాద్, మే 03(వుదయం):** తెలంగాణ జన సమితి (TJS) రాష్ట్ర 4వ ప్లీనరీని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ బైరీ రమేష్, జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి పిలుపునిచ్చారు.

సోమవారం గజ్వేల్‌లో టీజేఎస్ యువజన విభాగం నాయకులు, పార్టీ కార్యకర్తల సమక్షంలో రాష్ట్ర 4వ ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బైరీ రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, అలాగే తెలంగాణ అమరుల ఆకాంక్షల సాధన కోసం పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో టీజేఎస్ నిరంతరం పోరాటం చేస్తోంది" అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై కూడా నిరంతరం ఒత్తిడి తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మే 12న హైదరాబాద్ జలవిహార్ కన్వెన్షన్‌లో జరిగే ప్లీనరీలో నిరుద్యోగ సమస్య, ఫీజు రీయింబర్స్‌మెంట్, బీసీ రిజర్వేషన్లు, సింగరేణి పరిరక్షణ, ఓటు హక్కును ప్రభావితం చేసే ఎస్ఐఆర్ ప్రక్రియ, అలాగే దక్షిణ భారతానికి అన్యాయం జరిగే డీలిమిటేషన్ అంశాలపై తీర్మానాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ తీర్మానాల ఆధారంగా పార్టీ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనుందని చెప్పారు.

జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి మాట్లాడుతూ, గతంలో ప్రొఫెసర్ కోదండరాం గారితో కలిసి మల్లన్న సాగర్ బాధితుల కోసం పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ అస్తిత్వ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ఏర్పడిన పార్టీగా టీజేఎస్ నిరంతరం పోరాడుతోందని ఆయన అన్నారు.

పార్టీ కార్యకర్తలు రాష్ట్ర 4వ ప్లీనరీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసరి స్వామి, నాయకులు అందే ప్రవీణ్, అమోస్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి నూతన ఎస్సైగా తోట తిరుపతి బాధ్యతలు స్వీకరణ




**బెజ్జంకి,మే 3(వుదయం ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం నూతన ఎస్సైగాతోట తిరుపతి ఆదివారం 12 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లాలో విఆర్ లో పనిచేస్తూ బెజ్జంకి పోలీస్ స్టేషన్ కీ బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పని సౌజన్య వీఆర్ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కి బదిలీ అయ్యారు .ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై తోట తిరుపతి మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతలు( లా అండ్ ఆర్డర్ ) పరిరక్షించడానికి కృషి చేస్తానని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలోనీ ఆయా గ్రామాల ప్రజలు ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి సంప్రదించాలని తెలిపారు.

## రైతులను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే హింసను ప్రేరేపించడం సిగ్గుచేటు



**దుబ్బాక, వుదయం (మే 03) :** రైతులపై కపట ప్రేమ చూపుతూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎనగంటి కిష్టయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి వేస్తే ఊరే అని మాట్లాడిన బి.ఆర్.ఎస్ నాయకులు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. అధికారిక ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మైకులను విసిరి కొట్టడం హింసను ప్రేరేపించడమే అన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులను రెచ్చగొట్టి ధర్నాలు, రాస్తారోకోలు చేసే విధంగా ప్రయత్నాలు చేస్తూ బి.ఆర్.ఎస్ నాయకులు రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించే బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హర్షద్, రాజు, మల్లేశం, నర్సింలు గౌడ్, గంగాధర్ ,రాజు, యాదయ్య పలువురు పాల్గొన్నారు.


## వైభవంగా ప్రారంభమైన రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు




**జిన్నారం మే 3(వుదయం ప్రతినిధి)** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామంలో రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నేటి నుంచి ఆరవ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాల మొదటిరోజు శనివారం ప్రతిష్టాపన విగ్రహాల ఊరేగింపు,3 తేదీన యాగశాల ప్రవేశం, హోమాలు, 4న ఆరాధన సేవా కాలం బాల బోధన , 5న సుదర్శన హోమం నిత్య హోమం, 6న సహస్ర ప్రారాయణం మూల మంత్ర ప్రతిష్టాంగ హోమాలు వంటి ప్రత్యేక పూజలను వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను జయప్రదం చేయాలని అర్చకులు పాపా చారి ఉత్సవ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. అన్నారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## వారహిమాత విగ్రహ ప్రతిష్ట

### వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృ మమతమ్మ కు ధన్యవాదాలు



**గజ్వేల్, 03 మే 2026 : వుదయం** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రకృతి వెంచర్ లో శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వారాహి దేవి సమేత ప్రత్యంగిరా దేవి, శరభేశ్వర స్వామి, కాలభైరవ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుకునూరుపల్లి గ్రామంలో శ్రీ వారాహి అమ్మవారి అమ్మ దేవాలయం స్థాపించినందుకు ముందుగా శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మకు ధన్యవాదాలని, శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని, మా ప్రాంతంలో శ్రీ వారాహి అమ్మ వారి దేవాలయం ఉండడం మా ప్రాంత ప్రజల పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. కుకునూరుపల్లి మండల ప్రజలే కాకుండా సిద్దిపేట జిల్లా ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, కుకునూర్ పల్లి గ్రామ సర్పంచ్ కనకవ్వ ఐలయ్య, సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు, శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ, ట్రస్ట్ సభ్యులు రామప్ప, ఆంజనేయులు, వేద పండితులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాల్లో ప్రాణాలకు ముప్పు చేతికి తాకేలా కరెంట్ తీగలు



**దుబ్బాక, మే 03 (వుదయం):** వ్యవసాయ పంట పొలాల్లో చేతికి తాకేంత ఎత్తులో వేలాడుతున్న కరెంట్ తీగలు రైతులకు ప్రాణ సంకటంగా మారాయి. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ఈ తీగల కింద వ్యవసాయం చేయాల్సి రావడంతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

గ్రామానికి చెందిన రైతు బోయిని బొందయ్య తన పొలంలో ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ తీగలను తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నాడు. "ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పంట పనులు చేయాల్సి వస్తోంది. పిల్లలు పొలానికి వస్తే మరింత భయంగా ఉంది" అని బొందయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ తీగలను వెంటనే సరిచేసి రైతుల ప్రాణాలను కాపాడాలని బాధిత రైతు కోరుతున్నాడు. నిర్లక్ష్యం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.




# గత స్మృతుల దస్తావేజు పచ్చబొట్టు"

"Memory is the diary that we all carry about with us"
– Ocar Wilde

"We do not remember days, we remember moments "
–Cesare Pavese

ఇప్పుడు కవిత్వంలో కొత్తతరం ఝుంఝూమారుతమై వీస్తున్నారు. వైవిధ్యభరితమైన వస్తువులను తీసుకొని శైలీరమ్యతతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నారు. మునుపటి నిర్మాణ సూత్రాల్ని దాటి భావ వ్యక్తీకరణకే ప్రాధాన్యతనిస్తూ సొగసుగా అపురూపంగా వచనకవిత్వానికి పరిణతి అద్దుతున్నారు. కొత్తతరం నోట దళిత, బహుజన, మైనారిటీ, స్త్రీవాద కవిత్వం మరింత బలంగా వినిపిస్తోంది. తమ మూలాలను వెతుక్కుంటూ,తాము ఎదుర్కొంటున్న వివక్షపై కొత్తతరం కవులు తీక్షణ ప్రశ్నలను సంధిస్తున్నారు. స్థానిక భాషను శక్తివంతంగా వాడుతున్నారు. సామాన్యుడికి అర్థమయ్యేలా గ్రామీణ, అట్టడగు వర్గాల సబాల్టర్న్ జీవితాలను సాహిత్యంలో నమోదు చేస్తున్నారు.క్రియేటివ్ టెంపర్మెంట్ తో అన్యోన్యంగా పాఠకులను పెనవేసుకుంటూ భావోద్వేగాలను రగిలిస్తున్నారు. అలంకారాల కంటే అనుభూతికి, పాండితీ ప్రకర్ష కంటే ప్రాణం ఉన్న పల్లీయ భాషకు యువకవులు పట్టంకడుతున్నారు. డిజిటల్ మాధ్యమాలను వేదిక చేసుకొని అభివ్యక్తి నవ్యతను వర్తమానతకు నగిషీపడుతున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వ్యక్తిగత బ్లాగుల ద్వారా న్యూజనరేషన్ కవులు కవిత్వపు విరాట్ రూపాన్ని ప్రపంచం ముందుంచుతున్నారు.ముఖ్యంగా గత పదేండ్లలో మెర్సీమార్గరెట్, తగుళ్లగోపాల్,పల్లిపట్టు నాగరాజు, మంత్రి కృష్ణమోహన్,గంగిశెట్టి శివ కుమార్, మెట్టా నాగేశ్వర రావు తదితర యువకవులు తడి,తాజాతనం ఉట్టిపడేట్టు అజరామర కవిత్వం రాస్తున్నారు. సరిగ్గా ఈ కోవకు చెందిన మరో అరుదైన కవి తుల శ్రీనివాస్. మూడేండ్ల క్రితం 'చింతల తొవ్వ' కవితా సంపుటితో తెలంగాణ జీవద్భాషా ప్రయోగ వైచిత్రితో తెలుగు కవిత్వానికి కొత్త సాలు వేసిన శ్రీనివాస్ ఇప్పుడు 'పచ్చబొట్టు' పేరుతో రెండో కవితా సంపుటిని తీసుకొచ్చాడు.



తుల శ్రీనివాస్ స్వగ్రామం నల్లగొండ జిల్లా నకిరేకల్ సమీపంలోని అడ్లూరు. వృత్తిరీత్యా ఫిజిక్స్ ఉపాధ్యాయుడు.సాహిత్య వారసత్వం ఎంత మాత్రం లేని మధ్యతరగతి వ్యవసాయ కుటుంబనేపథ్యం కలిగిన శ్రీనివాస్ చాలా ఆశ్చర్యకరంగా కవిత్వంలోకి వచ్చాడు. కరోనా సందర్భంలో సోషల్ మీడియా ద్వారా కవిగా లోకానికి పరిచయమై అనతి కాలంలోనే మంచి కవిత్వానికి కేరాఫ్ అడ్రస్ గా మారాడు. ఊరుని, ఊరు జ్ఞాపకాలను గంపనిండా పండ్లుగా పేర్చుకొని తలమీద మోస్తున్న శ్రీనివాస్ సున్నిత మనస్కుడు,సునిశిత పరిశీలకుడు.రాసిన ప్రతి కవిత ఒక చిత్తరువు, పరిమళాలు గుబాళించే పూల తరువు. ఏ మూడ్ లో చదివినా వ్యాకులత ఒత్తిడి ఆక్రందనలకు శమనం ప్రసాదిస్తూ కమ్మని వాక్యాల్లోని అమ్మతనం పాఠకులను ఆలింగనం చేసుకుంటుంది. పచ్చబొట్టు కవితా సంపుటిలో నలభైఎనిమిది కవితలున్నాయి. సుప్రసిద్ధ కవి ,విమర్శకులు ప్రసేన్ రాసిన ఇంట్రో 'తులనాత్మకం ఉరఫ్ సంతులనాత్మకం' లో " జ్ఞాపకంలోని గతం మ్యూజియం కాదు,పునః ప్రవేశానికి ద్వారాలు తెరిచి ఆస్వాదించే రూట్ మ్యాప్.ఈ పారదర్శక తాత్వికతను క్షుణ్ణంగా అర్థం చేసుకున్న కవిత్వం తుల శ్రీనివాస్ పచ్చబొట్టు.మెమాయిర్స్ నూ నాస్టాల్జియానూ కలిపి సామాజిక కవిత్వం చేసిన కవి తుల శ్రీనివాస్." అంటూ ఇచ్చిన కితాబు ఈ కవికి ఓ అత్యున్నత అవార్డు. తన సమకాలికులైన మారాబత్తుల పెద్దన్న 'తులజాడల కవిత్వతత్వం', మెట్టా నాగేశ్వర రావు 'తెలంగాణ మెడలో వజ్ర పూమాల' , జుజ్జూరి వేణుగోపాల్ ' అదృశ్య సత్యాలనూ దర్శించేతాత్విక దృష్టి' , గౌతమ్ లింగా ' గుండెలపై మొలిపించుకున్న జ్ఞాపకాల కథ' అంటూ ముందు వెనక మాటలు 'పచ్చబొట్టు లోని Text and Texture తో పాటు కవిగా తుల శ్రీనివాస్ సాధించిన కవితాకళను విడమరచి చెబుతాయి.

పచ్చబొట్టు కవితా సంపుటి చేతికి అందిన తక్షణం కవితలు కంటికి తాకగానే ఏకకాలంలో స్మృతిని అనుభూతిని తారాస్థాయిలో మీరు అనుభవిస్తారు. నేను స్వయంగా అనుభవించి చెబుతున్నాను. నా దృష్టిలో అనుభూతి అనేదే ఒక భాష, అది మాటలు అవసరం లేకుండానే హృదయానికి అర్థమవుతుంది. స్మృతి ఒక గడియారం లాంటిది. అది మనల్ని గతం వైపు తీసుకెళ్తూనే వర్తమానంలో జీవించమని హెచ్చరిస్తుంది.ఈ రెండు స్థాయి(Position)లను తుల శ్రీనివాస్ తన కవితల్లో నిక్షిప్తం చేసి Transparent గా పాఠకులను తన పరిసరాల్లో పర్యటింపజేస్తుంటాడు. పచ్చబొట్టు కవితలు అందంగా శిల్ప సంయుతంగా ముద్దొస్తుంటాయి. అందం ఒక్కటే కాదు, సామాజిక స్థలాకృతి (Socio topography)ని ఫ్రేముకట్టి చూపెడతాయి. ఇదిగో ఇందుకు ఈ పంక్తులే సాక్ష్యం–.

"ఇడుపులు సీతాకోక చిలుక రెక్కలు
నింగి చుక్కలు దుగిట్ల దీపాలు
పోరల ముఖాలు కరెంటు బుగ్గలు
ఆకిళ్లు నిజంగా ఎలుగు పూల జల్లులు
నేల ప్రమిద పెదాలతో నవ్వుతుంటే
కార్తీక పౌర్ణమి పొద్దూకాల
జీడికంటి రాములోరి పలారమల్లో అనంగనే
ఆడకట్టు ఆడకట్టంతా తేనెపట్టు
ఉరుకుల పెట్టే పిల్లలు
మిణుగురు పూల వొయినాలు" (జీడికంటి రాములోరి పలారమల్లో ).

కవిత్వ వారసత్వంలేని, కవిత్వ శాస్త్రంతో కనీస పరిచయం లేని వ్యక్తి ఎకాఎకిన ఎట్లా కవిత్వం రాస్తాడు? అందునా ఇంత గొప్ప కవిత్వం ఎట్లా రాస్తాడు? అనే ప్రశ్న అందరిలాగే నేను వేసుకున్నప్పుడు నాకు తట్టిన ఆలోచనలివి.ఒక వ్యక్తికి సాహిత్య నేపథ్యం లేకపోయినా, ఛందస్సు, వ్యాకరణం, అలంకార శాస్త్రాలు తెలియకపోయినా అద్భుతమైన కవిత్వం రాయడం సాధ్యమే. సృజన హేతువులైన గాఢానుభూతి (Intense Emotion),పరిశీలనా శక్తి (Observation capacity),మాతృభాషపై పట్టు (Command over Mother Tongue),స్ఫూర్తి మరియు ఆవేశం (Inspiration & Spontaneity),సంప్రదాయ ప్రభావం ( Impact of tradition),సహజ ప్రతిభ (Innate Genius) ,ఉపచేతన మనస్సు పాత్ర (Role of Subconscious Mind),ఇంగిత జ్ఞానం మరియు సంవేదన (Intuition & Sensitivity),మనో ప్రత్యక్షం (Mental Perception),లయ జ్ఞానం (Wisdom of Rhythm) అనే పది సామర్థ్యాలు లేదా అవస్థలు వ్యక్తులను కవులు కళాకారులుగా రూపొందిస్తాయి. వీటిని ఉపకరణాలు చేసుకునే నేర్పుచేత తుల శ్రీనివాస్ కవి కాగలిగాడు, పది కాలాల పాటు నిలబడే ప్రశస్తమైన కవిత్వం రాస్తున్నాడు.

కవిత్వం కేవలం పదాల కూర్పు కాదు, అది హృదయావిష్కరణ. ఒక వ్యక్తి జీవితంలో ఎదుర్కొన్న తీవ్రమైన దుఃఖం, అమితమైన ప్రేమ,అనుభవిస్తున్న సంఘర్షణ, సామాజిక వివక్ష, అన్యాయం అక్రమాల పట్ల ఆగ్రహం, వైయక్తిక చింతన,వివిధ సందర్భాల్లో తనలో గూడుకట్టుకున్న భావాలను శక్తివంతమైన సారవంతమైన రసాత్మకమైన వాక్యాలుగా మలచడం. కవి భావాల్లోని నిజాయితీ (Sincerity)యే పాఠకుడిని కదిలిస్తుంది, గాఢానుభూతిని రగిలిస్తుంది.

" పిల్లలన్నింటినీ గద్ద ఎత్తుకపోతే
దిగులు దిక్కులై పారే తల్లికోడిలా
ఇప్పుడు బెక్కర్సిపోయింది నా ఊరు"(ఆకురాలిన అడవి ) అంటూ ఊరును తలపోస్తున్న తుల శ్రీనివాస్ గ్రామాల ప్రేమికుడు. ఊరి జ్ఞాపకాల కలనేత ఇతని కవిత్వం.

మనుధర్మం కులవృత్తిని పూటకూళ్లపనిగానే చూసింది తప్ప, కళగా శాస్త్రంగా ఎప్పుడూ చూసింది లేదు. క్షౌరం పనిని తుల శ్రీనివాస్ కవిత్వం చేసిన తీరులో బహుజన స్పృహ ఎంత ముచ్చటగా అమర్చబడిందో చూడొచ్చు

" కత్తులు కత్తెర్లు అద్దం దువ్వెండ్లు
ఇప్పటికీ తన అమ్ములపొదిలో ఇలువైన సొమ్ములు
వాని మునివేళ్ల నడుమ నర్తించే
కత్తెర కొనంచుల్లో
కళగా అంకురించిన కవిత్వాలెన్నో
నురుగంటి రాయిపై పదునెక్కిన
పురాచరితలెన్నో
తల కట్టును అందంగా ధరించే
దీర్ఘ ప్రబంధాలెన్నో" ( మంగళ రూపిణీ).

కవులు లోకాన్ని చూసే కోణం భిన్నంగా ఉంటుంది. గాలికి ఊగే ఆకులోనూ పొడిదుక్కిపై రాలే వర్షపు చినుకులోనూ ఒక తాత్వికతను వెతుకుతారు. ఈ నిశిత పరిశీలన సహజ సిద్ధమైన ప్రతిభను (Innate Genius) మేల్కొల్పుతుంది. రోజూ మాట్లాడే భాషలోని నుడికారాలు, సామెతలు,పలుకుబడుల పై అవగాహన ఉంటే కవిత్వం దానంతట అదే జాలువారుతుంది. కొన్ని క్షణాల్లో మనిషి తన్మయత్వానికి లోనవుతాడు. ఆ సమయంలో కలిగే ఆవేశం (Poetic Flash) మేధస్సును మించి పనిచేస్తుంది. అప్పుడు పెల్లుబికే వాక్యాలు అలంకార శాస్త్రానికి అందనంత గొప్పగా ఉంటాయి. ఈ హోదాను పచ్చబొట్టు కవితలకు మనం నిశ్శంకగా ఇవ్వొచ్చు. రచనకు ఎట్లా శాశ్వతత్వం సమకూరుతుందో చెబుతూ "సాహిత్యం కేవలం క్లిష్టత వల్ల మాత్రమే బ్రతకదు, చదువరులు తమను తాము అందులో చూసుకునేలా చేసి, వారిని పూర్తిగా పరివర్తనం చెందించే శక్తి వల్లనే అది శాశ్వతంగా నిలిచిపోతుంది." అంటాడు ప్రముఖ భారతీయ రచయిత జోసన్ రంజిత్. తెలంగాణ ప్రజలు తమను తాము మునుపటి పరిసరాల్లో తనివితీర చూసుకొని ఆత్మీయమైన చోట్లకు పరివర్తన చెందే శక్తివంతమైన కవితా సంపుటిగా కూడా పచ్చబొట్టు శాశ్వతంగా నిలవగలదు.

" మూతికి బుట్టిలేకున్నా
మంది చేను మేయని నీతి
కాళ్లకు బంధం వేయకున్నా
నడక సక్కని రీతి
మెడకు గుదెలేకున్నా
పాడిదప్పని దొడ్డగుణం"( పాడిదప్పని పజ్జెం)

అంటున్న తుల శ్రీనివాస్ గ్రామీణ మాండలికం ( Rural Daiect) వాడకంలో సిద్ధహస్తుడు.మనం విన్న పాటలు, చిన్నప్పుడు విన్న కథలు, మన చుట్టూ ఉండే వాతావరణం మన ఉపచేతన మనస్సులో (Subconscious mind) ఒక లయను ఏర్పరుస్తాయి. ఈ లయ తెలియకుండానే కవిత్వ రూపం ధరిస్తుంది. లోతైన కవిత్వానికి కావలసింది అలంకారాలు కాదు, ఎదుటివారి మౌనాన్ని వినగలిగే, కళ్ల వెనుక ఉన్న భావాలను చదవగలిగే ఇంగితం. ప్రతిభ ఉన్న కవికి తాను వర్ణించబోయే విషయం కళ్ల ముందు ప్రత్యక్షంగా కనిపిస్తుంది. దీనిని 'మనో ప్రత్యక్షం' అంటారు.ఛందస్సు అనేది శాస్త్రంగా మారకముందు అది ప్రకృతిలో అంతర్భాగం. మన గుండె చప్పుడులో, నడకలో, ప్రకృతిలో ఛందో లయ అంతర్లీనంగా అనేక రూపాల్లో ఉంటుంది. బహూశా వీటన్నింటిని ఒడుపుగా పట్టుకునే కార్యమగ్నత ఉన్నందున తుల శ్రీనివాస్ కొత్తతరం కవుల్లో అగ్రభాగాన ఉన్నాడు.

కవి ఊహాశక్తి, వర్ణనాపటిమ,నిర్దేశించుకున్న ముగింపు కవితారచనకు దారి (Roadmap) చూపిస్తాయి. అయితే కవిత్వాన్ని గమ్యానికి చేర్చేది మాత్రం పాఠకుడి లోపల రగిలే అనుభూతి, స్ఫూర్తి మాత్రమే. ఈ రెండింటిని మేళవించి

"ఇంకెవరొస్తారని
ఎదురు సూడమంటావు బిడ్డా
సావు గడియకోసం తప్ప
కన్నపేగులకు భారమై
మొదలారిన సెట్లను పెంచడానికి
నర్సరీలు కొన్ని ఉంటాయని
మాటవరసకైనా మనవడికి
తెల్వనీయకు బిడ్డా"( భూమంత శెర)

ఇట్లా ఓ కన్నతల్లి ఆర్తిని కవిత్వం చేయడం తుల శ్రీనివాస్ ఒక్కడికే వశపడే విషయం అంటే అతిశయోక్తి కాదు. పాఠకునితో అనుసంధానం, ఆత్మపరిశీలనతో కూడిన అవగాహన, సార్వత్రిక సత్యాల ఆవిష్కరణ,కాలాతీత ప్రయాణం అనే కవిత్వ ప్రయోజనాలతో దర్శనమిస్తూ పచ్చబొట్టు కవితలు ద్రవాధునికతలో కొట్టుమిట్టాడుతున్న తెలుగు సమాజానికి మనోస్థైర్యాన్ని నింపగలవు.ఆస్కార్ వెల్డ్ పండితుడు అన్నట్టు "జ్ఞాపకం అనేది మనమందరం మనతో పాటు తీసుకువెళ్లే ఒక వ్యక్తిగత డైరీ" కదా! ఇందుకు ఉదాహరణ 'నెలపొడుపు,గొర్రె గిట్టల గంధం,వల్లాల తిర్నాల,మట్టి భాష,కాల లేఖిని, నల్లమొలతాడు' శరణాగతి,నా భూమి నా ఆకాశం' కవితలు. ఇటాలియన్ కవి సిజేర్ పావేస్ చెప్పినట్టు "మనం రోజులను గుర్తుంచుకోము, కేవలం కొన్ని మధుర క్షణాలను మాత్రమే స్మృతిలో ఉంచుకుంటాం". ఇందుకు దర్పణంగా నిలిచే 'విముక్తి ,నేల మురిసే సంబురం, బతికినొద్దులు, ఎవరినైనా జూసింద్రా, ఆల్టర్నేటివ్ హార్ట్, కొత్తల పండుగ, గింజ,ఎందుకో అలా వంటి ఉత్తమ కవితల నిధి పచ్చబొట్టు. తప్పకుండా చదివండి.

" అవును
అల్లరివాగులై పారిన
ఆ పసి జ్ఞాపకాలన్నీ ఇప్పుడు
నా కాలపు ఊహల మీద పొదుచుకున్న
పచ్చులారని పచ్చబొట్లు"( పచ్చబొట్టు)

అంటూ ఊహ తెలిసింది మొదలు ఊరి పెద్దబడిపంతులై పాఠాలు చెబుతున్న జ్ఞాన ప్రసారదశ వరకు నడచిన ప్రతి తావును కవిత్వంలో దర్శింపజేస్తున్న తుల శ్రీనివాస్ కు జేజేలు. ఇప్పుడు ప్రపంచమంతా 'బుక్స్ ఆన్ ద మూవ్ ' ఉద్యమం నడుస్తుంది. మీలాంటి మరొకరు చదవడం కోసం ఎక్కడ పచ్చబొట్టు చదవడం పూర్తి అయిందో, అది బస్సు రైలు హోటల్ పార్క్ సముద్రతీరం ఏదైనా కావొచ్చు అక్కడే వదిలేసి రండి. వాళ్లూ మీ లాగే నల్లగొండ –నకిరేకల్ మూసీ పరీవాహకంలో సంచరిస్తూ సంతసిస్తారు. కవిత్వమా! కవిలోని కళాతత్వమా!! జయహో!!!



– ప్రొఫెసర్
బెల్లి యాదయ్య
9848392690

ఉష
వుదయం సాహిత్యం

భారతీయ కవిత

## ఒక తల్లి కన్నీరు


నీ తొలి కేకకు ఆమె ఆనంద
బాష్పాలను రాల్చింది
నువ్వు గాయపడినపుడు,
జబ్బున పడి వణికినపుడు
కన్నీటి పర్యంతమయింది
నువ్వు మొదట సారి బడికి వెళ్ళినపుడూ
నువ్వు మొదటి సారి విజేతవు అయినపుడూ
ఆమె కళ్ళల్లో ఆనంద వర్షం.

నువు నీ ప్రియతమను పరిచయం చేసినపుడు
ఆమె కళ్లలో ఆనందమూ వ్యాకులతా
కలగల్సిన నీరు –
నువు పట్టభద్రుడివైనపుడూ ఉద్యోగస్తుడివై
నపుడు ఆమె కళ్లలో
విజయ గర్వపు తడి –
నువు వధువుతో
పెళ్లి పీటలమీద కూర్చున్నపుడు
భారహృదయంతో ఆమె కళ్లలో
ఆనందబాష్పాలు –
తెలియకో ఒక్కోసారి తెలిసో
నువ్వు కోపగించుకున్నపుడు
ఆమె కంట గాయపడిన జలం–

వయసు మీద పడుతున్నపుడు,
శరీరం సహకరించనపుడు
వేళ్ళ సందులలోంచి జీవితం
జారిపోతున్నట్లనిపించినపుడు
ఆమెలో నిస్సహాయపు కన్నీరు –
కన్నీరు – ఆమె భాష , ఆమె గుండె
చప్పుడూ, ఆమె ఆయుధమూ
అది ఆమె జీవితంలో భాగమయింది

ఒక ప్రేమపూర్వకపు కౌగిలింతో,
ఒక అంగీకారపు పలుకో
ఒక కోపపు చూపో , ఒక నిర్లక్ష్యపు
విదిలింపో చాలు
ఆమె కళ్ళల్లో నీరు నిండడానికి –

ఒక తల్లి కన్నీటి లోతును
ఎవరూ లెక్కగట్టలేరేమో
ఆ కన్నీరు ఎప్పుడుబు
కుతుందో ఊహించలేరు ,
దాన్ని అర్థం
చేసుకోవడమూ తక్కువే.
దాన్ని తుడవడం అంత
తేలికేమీ కాదు
ఎందుకంటే లోలోతుల్లో
ఆమె ఇంకా ఒక శిశువే–
తన తల్లి నుంచీ, భర్త నుంచీ,
ఇంకా తన పిల్లల నుంచీ
కాపుగడను కోరే శిశువే.



ఆంగ్ల మూలం: టి యం రఘురామ్
తెలుగు సేత: దర్భశయనం శ్రీనివాసాచార్య

# 'స్పర్శలేని శిల'లో రగులుతున్న వేదనాక్షరాలు


కవిత్వం దుఃఖం నుంచి పుడుతుందా లేదంటే దుఃఖాన్ని కవిత్వం మాపుచేస్తుందా అంటే కవిత్వాన్ని ఆశ్రయించిన హృదయానికి ఈ రెండూ ఉపశమనాలు కలుగుతాయి. సందర్భం నిర్ణయిస్తుంది. కవిత్వం ఎండలో పచ్చటిచెట్టు నీడ అవుతుంది. చలిలో వెచ్చటి దుప్పటి అవుతుంది. గుండెలో రగిలే వేదనాశ్రువు అవుతుంది. హృదయంలో ఎగసే అగ్ని జలపాతం అవుతుంది. తీరానికి తలబాదుకునే అలలతల నిమిరే ఓదార్పు హస్తమవుతుంది. తీక్షణ సూర్యుడు అవుతుంది. చంద్రుని చల్లదనమూ అవుతుంది. ఏది గ్రహించాలన్నది మన మానసిక స్థితి నిర్ణయిస్తుంది.

ఎన్.లహరి కవితా సంపుటి ' స్పర్శ లేని శిల' చదువుతున్నప్పుడు ఒక అతివ అంతరంగంలో ఎగసిపడే భావలహరుల తుంపరులు మన హృదయంలో కూడా చిందుతాయి. ' స్పర్శ లేని శిల' కవితలో ' తీరాన్ని చూస్తూ ఊహలు/ ఊహల్ని మోస్తూ ఆశలు/ ఆశల్ని భరిస్తూ భయాలు/ అనేక స్పందనల కూడలిగా/ నాలో నేనే ఒంటరినై/ ఓ విషాద గీతంగా మిగిలిపోతాను' అని నిస్పృహలో అన్న మాటలే, ఆ తర్వాత కవిత్వాన్ని తోడుగా తెచ్చుకున్న తర్వాత తనకు భౌతికంగా జరిగిన ఒక ప్రమాదాన్ని ప్రమోదంగా మనసులోనే మార్చుకుంటూ ' నిజం చెప్పాలంటే/ నేనిప్పుడు అలుపెరుగని యుద్ధం చేస్తున్నాను/ చికిత్సతో గాయపడిన ఈ దేహానికి/ కవిత్వపు లేపనం పూయాలి' అని 'విరామ సమయం' కవితలో నిర్ధారణకు రావడం వెనుక కవయిత్రి తనతో తాను పెనుగులాడుతూ చేసిన ఎడతెగని ప్రయాణం చాలా వుంది.

ఈ కవితల్లో ఆమె న్యూనతతో ముడుచుకుపోయిన స్థితి నుండి ఆత్మస్థైర్యంతో తనను తాను ధీమాగా ధీరగా ప్రకటించుకునేదాకా ఆమె ప్రయాణం చేసింది. ఈ ప్రయాణపు పెనుగులాటలో ఆమె 'ఎగిసిపడే కెరటాన్నై', 'ఓదార్చేది అదే', 'మది తడిపిన ఆవేదన', 'దుశ్శాసన పర్వం', 'దిగులు సముద్రం', 'కెరటాలు', 'రెప్పచాటు దృశ్యం', 'అంతర్మథనం సాక్షిగా', 'విలోమ దృశ్యం', 'సముద్రం', 'శిశిర దేహం' లాంటి కవితలన్నిటా తన ముక్కలు ముక్కలైన తన అంతరంగంలోని దుఃఖాన్ని వ్యక్తపరిచింది. పంచుకుంటే తరిగేది బాధ కాబట్టి ఆమె ఈ కవితలు రాసి తనను తాను తెప్పరిల్లింది. ఇలాంటి పరిస్థితులలో తనను 'అక్కున చేర్చుకున్నదీ../పడకుండా ఆపింది ఈ చేతులే' నని 'ఎగిరే రెక్కలు' కవితలో తనను నిలబెట్టిన చేతులకు, చేతలకు కృతజ్ఞతలు ప్రకటించింది. అంతే కాదు..తనను తాను కూడదీసుకొని, తన వ్యక్తిత్వాన్ని నిర్మించుకునే, తన తిరుగుబాటుని తెలియజేసే కొన్ని కవితలు అయింది. అలైస్ వాకర్ అన్నట్టుగా " Poetry is lifeblood of rebellion, revolution and the raising of consciousness " ఈ చైతన్యస్పృహ ఎప్పుడయితే కలుగుతుందో అప్పుడే తమ నిజమైన విలువను, నడవాల్సిన నిజమైన దారిని, చేయాల్సిన నిజమైన ఆలోచనా స్రవంతిని తెలుసుకుంటారు. అప్పుడు వారి చూపు(దృక్పథం) మారిపోతుంది. మనసు ముందు వున్న అనేక మాయాపొరలు తొలగి, ప్రపంచం తేటగా, స్పష్టంగా కనపడటం మొదలవుతుంది. అప్పుడు మొత్తంగా కవి ప్రయాణం ఒక Paradigm Shift తీసుకుంటుంది. ఇదేమీ అకస్మాత్తుగా జరిగేది కాదు. క్రమక్రమంగా జరిగేదే. క్రమక్రమంగా నిర్మించుకునేదే..!

చూడండి, 'విరామ సమయం' అలాంటి కవిత. "వీలయినంత తొందర్లో/ నా కాళ్ళు తిరిగి లేచి/ ఈ నేలతో మళ్ళీ యుద్ధం చేస్తాయి" అని ప్రకటించడం వెనుక దగ్ధమయిన రాత్రుల వెనుక, కాలిపోయిన కలల వెనుక తన తండ్లాట నుండి పొందిన చైతన్యస్పృహ వుంది. ఇది క్రమంగా ఆగ్రహంగా, తిరుగుబాటుగా, తనని మళ్ళీ ఒక రక్తమాంసాలున్న స్త్రీగా నిలబెట్టుకోవడం వుంది. ఇందులో భాగంగా ఆమె అందరు కవులు ప్రయాణించినట్టే బాల్యానికి పయనమవుతుంది. అక్కడ కొన్ని మధుర జ్ఞాపకాలు నెమరువేసుకుంటుంది. 'అచ్చర దీపం' కవితలో చిన్ననాటి బడికి ఉరుకులెత్తుంది. "నడిచొచ్చిన తొవ్వ నిండా/ మోదుగవనాలు మొలిచినట్టు/ దాటొచ్చిన బాల్యం నిండా/ ముసురుకున్న జ్ఞాపకాలు../బాల్యం యాదికొచ్చినప్పుడల్లా/ బడికి దండం బెట్టబుద్దైతది/ పంతుళ్ళకు పబ్బతి పట్టి/ పానం ముడుపు కట్టాలని పిస్తది" అంటుంది. బడి జ్ఞాపకాలు వెల్లువెత్తినపుడు అదొక మార్మిక మైమరపుకు గురవుతాము. అలాగే ఊర్లలో ఇంటి అరుగు ఒక మర్చిపోలేని జ్ఞాపకం. అది చిన్ననాటి జ్ఞాపకాలు పరిచిన సందుక. 'మాట మరచిన అరుగు' కవిత అలా మన ముందు పరచిన జ్ఞాపకాల సందుక. 'జ్ఞాపకాల గుప్తనిధి మా ఇంటి అరుగు' అని మొదలిడి..'ఎందరి కాపురాలను తీర్చిదిద్దిందో మా ఇంటి అరుగు' అని గుర్తు చేసుకుంటూ..' సంతోష క్షణాలతో ఊగిసలాడే/ సందర్భాలన్నింటికీ ఓ ప్రత్యక్ష/ మౌనసాక్షి మా ఇంటి అరుగు' అని సంబరపడుతూ..మళ్ళీ అంతలోనే ' ఇప్పుడు ఆ అరుగులన్నీ కనుమరుగయ్యాయి/ మనుషుల్ని మనసులతో / హత్తుకొని మాట్లాడే రోజులు/ ఏనాడో వలసపోయాయి' అని నిట్టూరుస్తుంది. ఇంటి అరుగు స్మృతులు ఎందుకు కనుమరుగయ్యాయో చెపుతూ..' అంతర్జాలమే ఒక ఇంద్రజాలం/ చూపులన్నీ చరవాణికి అంకితం/ కాలం మాయజాలంలో/ లోకం కూరుకుపోయింది' అని ముక్తాయిస్తుంది. అయినా అరుగు ఒక చెదిరిపోని జ్ఞాపకంగా గుండెగదులలో మిగిలిపోతుంది అంటుంది. ' అమ్మమ్మ లేని ఇల్లు' అలాంటిదే మరో కవిత. అమ్మమ్మలు కర్రలు తాటించుకుంటూ మన కళ్ళ గుమ్మాల దగ్గరే నడుం వంగి తిరుగుతూ, నిలబెట్టిన వెన్నెముకతో నిలబడి వుంటారు. కవుల నోస్టాల్జియాలో ఎవరూ కాదలేని హక్కు అమ్మమ్మలు, నాయనమ్మలది. అలాగే మనం మసలిన ఊరు. మనం ఏ నగరాలకు పోయినా, దేశాలు దాటినా, మనను తెగని ఒక బొడ్డుతాడుతో పెనవేసేది ఊరు. ఊరు కూడా నోస్టాల్జియాను పంచుకునే ఒక మనలోని భాగం. పాతకాలపు మనుషులతో ముడిపడిన తల్లివేరు ఊరు. 'ఊరు మారింది' లో ఈ విషయాలు చెపుతూ " మనుషులు చేసిన గాయాలకు/ నిత్య క్షతగాత్రలా ఉండలేక/ తానూ పట్టణమై పోవాలని/ ప్రతీక్షణం తహతహలాడుతోంది!" అనడం వెనుక అభివృద్ధి పేర నగర నాగరికత ఊరుల్లోకి పాములా ప్రవేశిస్తోందని నిగూఢంగా కూడా చెప్పింది. అలాగే పండుగలప్పుడు ఊర్ల శోభ చెప్పనలవి కాదు. ఊరు ఊరంతా కొత్తబట్టలు కట్టుకొని ముస్తాబు అవుతుంది. ఆ కొత్తబట్టల వాసన , ఊర్ల పిండివంటల వాసన చూస్తూ రాసిన కవిత ' జ్ఞాపకాలను వెతుక్కుంటూ..'. " మన పల్లెను ఓసారి చూడటానికి వస్తాను/ మళ్ళీ తెల్లవారక ముందే/ వెనక్కి చూడకుండా/ నగరానికి తిరిగి వెళ్ళిపోతాను/ తిరిగి చూస్తే తన కంటి చెమ్మ/ నా కంట పడుతుంది." అనే ఒక మనసు చివుక్కుమనే వాక్యంతో కవిత ముగించడం బావుంది.

నోస్టాల్జియా కవులకు చేసే మేలు ఏమిటంటే ఈ జ్ఞాపకాలు తీపిగాయం చేస్తాయి. అదృశ్యమవుతున్న మనుషుల్ని, పరిసరాల్ని, ప్రాంతాలతో అల్లుకున్న మన బాల్యబంధాలని, యవ్వనాలని గుర్తుచేసి, మళ్ళీ మనం మనుషులుగా కావడానికి కావలసిన కదా తన చర్యలు చేస్తాయి. అందుకే కవులకు ఈ జ్ఞాపకాలు కళ్ళలో మెదిలినప్పుడల్లా కళ్ళల్లో కన్నీటిపొరల మీద ఈ దృశ్యాలు తారకాడి మనలో కనుమరుగవుతున్న మనుషులను మనకి తిరిగి తెచ్చిస్తాయి. దీని వల్ల మనసులు సాంత్వన పొందుతాయి. దుఃఖభూయిష్టమయిన






హృదయాలు తేలికవుతాయి. దీని నుండి పొందిన కాస్తంత జీవశక్తితో మనం జీవితాన్ని కొత్తచూపుతో, సత్తువతో ఎదుర్కొంటాం., ఆ పనే చేసింది ఈ కవయిత్రి లహరి. జీవిత నిరాశా నిస్పృహల నుండి తలెత్తింది. ఒక కొత్త ఆశ చిగురు తొడిగింది. లోకవిమర్శలను కాలితో తన్నింది. చూడండి ఈ కవితలు: 'శిలకాదు శిరసు వంచు" కవితలో " నా కళ్ళలో నానబెట్టిన ఈ కన్నీళ్ళు/ నా గుండెకు గుచ్చుకున్న ఈ ఈతముళ్ళు/

నిశీధిలో నడిచేటప్పుడు / నేల మీద కంచెలో ఆ ముళ్ళు/ నీ మనసులో కూడా దిగబడి గుచ్చుకుపోతాయి" అంటుంది. ఇక్కడ తనను బాధపెట్టిన వాళ్ళు కూడా బాధపడతారు ఎప్పుడోకప్పుడు అని అనడం వెనుక తనని తాను గుర్తించడమే కాక, దాని పర్యవసానం మీకు తప్పకుండా వుంటుంది అని చెప్పడం వెనుక ప్రోదిచేసుకున్న చైతన్యం వుంది. 'గుచ్చుకుపోతాయి' అనకుండా 'దిగబడి గుచ్చుకుపోతాయి' అనడం వల్ల వ్యక్తీకరణలో ఒక రకమైన తీవ్రత వచ్చింది. ఇది కవిత్వంలో కావాల్సిన, రావాల్సిన ఒక వ్యక్తీకరణ. ఒక అదనపు పదం ద్వారా రాబట్టిన అదనపు ప్రయోజనం ఇది. ' ఉప్పెనలోంచి ప్రవాహంగా' కూడా అటువంటి వస్తువే..'తామరాకుపై నీటిబొట్టు' అలాంటి వస్తువే..తనని తాను మరలా నిర్మించుకునే కవితా వస్తువు..ఒక జీవన పనిముట్టు.

'నిజం చెప్పగలవా!' ఒక ధర్మాగ్రహ కవిత. భూమాతై, స్త్రీయై, ఆయువై, (ఉమ్మ) నీరై, ప్రకృతై, అగ్నియై, అమ్మై, ఆలై,అక్కై, బిడ్డై, పంచభూతాలు మిళితమైన మగువయై ఒక ఆడది ఈ పురుష ప్రపంచాన్ని ఒక్కసారైనా నిజం చెప్పు..నీ అబద్ధాలతో విసిగిపోయాను..అరాచకాలతో నలిగిపోయాననే ఈ కవిత ఎత్తుగడ నుంచి ముగింపు దాకా ఒక ఉరవడిలో నిప్పులవాగులా సాగింది.

అయితే ఎప్పుడూ ఈ అంతరంగ అన్వేషణేనా..తన స్వీయ అనుభవాల రొదనేనా అనే వారికి కూడా తనను తొల్చుకొని, మల్చుకొని సామాజికంగా తన చూపుని విశాలం చేసుకున్న తీరు కూడా ఈ కవిత్వంలో వుంది. అది తను స్వయంగా చేసుకున్న, చేరుకున్న మేలుమలుపు. అంతగా కవులు చూపు చేరని వస్తువు సైబర్ నేరాల మీద కవయిత్రి దృష్టి పడింది. 'కంచెలు కూల్చండి' వివక్షతల అణచివేతలపై తల ఎత్తిన కవిత. ఎప్పటికైనా 'మా భుజాలపై వేలాడే తుండుగుడ్డ/ అగ్రవర్ణాల ఆధిపత్యంపై/ జెండాగా తలెత్తుకొని ఎగురుతుంది' అని దళిత బహుజన ఆశావాద దృక్పథంతో అణిచివేతల మీద తల ఎగరవేస్తుంది. 'ఆకుపచ్చని వస్త్రం' కవితలో ' నేనే వెన్నెముక విరిగిన రైతుని అన్నా, ఆస్పత్రుల అమానవీయ ప్రవృత్తి మీద ' మనోజ్వాల' ను వెలగక్కినా, మద్యం వల్ల మట్టిపాలవుతున్న ఎన్నో సంసారాల గురించి రాస్తూ ' నిషా పర్వం' అని నిరసించినా, ' ఓటు అమ్ముకోకు' అని హితవు చెప్పినా, గర్భంలోనే ఆడపిల్లల విచ్ఛిత్తి చేస్తున్న సమాజ పోకడలను " మనిషికి జన్మనిచ్చే/ ఆడజాతి మనుగడకే/ జన్మ లేకుండా చేస్తే/ ఈ భూమిపై మానవజాతికి/ నూకలు చెల్లిపోవూ!" అని హెచ్చరించినా అది ఆమె తన అవగాహనా పరిధిలోంచి పలికిన పలుకులే. వరకట్నం, పురుషుల ఆగడాలు, స్త్రీపురుషుల వ్యత్యాసాలు, శ్రమజీవుల సేద్యం, అమ్మ లాంటి పాత వస్తువులను పాత పద్ధతిలోనే చెప్పారని అనిపించింది. పాత వస్తువులను కొత్తగా చెప్పడమూ చేయవచ్చు కానీ అభివ్యక్తి భిన్నత ఇంకా ఈ కవయిత్రి సాధన చేయలేదు. నిర్మాణ పరమైన ప్రయోగాలూ చేయలేదు. 'ప్రజా యుద్ధనౌక' అని కాళోజి గురించిన కవిత రాసారు గానీ నిజానికి ప్రజా యుద్ధనౌక గద్దర్ కదా. జాఫ్రి హిల్ అన్నట్టు " What is the Poem ? What figures? Say, a sad angry consolation" ఈ కనీస ఓదార్పు ఇచ్చే కవి వాక్యాల కోసం ఎదురు చూడొచ్చు.

ఇంతకు ముందు రెండు పుస్తకాలు 'అక్షర నేత్రాలు', 'నానీల తీరాన' వెలువరించిన కవయిత్రి లహరి నానీల తీరాన పుస్తకంతో గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు 'స్పర్శలేని శిల'లో లహరి తీసుకున్న ఈ సగటు వస్తువులే కాకుండా సమాజాన్ని సలుపుతున్న అనేక సంఘటనలు మీద ఈ కవయిత్రి ఇంకా దృష్టి సారించాల్సిందే వుంది. తన చూపును విశాలం చేసుకోవాల్సే వుంది. చుట్టూ తరలిపోతున్న కాలంలోంచి తనకు కావాల్సిన వస్తువును తరచి చూసుకోవాల్సే వుంది. కవిత్వ నిర్మాణ కళను ఇంకా లోతుగా సాధన చేయవలసే వుంది. తన ముందు నడచిన కవయిత్రుల కవిత్వాన్ని ఔపోసన పట్టవలసే వుంది. ఎందుకంటే కొంత దూరం ప్రయాణించిన తర్వాత ఇక వెనుక చూపు వుండదు. ముందుకు వెళ్ళే దారే వుంటుంది. నడవలేనంత దారి వుంటుంది. ఒకవేళ దారి లేకపోతే మీరే దారి వేయవలసి వుంటుంది. రక్తమాంసాల మజ్జలోంచి మనం రాయవలసే వుంటుంది.

**అమెరికన్ కవయిత్రి కాథరిన్ పెరెజ్ తన కవిత్వాన్ని గూర్చి రాస్తూ ఇలా అంటుంది**

" నేను రాస్తాను
అవును, నేను రాస్తాను.
- - -.
పీడకలల్లో వచ్చే వికృతాకారాలను
లాగి పడేయడానికి..
కాగితాల్లో వాటిని బందిఖానా చేయడానికి..
నన్ను నేను విముక్తం చేసుకోవడానికి..
లోలోపల ప్రక్షాళన చేసుకోవడానికి..
నేను నా యాతనని రాస్తాను.
నా భయాల్ని రాస్తాను.
కాగితం మీద అక్షరాల ఆర్తనాదం చేస్తాను.
ప్రేమనో, పట్టరాని కోపాన్నో చూయించడనికి
అవును, నేను రాస్తాను.
- - -.
రక్తమోడుతున్న నా పదాలను
ఈ లోకంలోకి జారవిడుస్తాను.
అవును– నేను రాస్తాను
ఎందుకంటే– అది నేను"

కొమ్మలకు ఆకులు పుట్టుకొచ్చినట్టు మనం కవిత్వం రాయాలి అన్నాడు జాన్ కీట్స్. పూవుల్లోకి రంగులు ప్రవేశించినట్టు..ఆ రంగుల్లోకి పరిమళం ప్రవేశించినట్టు మనం రాయాలి. అది మనంగా, మనకు ప్రత్యామ్నాయంగా మనగలుగుతుందనే స్పృహతో రాయాలి. మన రాతను ఎవరో ఒకరి తలరాతను మారుస్తుందేమోననే ఎరుకతో రాయాలి..

I shut my eyes and all the world drops dead;
I lift my eyes and all is born again."
— Sylvia Plath

అలా రాసే నేర్పు, ఓర్పు లహరి దగ్గర వున్నదని నేను భావిస్తున్నాను. రగిలిన ఈ చిరు నిప్పురవ్వ రేపు ఎగసే జ్వాలగా మారాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ 'స్పర్శ లేని శిల' రేపు ఎన్నో శిలలను రక్తమాంసాలున్న వస్తు,శిల్పాలుగా మరల్చగలదని నమ్ముతున్నాను.

పుస్తకం : స్పర్శలేని శిల
వెల : 150/–
లభ్యత : 98855 35506



పి.శ్రీనివాస్ గౌడ్
99494 29449



# జాతీయం-అంతర్జాతీయం



## కక్ష్యలోకి భారత్ దృష్టి

### ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ ఉపగ్రహం




**మే 03 వుదయం డెస్క్:**

బెంగళూరుకు చెందిన అంతరిక్ష అంకుర సంస్థ గెలాక్స్‌ఐ పంపించిన 'దృష్టి' ఉపగ్రహం నింగిలోకి దూసుకెళ్లింది. కాలిఫోర్నియాలోని ప్రయోగ కేంద్రం నుంచి ఫాల్కన్9 రాకెట్ సాయంతో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు గెలాక్స్‌ఐ వెల్లడించింది. ఇది ప్రపంచంలో ఆప్టోసార్ సాంకేతిక కలిగిన మొట్టమొదటి ఉపగ్రహమని పేర్కొంది. భూ పరిశీలన సాంకేతికత పరిజ్ఞానంలో ఇది కీలక మైలురాయి అని తెలిపింది.

"190 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం.. భారత్‌లోని ప్రైవేటు సంస్థ నిర్మించిన శాటిలైట్లలో అతిపెద్దది. 1.5 మీటర్ల రిజల్యూషన్‌తో చిత్రాలను అందిస్తుంది. ఆప్టోసార్ టెక్నాలజీతో ఇది పనిచేస్తుంది. ఎలక్ట్రో ఆప్టికల్, సింథటిక్ ఎపెర్చర్ రాడార్ సెన్సర్లతో కలిపి పరిశీలనలు సాగిస్తుంది. అన్నిరకాల వాతావరణ పరిస్థితుల్లో.. పగలు, రాత్రి తేడా లేకుండా భూమిని నిరంతరం పరిశీలించే సామర్థ్యం దీని సొంతం'' అని గెలాక్స్‌ఐ పేర్కొంది. గెలాక్స్‌ఐ చేపట్టిన దృష్టి ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారత అంతరిక్ష పరిశోధనల్లో ఇదో కీలక విజయంగా నిలుస్తుందన్నారు. దేశ పురోగతి, ఆవిష్కరణల పట్ల యువత అభిరుచికి ఇదో నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా గెలాక్స్‌ఐ బృందానికి ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

## బిల్లును టికెట్ అనుకుంటే.. టీటీఈలు వాయించేస్తారు!




**న్యూఢిల్లీ:** భారతీయ రైల్వే ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'రైల్ వన్' (Rail One) యాప్ ఇప్పుడు ప్రయాణికుల పాలిట తలనొప్పిగా మారింది. యాప్‌లో బుక్ చేసిన వెంటనే వచ్చే ఒక చిన్న 'బిల్లు' (ఇన్‌వాయిస్), రైళ్లలో వివాదాలకు దారి తీస్తోంది. అది అసలు టికెట్టే కాదని, కేవలం బిల్లు మాత్రమేనని టీటీఈలు చెబుతుంటే.. ప్రయాణికులు నివ్వెరపోతూ భారీగా జరిమానాలు కట్టాల్సి వస్తోంది. ఇంతకీ ఈ యాప్‌లో అసలు ఏం జరుగుతోంది?

**టికెట్ కాదు.. అది కేవలం 'బిల్లు' మాత్రమే**

గతంలో ఉన్న అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టమ్ (యూటీఎస్) యాప్ సేవలను రైల్వే శాఖ ఇటీవల 'రైల్ వన్' యాప్‌లోకి అనుసంధానం చేసింది. అయితే, సాధారణ బోగీల్లో ప్రయాణించడానికి ఈ యాప్‌లో టికెట్ బుక్ చేసినప్పుడు, రీయింబర్స్‌మెంట్ కోసం ఒక ఇన్‌వాయిస్ (బిల్లు) జనరేట్ అవుతోంది. దీన్నే అసలైన టికెట్ అని అనుకుంటున్న చాలా మంది ప్రయాణికులు, రైలెక్కి స్లీపర్ లేదా ఏసీ క్లాస్‌కు అప్‌గ్రేడ్ చేయమని టీటీఈలను కోరుతున్నారు. తీరా అది ప్రయాణానికి పనికిరాదని టీటీఈలు తేల్చిచెబుతూ ఫైన్లు వేస్తుండటంతో, వేరొకరు బుక్ చేసి పంపారని ప్రయాణికులు వాదనలకు దిగుతున్నారు.

**స్క్రీన్‌షాట్ రాదు.. షేర్ చేస్తే చిక్కులే**

ఆ ఇన్‌వాయిస్ అడుగు భాగంలో స్పష్టంగా 'ఇది ప్రయాణ టికెట్ కాదు' అని రాసి ఉన్నప్పటికీ, ఎవరూ దానిని గమనించడం లేదు. పాత యూటీఎస్ యాప్‌లో బుకింగ్ సమయంలో ఇలాంటి బిల్లు వచ్చేది కాదు. దానికి తోడు, సరికొత్త రైల్ వన్ యాప్‌లో టికెట్ స్క్రీన్‌షాట్ తీయడం కుదరదు. కానీ, అక్కడే ఉన్న 'షేర్' ఆప్షన్ ద్వారా పంపితే కేవలం ఇన్‌వాయిస్ మాత్రమే ఇతరులకు వెళ్తోంది. ఆప్షన్‌లో పేపర్‌లెస్ టికెట్ విధానం మాత్రమే ఉండటంతో, షేర్ చేసిన ఆ బిల్లునే అసలు సిసలైన టికెట్ అని ప్రయాణికులు పొరబడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.

**ప్రయాణం పూర్తయ్యాకే బిల్లు ఇవ్వాలి**

ఈ గందరగోళానికి చెక్ పెట్టాలంటే రైల్వే శాఖ తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రయాణ సమయం ముగిసిన తర్వాతే ఇన్‌వాయిస్ జనరేట్ అయ్యేలా నిబంధనలు మారిస్తే ఈ సమస్యను చాలా వరకు తగ్గించవచ్చని త్రిస్సూర్ రైల్వే ప్యాసింజర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి. కృష్ణకుమార్ సూచిస్తున్నారు. అలాగే ప్రయాణికులకు దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఇన్‌వాయిస్‌ల దుర్వినియోగాన్ని అరికట్టేలా రైల్ వన్ యాప్‌లో తగిన మార్పులు తీసుకురావాలని ఆయన రైల్వేను కోరారు.

## మృత్యువు కళ్లెదుటే ఉంది

### పడవ ప్రమాద బాధితుడు రోషన్ ఆనంద్ వర్మ


**మే 03 వుదయం డెస్క్:**

మధ్యప్రదేశ్‌లో జబల్‌పూర్‌లో ఘోర పడవ ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదంలో మృతుల సంఖ్య 11కు చేరుకుంది. అయితే ఆ ఘటనకు బాధ్యులైన వారిని ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో పాటు పరిహారం సైతం ప్రకటించింది. కాగా ఈ ఘటనలో తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న వారు వారి అనుభవాలను మీడియాతో పంచుకున్నారు.

"పడవ బలమైన అలలకు చిక్కుకోవడంతో అరగంట పాటు తీవ్ర గందరగోళం నెలకొంది. కుర్చీలు, బల్లలు, ప్రజలు ఒకరిపై ఒకరు పడిపోయారు మహిళలు, పిల్లలు భయంతో వణికిపోయారు. క్రూయిజ్‌లోకి నీరు రావడం మొదలైంది. దానిలోని ఒక భాగం అప్పటికే విరిగిపోయింది. మృత్యువు మా కళ్లెదుటే ఉంది, కానీ మేము ఆశ వదులుకోలేదు. 11 ఏళ్ల చిన్నారితో కలిసి ఒడ్డు వైపు కదిలాం. ఎలాగోలా మాకు మద్దతు లభించి, సురక్షితంగా పైకి ఎక్కగలిగాం," అని ఆయన అన్నారు.

మా కుటుంబ మంతా వెంటనే అప్రమత్తమై లైఫ్ జాకెట్లు ధరించడం వల్లే ప్రాణాలతో బయటపడగలిగామని భావోద్వేగానికి గురయ్యారు. వాతావరణ హెచ్చరికలు ఉన్నప్పటికీ క్రూయిజ్‌ను నిర్వహించారని ఆయన ఇంకా ఆరోపించారు. "ఇది స్పష్టమైన నిర్లక్ష్యం. ప్రయాణికుల భద్రత కంటే లాభానికే ప్రాధాన్యత ఇచ్చారు," అని వర్మ అన్నారు.

అత్యవసర పరిస్థితి సమయంలో యాజమాన్యం, క్రూయిజ్ సిబ్బంది ఇద్దరూ విఫలమయ్యారని వర్మ ఆరోపించారు. "సిబ్బంది నుంచి సరైన సూచనలు అందలేదు, అలాగే సకాలంలో సహాయం కూడా అందించలేదు. ఒకవేళ రెస్క్యూ బోట్ వెంటనే వచ్చి ఉంటే, ప్రతి ప్రయాణీకుడినీ కాపాడి ఉండేవారు," అని ఆయన పేర్కొన్నారు.



# ఈవీఎంలు భద్రమేనా?



**మే 03 వుదయం డెస్క్:**

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ముగిసిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచిన ఈవీఎంల చుట్టూ రాజకీయం తిరుగుతోంది. స్ట్రాంగ్ రూముల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే ప్రయత్నం జరుగుతోందన్నది పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపణ! ఎన్నిక సంఘం అధికారులు మాత్రం తాము నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నామని చెబుతున్నారు.

**పాదర్శకంగా సాగేందుకు అన్ని చర్యలు: ఎన్నికల సంఘం**

ఓట్ల లెక్కింపు ప్రక్రియ సురక్షితంగా, పారదర్శకంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతల ఏర్పాట్లను పోలీసు పరిశీలకులు పర్యవేక్షిస్తారని తెలిపింది. ఈసీఐనెట్ ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు పేర్కొంది.

**పశ్చిమ బెంగాల్‌లో మరో కీలక పరిణామం**

ఓట్ల లెక్కింపు తేదీ సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం ఎన్నికల సంఘం అదనపు పరిశీలకులను మోహరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఒకటి కంటే ఎక్కువ కౌంటింగ్ హాళ్లు ఉన్న నియోజకవర్గాల్లో మొత్తం 165 మంది ఎన్నికల, 77 మంది పోలీసు పరిశీలకులను నియమించింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సురక్షితంగా, పారదర్శకంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

**ఓట్ల లెక్కింపులోనూ అవకతవకలు జరిగే అవకాశం: మమత**

ఎన్నికల సమయంలో బెంగాల్‌లో మోహరించిన కేంద్ర బలగాలు టీఎంసీ కార్యకర్తలతో క్రూరంగా ప్రవర్తించాయని.. ప్రజలను భయపెడుతున్నాయని సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. మే 4న నిర్వహించే ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి ఆ రోజున అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు, పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని లెక్కింపు కేంద్రాల్లో 24 గంటలు నిఘా పెట్టాలన్నారు.

**పశ్చిమ బెంగాల్‌లో 15 కేంద్రాల్లో రీపోలింగ్**

బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో 15 కేంద్రాల్లో శనివారం రీపోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయానికి 87% పోలింగ్ నమోదైంది.

**ఆ రాష్ట్రాల ఫలితాలు... జాతీయ రాజకీయాలపై ప్రభావం**

ఎగ్జిట్ పోల్స్ మిశ్రమ ఫలితాలను అందించడంతో ఈ రాష్ట్రాల్లో ఎవరు గెలుస్తారనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఫలితాల ప్రభావం జాతీయ రాజకీయాలపై ఉంటుందని అంచనా.

**గతానికి భిన్నంగా పోలింగ్**

ఈ ఫలితాల ద్వారా కీలక రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, స్టాలిన్, విజయన్‌ల భవితవ్యం తేలనుంది. గతానికి భిన్నంగా ఆయా రాష్ట్రాల్లో ఈసారి భారీగా పోలింగ్ నమోదైంది.

**ఉత్కంఠకు నేడు తెర.. ఉదయం 8కి కౌంటింగ్ ప్రారంభం**

పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానుంది.

**అస్సాంలో ఎన్డీయేనే...**

అస్సాంలో హిమంత బిశ్వ శర్మ సారథ్యంలో ఎన్డీయే తిరుగులేని విజయం సాధిస్తుందని అన్ని సర్వేలూ ముక్తకంఠంతో చెప్పాయి.

**తమిళనాట సత్తా చాటనున్న డీఎంకే కూటమి**

తమిళనాడులో అధికార డీఎంకే మరోసారి సత్తా చాటబోతోందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనా వేశాయి. భాజపాతో జట్టు కట్టి బరిలో దిగిన అన్నాడీఎంకేకు మరోసారి నిరాశ తప్పదని అభిప్రాయపడ్డాయి. సినిమాల నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ పార్టీ టీవీకేకి రెండంకెల సీట్లు రావొచ్చని, అయితే, మూడో స్థానానికే పరిమితమని అంచనా వేశాయి. రెండు సంస్థల అంచనాలు మాత్రం భిన్నంగా వచ్చాయి. యాక్సిస్ మై ఇండియా డీఎంకేకు విజయ్ గండికొడతారని చెప్పగా... జేవీసీ మాత్రం అన్నాడీఎంకే కూటమి (ఎన్డీయే) గెలుస్తుందని అంచనా వేసింది.

**కేరళలో హ్యాట్రిక్ కష్టమే..**

కేరళలో సాధారణంగా ఐదేళ్లకోసారి అధికార మార్పిడి జరుగుతూ వస్తోంది. 2021 ఎన్నికల్లో మాత్రం ఎల్డీఎఫ్ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చింది. కానీ ఎల్డీఎఫ్‌కు హ్యాట్రిక్ అవకాశం లేదని సర్వే సంస్థలు పేర్కొంటున్నాయి.

**పుదుచ్చేరిలో ఎవరంటే?**

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఎన్డీయే మళ్లీ అధికారంలోకి వస్తుందని దాదాపు అన్ని సంస్థలూ అంచనా వేశాయి. అధికార ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్, భాజపా కూటమి మరోసారి అధికారంలోకి రావొచ్చని అన్ని సర్వేలు అభిప్రాయపడ్డాయి. కాంగ్రెస్, డీఎంకే కూటమి రెండో స్థానానికి పరిమితం కానుందన్నాయి.

**బెంగాల్‌లో కమలం..?**

దేశమంతా ఆసక్తి రేకెత్తిస్తున్న నాలుగు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో ఈసారి పశ్చిమబెంగాల్‌లో కమలం వికసించబోతోందని అధికశాతం ఎగ్జిట్‌పోల్స్ జోస్యం చెప్పాయి. ఏకధాటిగా విజయం సాధిస్తున్న మమతాబెనర్జీ ఆధిపత్యానికి ఈసారి గండిపడుతుందని, కాస్త కష్టంగానైనా కమలమే వికసిస్తుందని అంచనా వేశాయి.

## ఢిల్లీలో అగ్ని ప్రమాదం 9 మంది మృతి



**ఢిల్లీ:** ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు జరిగిన ఈ ఘటనలో 9 మంది మృతి చెందారు. వివేక్ విహార్‌లోని భవనంలో మంటలు చెలరేగాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. ఇప్పటివరకు 12 మందిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. మంటల్లో చిక్కుకున్నవారి కోసం రెస్క్యూ కొనసాగుతోంది. ఏసీ పేలడంతో మంటలు చెలరేగినట్లు సమాచారం. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో భవనంలో అపార్ట్ మెంట్ వాసులు చిక్కుకుపోయారు.

సహాయక చర్యలు కొనసాగాయి. అగ్నిప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న రెండో అంతస్తు నుండి మృతదేహాలను వెలికితీశారు. 2,3,4వ అంతస్తుల్లోని ఫ్లాట్లలో మంటలు వ్యాపించాయి. స్వల్ప గాయాలైన ఇద్దరిని చికిత్స నిమిత్తం గురు తేగ్ బహదూర్ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో 12 ఫైర్ ఇంజన్లు, డీడీఎంఏ సిబ్బంది, ట్రాఫిక్ అధికారులు, స్థానిక పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర బృందాలు అక్కడికి చేరుకున్నారు.

స్థానిక మునిసిపల్ కౌన్సిలర్ పంకజ్ లూత్రా మీడియాతో మాట్లాడుతూ.. "సమాచారం అందగానే నేను అక్కడికి వెళ్లాను. రెండో అంతస్తు వెనుక భాగంలో ఐదు మృతదేహాలు, మరో మృతదేహం వెనుక వైపు, పై అంతస్తులో మూడు మృతదేహాలు కనిపించాయి. మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. డీఎన్ఏ పరీక్షలు చేస్తే తప్ప బాధితుల వివరాలు తెలియవు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని కొందరు అంటున్నారు, కానీ అధికారికంగా నిర్ధారణ కాలేదని తెలిపారు.

## మెడికల్ టూరిజం హబ్‌గా భారత్



**మే 03 వుదయం డెస్క్:**

సాక్షి, న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సేవల ఖర్చులు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఆధునిక వైద్య సదుపాయాలు, అత్యుత్తమ నిపుణులు, తక్కువ ఖర్చుతో నాణ్యమైన చికిత్స అందుతుండటంతో భారత్ 'గ్లోబల్ హీలింగ్ డెస్టినేషన్'గా మారిందని కేంద్రం తెలిపింది. మెడికల్ టూరిజం, వెల్‌నెస్ టూరిజం భారత మోడల్‌కు రెండు బలమైన స్తంభాలుగా ఉన్నాయంది. యోగా, ఆయుర్వేదం, నేచురోపతి, సిద్ధ, యునాని వంటి సంప్రదాయ వైద్య విధానాలు కలగలిసి భారత్‌ను సమగ్ర ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా మార్చాయని తెలిపింది. వైద్య పర్యాటకంలో ప్రధానంగా గుండె శస్త్రచికిత్సలు, అవయవ మార్పిడి, క్యాన్సర్ చికిత్స, న్యూరో సర్జరీ, ఎముకల చికిత్స, ఫెర్టిలిటీ సేవలు, కాస్మెటిక్ సర్జరీ, డెంటల్ కేర్ వంటి అధునాతన వైద్య సేవల అందుబాటులో ఉన్నాయి. అదేసమయంలో, వెల్‌నెస్ టూరిజంలో ప్రధానంగా యోగా, ధ్యానం, ఆయుర్వేదం, నేచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి వంటి విధానాల్లో నివారణాత్మక, సమగ్ర ఆరోగ్య సంరక్షణ అందుతోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేంద్రం వివరించింది. ఈ రెండూ కలిపి భారత్‌ను చికిత్స కోసం మాత్రమే కాకుండా ఆరోగ్య పునరుద్ధరణ, మానసిక ప్రశాంతత, జీవనశైలి మార్పు కోసం కూడా ప్రత్యేక గమ్యస్థానంగా నిలబెడుతున్నాయని తెలిపింది.

**అంతర్జాతీయంగా భారత్‌కు 10వ స్థానం**

మెడికల్ టూరిజం ఇండెక్స్ ప్రకారం.. ప్రపంచంలోని 46 గమ్యస్థానాల్లో భారత్ 10వ స్థానంలో ఉంది. ప్రపంచ టాప్ 20 వెల్‌నెస్ మార్కెట్లలో 12వ స్థానంలో, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని టాప్ -10 వెల్‌నెస్ డెస్టినేషన్లలో 5వ స్థానంలో నిలిచింది. 2025-26 గణాంకాల ప్రకారం దేశంలోని మొత్తం విదేశీ పర్యాటకుల్లో మెడికల్ టూరిజం 5.22 శాతం వాటా కలిగి ఉంది. ఈ రంగం ద్వారా సుమారు 8.46 కోట్ల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించాయి.

2025లోనే వైద్య చికిత్స కోసం భారత్‌కు వచ్చిన విదేశీయులు 5,07,244 మంది కాగా, వీరిలో బంగ్లాదేశ్ నుంచి 3,25,127 మంది, ఇరాక్ నుంచి 30,989 మంది, ఉజ్బెకిస్తాన్ నుంచి 13,699 మంది, సోమాలియా నుంచి 11,506 మంది, తుర్క్‌మెనిస్తాన్ నుంచి 10,231, ఒమన్ నుంచి 9,738 మంది, కెన్యా వాసులు 9,357 మంది వచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రపంచ మెడికల్ వాల్యూ ట్రావెల్ మార్కెట్ 2022లో సుమారు 115.6 బిలియన్ అమెరికన్ డాలర్లుగా నమోదవగా, 2030 నాటికి ఇది 286.1 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనాలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రపంచ మార్కెట్‌లో భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని, పరిశ్రమ అంచనాల ప్రకారం 2025 నాటికి భారత వైద్య పర్యాటక రంగం విలువ 8.7 బిలియన్ డాలర్లకు చేరగా, 2030 నాటికి 16.2 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదగనుందని వివరించింది. భారత్ ఆరోగ్య వ్యవస్థలో ప్రస్తుతం 69,364 ఆసుపత్రులు ఉండగా, వీటిలో 43,486 ప్రైవేట్, 25,778 ప్రభుత్వ ఆధీనంలోని ఆసుపత్రులు. అదేవిధంగా, దేశంలో 12 లక్షల నమోదిత వైద్యులు ఉన్నారని కేంద్రం తెలిపింది. అమెరికా, యూరప్ ఖండాల్లోని దేశాలతో పోలిస్తే భారత్‌లో గుండె, క్యాన్సర్, ఆర్థోపెడిక్, ఫెర్టిలిటీ వంటి చికిత్సలు చాలా తక్కువ ఖర్చుతో అందుతున్నాయి. వేచి ఉండే సమయం కూడా తక్కువ కలిసి భారత్ వైపు చూసేందుకు దోహదం చేస్తున్నాయని తెలిపింది.

## 'మోడీ తత్వం'పై పాఠ్యాంశం



**మే 03 వుదయం డెస్క్:**

గుజరాత్‌కు చెందిన మహారాజా సాయాజీరావ్ విశ్వ విద్యాలయం 'సోషియాలజీ ఆఫ్ పేట్రియాటిజం' (దేశభక్తికి సంబంధించిన సామాజిక శాస్త్రం) అనే రెండేళ్ల కోర్సును ప్రవేశపెట్టింది. ఇందులో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రజాకర్షక నాయకత్వాన్ని విశ్లేషించే పాఠ్యాంశంతో పాటు ఆరెస్సెస్ చరిత్రను కూడా చేర్చామని విశ్వవిద్యాలయ అధికారి ఒకరు తెలిపారు. "మోడీ తత్వాన్ని వైజ్ఞానికంగా విశ్లేషించడంతోపాటు ఈ కోర్సు ద్వారా సామాజిక సంస్కర్తలైన ఛత్రపతి శివాజీ మహారాజ్, 3వ గైక్వాడ్ వంటివారు చేసిన పనులపై అవగాహన కల్పిస్తాం'' అని విశ్వవిద్యాలయ సామాజిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వీరేంద్ర సింగ్ తెలిపారు. "మీకు నచ్చినా నచ్చకపోయినా ప్రధానమంత్రి మోడీ నేతృత్వాన్ని, రాజకీయ రంగంలో ఆయనకున్న ప్రజాకర్షణను చర్చించక తప్పని పరిస్థితి ఉంది. మోడీ ఒక రాజకీయ శక్తిగా దీర్ఘకాలం నిలిచిపోతారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సామాజిక శాస్త్ర పితామహుడు మ్యాక్స్ వెబర్‌లోని ప్రజాకర్షక నాయకత్వ లక్షణాలు మహాత్మా గాంధీలో, మార్టిన్ లూథర్ కింగ్‌లో కూడా కనిపిస్తాయి. ప్రధాని మోడీలోనూ అదే తరహా ప్రజాకర్షణ కనిపిస్తుంది. దీనిపై శాస్త్రీయ విశ్లేషణ అవసరం'' అని వీరేంద్రసింగ్ అన్నారు. మోదీ తత్వంపై ప్రవేశపెట్టిన పాఠ్యాంశంలో డిజిటల్ జాతీయతావాదం మీడియా, పౌరసత్వం అసమ్మతి, ప్రపంచీకరణ వేర్పాటు రాజకీయాలు వంటి విషయాలు ఉంటాయని ఆయన వివరించారు.

## నేడే ఉత్కంఠకు తెర

### 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో కౌంటింగ్‌కు సిద్ధం



**మే 03 వుదయం డెస్క్:**

పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ రోజు ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఈ ఫలితాల ద్వారా కీలక రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, స్టాలిన్, విజయన్‌ల భవితవ్యం తేలనుంది. గతానికి భిన్నంగా ఆయా రాష్ట్రాల్లో ఈసారి భారీగా పోలింగ్ నమోదైంది. ఎగ్జిట్ పోల్స్ మిశ్రమ ఫలితాలను అందించడంతో ఈ రాష్ట్రాల్లో ఎవరు గెలుస్తారనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఫలితాల ప్రభావం జాతీయ రాజకీయాలపై ఉంటుందని అంచనా!

## సొంత వాహనాన్నే అంబులెన్స్‌గా..

### పదుల సంఖ్యలో ప్రాణాలు కాపాడిన సందీప్ గుప్తా



**మే 03 వుదయం డెస్క్:**

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సరైన సమయానికి అంబులెన్స్ రాక ప్రాణాలు కోల్పోయినవారెందరో. రాజస్థాన్ రాజధాని జైపూర్‌కు చెందిన టాక్స్ కన్సల్టెంట్ సందీప్ గుప్తా సైతం ఇటువంటి ఓ ఘటనే చూశాడు. దాదాపు 22 ఏళ్ల క్రితం యాక్సిడెంట్‌లో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడగా.. అంబులెన్స్ కోసం ఎదురుచూస్తుండగానే అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో చలించిపోయిన సందీప్.. క్షతగాత్రులను ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. తన కారునే అంబులెన్సుగా మార్చి.. ప్రమాద బాధితులను సకాలంలో ఆస్పత్రికి తరలిస్తూ ప్రాణాలు కాపాడుతున్నారు.

తన కారులో ప్రథమ చికిత్స సామగ్రి, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించేందుకు సైరన్ సైతం అమర్చుకున్నారు. తాను ప్రయాణిస్తున్న దారిలో ఎవరైనా ప్రమాదానికి గురైతే వెంటనే వారిని ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఇలా ఇప్పటివరకు 120 మందికిపైగా క్షతగాత్రులను తన వాహనంలో తీసుకెళ్లారు. సకాలంలో చికిత్స అందడంతో పదుల సంఖ్యలో బాధితులకు ప్రాణాపాయం తప్పింది. ట్రాఫిక్ పోలీసులు సైతం తనకు సహకరిస్తారని సందీప్ తెలిపారు. మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్, ఉన్నతాధికారులు, వివిధ సంస్థల నుంచి ఆయన సేవలకు గుర్తింపు లభించింది.



# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు



## జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ

**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే లక్ష్మీనారాయణ ఆదివారం మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

## బాధిత కుటుంబానికి చెక్కు పంపిణి

**మంథని, వుదయం:**



తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటివ్ యూనియన్ ప్రెసిడెంట్ పర్షవేణి కుమార్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ చేశారు. మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన దేవేందర్ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను టి ఎన్ ఎస్ ఆర్ యు సభ్యులు పరామర్శించారు. దేవేందర్ కు యూనియన్ లో సభ్యత్వం ఉండడం చేత మృతుడికి వచ్చినటువంటి చెక్కును మృతుడి తండ్రి గట్టయ్యకు సభ్యులు అందజేశారు. టీఎంఎస్ ఆర్ యు సభ్యులు దేవేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎంఎస్ ఆర్ యు సభ్యులు సంతోష్, లక్ష్మణ్, ఎల్విక్ ఫార్మా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావును మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్



**మెట్ పల్లి మే 03 (వుదయం విలేఖరి)**

మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ గౌడ్ ఆదివారం జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువాడి భవన్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

## వార సంతాలో అంబలి పంపిణీ.

**బెజ్జూర్ ( వుదయం ప్రతినిధి )**




కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండల కేంద్రంలో ఆదివారం వారసంతా లో సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ చేశారు. వారసంతాకు వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉపశమనం కలిగించేందుకు అంబలి పంపిణీ చేయడం జరిగిందన్నారు. వార్డు సభ్యులు రమేష్ ,రాజన్న ,నాయకులు అమీరుద్దీన్, సతీష్ ,నరేందర్ గౌడ్ ,మల్లేష్ ,జహీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానాలు అందజేత

**నాగిరెడ్డిపేట్,వుదయం**



కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం ఆత్మకూరు గ్రామంలో నిర్వహించనున్న శ్రీ మరకత ఆత్మలింగేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించి ఆహ్వాన కార్యక్రమం కొనసాగుతోంది.ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, సదాశివనగర్ మరియు గాంధారి మండల బారాస నాయకులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు.ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పాడిగేల రాజేశ్వరరావు, గాంధారి మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయినేని సత్యంరావు, గాంధారి మండల బారాస అధ్యక్షుడు శివాజీ రావులకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రాలు అందజేసి మహోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని కోరారు. గ్రామంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కన్న తండ్రిని గెంటేసిన కొడుకు



**ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల మే 03 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన మల్కపుల్ల సత్యనారాయణ (78) అనే వృద్ధ తండ్రిని కన్న కొడుకు గంగాధర్ కోడలు పుష్పలత లు శనివారం రాత్రి తిట్టి బలవంతంగా ఇంట్లోంచి గెంటివేశారు దీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి ఆదివారం ఉదయమే కొడుకు కోడలు ను సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయానికి హరి అశోక్ కుమార్ పిలిపించి తండ్రి భూములు ఇల్లు పట్టా చేయించుకొని పోషించక గెంటి వేసిన విషయంలో తీవ్రంగా మందలించారు వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ భూములు ఇల్లు తండ్రి పేరిట చేయిస్తామని 6 మాసాల జైలు శిక్ష వేయిస్తామని హెచ్చరించారు కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్లగొట్టమని పోషణ వైద్య ఖర్చులు పెట్టుతూ సంరక్షిస్తామని అసోసియేషన్ కు ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధుని వారి ఇంటికి తీసుకెళ్లారు ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం పిసి హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దళిత వాడల అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు నిరంతర కృషి: ఎరుకల ప్రవీణ్

### - మంథని నియోజకవర్గానికి రూ. 15 కోట్ల మంజూరుపై హర్షం



**మంథని, మే 03 వుదయం:**

మంథని నియోజకవర్గంలోని దళిత వాడలను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పనిచేస్తున్నారని ఎరుకల ప్రవీణ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 10 మండలాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి గాను CRR (SC Component) నిధుల నుండి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించడంపై ఆయన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల సంక్షేమానికి పెద్దపీటఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. పెద్దపల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్, పాలకుర్తి, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, మల్హర్ రావు, మరియు పలిమెల మండలాల్లో ఉన్న ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులు ఎంతో దోహదపడతాయని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఇంత భారీ మొత్తంలో నిధులు మంజూరు కావడం మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధిపై ఉన్న అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు.ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు ప్రతి పల్లెలోనూ దళిత వాడలు అభివృద్ధి చెందాలని, అక్కడ నివసించే ప్రజలకు మెరుగైన రవాణా, పారిశుధ్య సౌకర్యాలు అందాలనే ఆకాంక్షతో మంత్రి ఈ నిధులను కేటాయించారని తెలిపారు. ఈ నిధులతో దళిత వాడల రూపురేఖలు మారనున్నాయని, ఇందుకు సహకరించిన మంత్రి 10 మండలాల ప్రజలు, నాయకులు రుణపడి ఉంటారని ప్రవీణ్ పేర్కొన్నారు.మంత్రి సహకారంతో మంథని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఆయన ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**జగిత్యాల మే 03 (వుదయం ప్రతినిధి)**

సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన బింగి మానస రాజేందర్ పోతారం గ్రామ గణేష్ పల్లి కి చెందిన దండ్ల భూమక్క పోషయ్య బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన నరుమట్ల రజిత మహేష్ జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన షరీఫ్ అప్సా రాయికల్ మండలం రామాజి పెట్ కు చెందిన ధ్యానవేని భీమక్క ఎర్రయ్య మోత్కురి ప్రమీల లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల నియోజకర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 2400 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని నియోజకవర్గంలో అత్యధిక ఇండ్లు రేచపల్లి కి 106 మంజూరు కాగా బీర్పూర్ కు 104 ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు ప్రతి గ్రామానికి 30 నుండి 50 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని పేదల ఎన్నో ఎండ్ల సొంతింటి కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరడం ఆనందంగా ఉందన్నారు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక



పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా పేదల ఇంటి కోసం నిధులు సేకరణ కు కృషి చేస్తున్నారన్నారు రాబోయే రోజుల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు దామోదర్ రావు సర్పంచులు రాధ రాజు శ్రీనివాస్ హరీష్ సుషీన్ బెజ్జంకి మోహన్ ఎంపీడీవోలు సలీం చిరంజీవి భీమేష్ ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్ నాయకులు కోల శ్రీనివాస్ మల్లారెడ్డి మండల సర్పంచులు ఉప సర్పంచులు మండల గ్రామ నాయకులు వార్డు సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం



**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని ప్రతి ఒక్కరూ సొంత ఇంటి నిర్మాణం చేపట్టుకోవాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రం ద్వారా సామల అక్షయ రాజ్ కుమార్ దంపతులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టుకొని ఆదివారం ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ వేడుకలు చేపట్టారు ఇట్టి వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి స్థానిక సర్పంచ్ ధ్యాగ గంగాధర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని యజమానులకు నూతన వస్త్రాలను అందజేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని అందులో భాగంగా ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రం తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా చేపట్టుకోవాలని సూచించారు అలాగే ఇంకా ఎవరైనా ఇల్లు రానివారు అర్హులు ఉంటే త్వరలోనే వారికి కూడా అందజేస్తామని తెలిపారు జువ్వాడి నర్సింగరావు తోపాటు స్థానిక సర్పంచ్ ధ్యాగ గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు

# అరవింద్ నేటి నీ ఈ స్థాయి కాంగ్రెస్ పార్టీ బిక్ష

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ నేడు ఈ స్థాయిలో ఉన్నాడు అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష అని ఆయన తండ్రి ఆయన కుటుంబం అంతా కూడా కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి చెందారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు తెలిపారు ఆదివారం మెట్పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ వస్త్రాధారణ పై నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని అగర్భ శ్రీమంతుడు అయినా రాహుల్ గాంధీ సాధారణ జీవనం గడుపుతారని మరి ఒక చాయ్ వాలా గా చెప్పుకునే వ్యక్తి లక్షలు ఖరీదు చేసే వస్త్రాలు ధరించడం మాత్రం సరైనదా అని ప్రశ్నించారు మీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ వలనే అభివృద్ధి చెందిందని నేడు కాంగ్రెస్ పార్టీ నే విమర్శించే స్థాయికి దిగజారావన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో తెలంగాణ ఏర్పాటు గురించి తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని విమర్శించారని మొన్నటికి మొన్న మీ పార్టీ పార్లమెంటు సభ్యులు తేజశ్రీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది దేశ విభజనతో పోల్చారని పాకిస్తాన్ ఏర్పాటు లాంటిదని అన్నారని దీనిని ఇప్పటివరకు ఖండించలేదని కానీ రాహుల్ గాంధీ వేసుకున్న బట్టల గురించి విమర్శించడం నీవెంత దిగజారేవో సూచిస్తుంది అన్నారు రాష్ట్రానికి పనికి వచ్చే మాటలు మాట్లాడాలి నియోజకవర్గానికి ఇప్పటి వరకు చేసిన పనులు ఎంటో చెప్పాలని పార్లమెంటు సభ్యులుగా ఎంపీ లాడ్స్ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారని నిలదీశారు కోరుట్ల శాసనసభ నియోజకవర్గం నుంచి నీవు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో నీకు పని చేసిన కార్యకర్తలని పట్టించుకోలేదని



నీకు పని చేసిన కార్యకర్త మెట్పల్లి మండలం వేంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మరణిస్తే నేటి వరకు కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ అధ్యక్షునిగా పని చేసిన నాయకుడు మృతి చెందిన ఆ కుటుంబాన్ని నేటి వరకు కూడా పరామర్శించని ఏకైక పార్లమెంటు సభ్యునివి అరవింద్ ఒక్కడేనని అన్నారు మీది సంస్కారం అనిపించుకుంటుందా వీటన్నింటిని వదిలిపెట్టి రాహుల్ గాంధీ వస్త్రధారణ విషయంలో విమర్శించడం తగదని మరోసారి ఇలాంటి విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు జువ్వాడి కృష్ణారావు తో పాటు కురుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్ మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అందులో భాగంగా కోరుట్ల పట్టణ ముక్కాస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి మనవడి వివాహ వ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం మెట్పల్లి పట్టణ వి ఎం ఆర్ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఆత్మనగర్ గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు మెట్పల్లి పట్టణ విద్యుత్ రెడ్డి గార్డెన్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు లోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో ఇబ్రహీంపట్నం మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ కూతురి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఇట్టి వివాహ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు తోపాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు సర్పంచులు మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని

**జన్నారం,మే 3(వుదయం విలేఖరి)**



శనివారం హైదరాబాద్లో జరిగిన కరాటే పోటీల్లో జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎండి.అస్మా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందని కళాశాల ప్రిన్సిపాల్ విజిత్ కుమార్ తెలిపారు.ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూప్ చదువుతున్న అస్మా,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందుకుంది. కళాశాలకు, జన్నారం ప్రాంతానికి అస్మా మంచి పేరు తీసుకొచ్చిందని అయన హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఎం.విజిత్ కుమార్, బాబురావు, సాయికుమార్, రవీందర్, నాగేశ్వర, మోహన్, దేవేందర్, శశికళ, స్వరూప, కరుణాకర్, కుమారస్వామి, శివరాం విద్యార్థినిని అభినందించారు.

## అడవి పందుల దాడిలో వరి పంట ద్వాంసం

**జన్నారం,మే 3(వుదయం విలేఖరి)**



జన్నారం మండలం తపాలాపూర్ గ్రామ సమీపంలో శనివారం రాత్రి అడవి పందులు బీభత్సం సృష్టించాయి. రైతు జెల్ల భీమయ్యకు చెందిన వరి పంటను పూర్తిగా ధ్వంసం చేశాయి.చేతికొచ్చిన వరి పంటను అడవి పందుల గుంపు దాడి చేసి సుమారు రెండు ఎకరాల వరకు పనికిరాకుండా చేసిందని బాధిత రైతు జెల్ల భీమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఒక్కరాత్రిలో నాశనమైందని వాపోయారు.ఈ ఘటనపై అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి, పంట నష్టాన్ని అంచనా వేసి తగిన నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో అడవి పందుల బెడద ఉందని, అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు.


## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జన్నారం, మే 3 (వుదయం విలేఖరి)**

నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో, జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు జన్నారం మండలం కొత్తూరుపల్లె గ్రామంలో నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు.దేవునిగూడ సర్పంచ్ రామటెంకి రాజేష్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఇప్పటివరకు ఈ గ్రామంలో కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారని తెలిపారు.రైతులంతా కలిసి 'సదాశివ రైతు మ్యాక్స్' పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకొని, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సహకారంతో మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇక నుంచి ఈ ప్రాంత రైతులు పండించిన ధాన్యాన్ని ఈ కేంద్రం ద్వారానే కొనుగోలు చేస్తారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మోహన్ రెడ్డి, దేవునిగూడ ఉపసర్పంచ్ కల్లెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంబడి చంద్రమౌళి, వార్డు మెంబర్ ఎంబడి పోశన్న, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి




**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

కథలాపూర్ మండలం దుంపేట గ్రామ సర్పంచ్ మల్యాల రమేష్ తండ్రి మల్యాల రాములు తాండ్రియాల గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాచమడుగు గంగారావు తల్లి రాచమడుగు లక్ష్మీ లు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఈ పరామర్శ లో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు కథలాపూర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గండ్ర కిరణ్ రావు మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ కాసారపు జలంధర్ బాల్క సంజీవ్ పాలేపు రాజేష్ గడ్డం ప్రతాప్ రెడ్డి తెడ్డు ప్రశాంత్ మంచాల మహేష్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి శ్యామ్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇండ్లు లేకుండా ఉండకూడదని నివసించడానికి సొంత ఇల్లు లేని వారందరికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రాజారెడ్డి రాజేందర్ బక్కూరి చింతామణి ఆరేళ్ల రాజన్న గౌడ్ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూస రాజేశ్వర్ బెజ్జరాపు శ్రీనివాస్ గడ్డం లింగారెడ్డి పాల్గొన్నారు

# ఆదర్శప్రాయం అంబేద్కర్ సంస్మరణ

**ధర్మపురిలో నివాళుల ర్పించిన**
**మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి**
**ప్రతి ఆదివారం సంస్మరణ కార్యక్రమం**
**పారపెల్లి రాజమల్లయ్య**




**ధర్మపురి,మే03 (వుదయం ప్రతినిధి):** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయడమే లక్ష్యంగా ధర్మపురి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ స్మరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అరికిల్ల సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కు లు కల్పించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాడారని కొనియా డారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందించిన మహనీ యుడని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయి గా నిలిచిపోతుందన్నారు.దళిత సంఘాల రాష్ట్ర కార్యదర్శి,అంబే ద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు పారపెల్లి రాజమల్లయ్య మాట్లా డుతూ బహుజనులు విభేదాలు వీడి ఐక్యంగా ముందుకు సాగాల ని పిలుపునిచ్చారు. ఇక నుంచి ప్రతి ఆదివారం ఉదయం 9 గంట లకు అంబేద్కర్ స్మరణ కార్యక్ర మాన్ని నిర్వహిస్తామని, దళిత బహుజనులు పెద్ద ఎత్తున పాల్గొ ని విజయవంతం చేయాలని కోరారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాల న్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ తరాల కార్తీక్, మాజీ మండల అధ్యక్షుడు ములుగురి రమేష్,ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు చెందోలి శ్రీనివాస్, నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం రవీందర్,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకుడు దుర్గం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష






**- కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ మే 3(వుద యం ప్రతినిధి)**

వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ పరీక్ష (నీట్) ఆదివారం కరీంనగర్ లో ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ లోని మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ఆర్ కళాశాల, కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణ తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా కరీంనగర్లో నిర్వహించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లతో వసతులు అభ్యర్థుల హాజరు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్లో ఏడు కేంద్రాల్లో పరీక్షలు జరిగాయని, మొత్తం 2928 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారనీ. అందులో 2865 మంది హాజరు కాగా 63 మంది గైర్హాజరయ్యారనీ తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాలలో 725 మంది అభ్యర్థులు, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీలో 704 మంది కేంద్రీయ విద్యాలయంలో 376 మంది, మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో 305, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో 283 మంది, టీజీఎస్ డబ్ల్యు ఆర్ చింతకుంట బాలికల కళాశాలలో 239 మంది, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో 233 మంది, అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు. అభ్యర్థులను సునిశిత పరిశీలన తర్వాతనే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పోలీసులు పకడ్బందీగా తనిఖీలు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్ష జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మొత్తం అభ్యర్థుల్లో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు హాజరై పరీక్ష రాశారనీ. హాజరు శాతం సంతృప్తికరంగా నమోదయిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నియమించిన నోడల్ తహసీల్దార్లు పరీక్ష నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారనీ తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖ, ట్రాఫిక్, పోలీసు, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్ష సజావుగా జరిగేలా సహకరించారనీ కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు 100 శాతం పూర్తైందన్నారు. భౌతిక హాజరు బయోమెట్రిక్ హాజరు వివరాలు పూర్తిగా సరిపోలాయనీ, మొత్తం ప్రక్రియను ఎన్టీఏ బృందంతో సమన్వయం చేస్తూ జిల్లా యంత్రాంగం పర్యవేక్షణలో పరీక్ష విజయవంతంగా పూర్తయ్యిందనీ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రత వంటి అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పరీక్ష ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# జీఎస్టీ వసూళ్లలో రెండవ స్థానంలో తెలంగాణ

**తెలంగాణ రాష్టానికి నిధుల మంజూరులో కేంద్రం చిన్నచూపు**
**కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం**
**గ్రామ పంచాయతీ ల నిర్మాణంతో ప్రజలకు పరిపాలన సౌలభ్యం**
**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం**
**కన్నాపూర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ**
**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



**జగిత్యాల మే 03 (వుదయం ప్రతినిధి)** జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు లక్ష్మణ్ కు మేడే వేడుకలలో ఉత్తమ కార్మికునిగా ప్రశంసా పత్రం రాగా సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉందని తెలంగాణ రాష్టానికి రావలసిన నిధుల మంజూరులో కేంద్రం చిన్నచూపు చూస్తోందని కేంద్ర రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు గ్రామ పంచాయతీ ల నిర్మాణంతో ప్రజలకు పరిపాలన సౌలభ్యం గా మారుతుందని గ్రామ పంచాయతీ లు గ్రామాలకు సచివాలయాలు అని అన్నారు ఎఫ్ సి ఐ ధాన్యం తరలించడంలో జాప్యం కారణంగా నేడు రైతులకు కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు రైస్ మిల్లుల గోదాం ల నుండి వరి ధాన్యం తరలించే విధంగా కేంద్రం చర్యలు చేపట్టాలని కోరారు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు కన్నాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం భూమిపూజ చేయడం జరిగిందని త్వరలోనే గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామన్నారు కన్నాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం స్థలం గుర్తింపునకు చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొలుగురి దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి సర్పంచ్ పొట్టవతిని సతీష్ ఉప సర్పంచ్ ప్రశాంత్ సీనియర్ నాయకులు బాల ముకుందం మండల సర్పంచుల ఫోరమ్ కట్ట రాజేందర్ డి ఈ మిలింద్ తహసిల్దార్ హకీమ్ ఎంపీ ఓ రవి బాబు ఏ ఈ రాజమల్లయ్య ఆర్ ఐ భూమయ్య మాజీ సర్పంచ్ బొడ్డు దామోదర్ శేఖర్ రావు నాగిరెడ్డి గంగారెడ్డి మాజీ ఎంపిటిసి భూమారెడ్డి ఉప సర్పంచ్ ముద్దం మల్లేశం నాయకులు మీస వేణు శివ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ రోడ్డెక్కిన రైతులు

**మంథని - కాటారం రహదారిపై ధర్నా**
**నాయకుల వర్గ పోరుతో రైతుల పాట్లు..**
**20 రోజులుగా కేంద్రంలోనే ధాన్యం నిలువలు**
**పోలీసుల హామీతో విరమించిన అన్నదాతలు**



**మంథని , మే 03( వుదయం ప్రతినిధి)** మంథని మండలంలోని అడవిసోమన్ పల్లి గ్రామ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మంథని కాటారం ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. పండించిన పంటను అమ్ముకోవడానికి 20 రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం మరియు స్థానిక రాజకీయ నాయకుల వర్గ పోరు కారణంగా కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో రైతులు విసుగు చెంది రోడ్డుపై బైఠాయించారు.

**రాజకీయ వర్గ పోరు శాపంగా మారింది**

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 15 రోజుల క్రితమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ, అడవిసోమన్ పల్లిలో మాత్రం స్థానిక అధికార పార్టీ నాయకుల మధ్య నెలకొన్న వర్గ పోరు వల్ల కేంద్రం ప్రారంభం కాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంలో తాత్సారం చేస్తున్నారని, దీనివల్ల కష్టపడి పండించిన పంట కేంద్రంలోనే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పాడవుతోందని వేదన వ్యక్తం చేశారు.

**వడగండ్ల వాన భయం.. ఆగని పడిగాపులు**

గత 20 రోజులుగా ధాన్యం కుప్పల వద్దే కాపలా ఉంటున్నామని, ఎప్పుడు వాతావరణం మారి వర్షం కురుస్తుందోనని భయం భయంగా గడుపుతున్నామని రైతులు తెలిపారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతోనే చివరి ప్రయత్నంగా ధర్నాకు దిగాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. రైతుల ధర్నాతో రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

**పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన ఉద్రిక్తత**

పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. సోమవారం ఉదయం నాటికి కొనుగోలు కేంద్రం ప్రారంభించి, ధాన్యం తూకం వేసేలా చూస్తామని ఉన్నతాధికారుల నుండి హామీ ఇప్పించడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. సోమవారం తూకం ప్రారంభం కాకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# వర్షా కాలానికి ముందస్తు చర్యలు చేపట్టాలి

**- ప్రాజెక్టు సందర్శనలో జీఆర్ఎంబీ చైర్మన్ దోర్జే గ్యాంబా సూచనలు**





**నిజాంసాగర్ మే 3 (వుదయం ప్రతినిధి):** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) చైర్మన్ పి. దోర్జే గ్యాంబా అన్నారు. ఆదివారం ఆయన నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ సామర్థ్యంపై పూర్తి వివరాలను సేకరించారు. అలాగే ప్రాజెక్టుకు వస్తున్న ఇన్‌ఫ్లోలు, ప్రాజెక్టు ద్వారా విడుదల అవుతున్న అవుట్‌ఫ్లోలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రాజెక్టు స్పిల్‌వే గేట్లను పరిశీలించి, వాటి నిర్వహణ స్థితిగతులను సమీక్షించారు. అలాగే ప్రాజెక్టు ప్రధాన కాలువను సందర్శించి, నీటి విడుదల విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి. ప్రాజెక్టులో నీటి నిల్వలు, విడుదలలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలి. వరదల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ప్రణాళికతో పని చేయాలి. స్పిల్‌వే గేట్లు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేసేలా నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలి అని సూచించారు. అలాగే, ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల పారదర్శకంగా, సమర్థవంతంగా జరగాలి. రైతులకు అవసరమైన నీరు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఈ బాన్సువాడ దక్షిణమూర్తి, ఈఈ జీఆర్ఎంబీ వేణు, ఈఈ సోలమన్, ఏఈఈలు సాకేత్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక



**కాగజ్‌నగర్, (వుదయం ప్రతినిధి )** స్థానిక అంబేద్కర్ భవనంలో ఆదివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల భారీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని తీర్మానించారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**నూతన కార్యవర్గ వివరాలు:**

జిల్లా అధ్యక్షుడు: చెంద్యాల రాంచందర్ (మున్సిపాలిటీ)
జిల్లా ప్రధాన కార్యదర్శి: పోలోజు సంతోష్‌కుమార్ (మైనారిటీ శాఖ)
జిల్లా ఉపాధ్యక్షులు: ఎం. డి అంకొస్, ఎం. సత్యనారాయణ, మార్కండేయ
జిల్లా కోశాధికారులు: సాగాల రవి, జెడ్. సుఖ్‌దేవ్
ప్రచార కార్యదర్శులు గా బొడ్డు సాగర్, రేగుల నవీన్
ఉప ప్రధాన కార్యదర్శులు: ఇప్పలపల్లి చక్రధర్, పి. నవీన్ కుమార్, బి. శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు చెంద్యాల రామచందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఈ సంఘం పనిచేస్తుందని తెలిపారు. పెండింగ్ వేతనాలు ఉద్యోగ భద్రత వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి కార్యచరణను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు



**మెట్ పల్లి మే 03 (వుదయం ప్రతినిధి)** మెట్పల్లి పట్టణ ఇందిరానగర్ కు చెందిన గుజ్జుల అన్నపూర్ణ కు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని ఆదివారం గృహప్రవేశం చేపట్టగా ఇట్టి గృహప్రవేశ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ లతో కలిసి పాల్గొని రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి నూతన వస్త్రాలను అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్య తరగతి ప్రజల కల సహకారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో బిఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడి పెద్దపెద్ద భవంతులు కట్టుకున్నారు తప్ప పేద ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించలేదన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో ప్రతి పేదవారి కి సొంత ఇంటి కల నెరవేర్చాలని సంకల్పంతో రాష్ట్రంలో ప్రతి మహిళకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద మధ్య తరగతి ప్రజల కోసం అను నిత్యం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ యజమానులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





**వేములవాడ, వుదయం ప్రతినిధి:** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని ఆర్మూరు శాసనసభ్యులు శ్రీ పైడి రాకేష్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి ఆశీర్వచనాలు అనంతరం ఆలయం మరియు తీర్థప్రసాదాలు, అందజేశారు. ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ గారు స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## నీట్ పరీక్షలో గందరగోళం.. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన

**ఎంఎల్ డి కళాశాల కేంద్రంలో అవ్యవస్థలు.. సూచనలు లేక అయోమయం**



**గద్వాల మే 03: (వుదయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష సందర్భంగా ఎంఎల్ డి కళాశాల పరీక్షా కేంద్రంలో అవ్యవస్థలు చోటుచేసుకున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపించారు. పరీక్ష నిర్వహణపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గత మూడు రోజులుగా పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించినప్పటికీ కేంద్రంలో అధికారులు సరైన మార్గదర్శకాలు పాటించలేదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు సూచనలు, సలహాలు అందించేందుకు మైక్ సెట్ ఏర్పాటు చేయకపోవడంతో అధికారులు వ్యక్తిగతం గా చెప్పిన సూచనలు స్పష్టంగా వినిపించలేదని, దీనివల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యారని తల్లిదండ్రులు వాపోయా రు.పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థుల వెంట వచ్చిన తల్లిదండ్రులు నిలబడేందుకు కేంద్రం వద్ద నీడ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందే జిల్లా కలెక్టర్ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ఇక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో గేటు ప్రవేశద్వారం వద్ద నుంచే తల్లిదండ్రులను వెనక్కి పంపించారని, పరీక్ష నిర్వహణను అత్యంత కఠినంగా చేపట్టారని పలువురు అభిప్రాయపడ్డారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ శిక్షణ కేంద్ర ప్రారంభం

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి**



**వెల్దండ మే 3 (వు దయం )**


మండల కేంద్రంలోని ప్రభుత్వం బాలికల పాఠశాల లోఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ తరగతులను ఆదివారంఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరంసుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి అవకాశాలే కీలకమని అన్నారు,అవకాశాల కొరత వల్ల ఎన్నో వారి లక్ష్యాలు మధ్యలోనే ఆగిపోతున్నాయని,డబ్బు లేక చదువు ఆగకూడదు,కోచింగ్ లేక ఎంచుకున్న లక్ష్యాలకు దూరం కాకూడదు అనే సంకల్పంతోనే ఈ ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు,ఈ కేంద్రంలో విద్యార్థులకు సబ్జెక్ట్ బోధనతో పాటు స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్, పరీక్షల ప్రిపరేషన్అందిస్తామని చెప్పారు,పోలీస్ ఉద్యోగం సాధించాలంటే క్రమశిక్షణ, శ్రమ, నిబద్ధత అత్యవసరమని సూచించారు,"మీ విజయం మీ కుటుంబానికి గర్వకారణం కావాలి,మీ సాధన మీలాంటి ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలవాలి అని సూచించారు,□ అనంతరం అతిథులు మాట్లాడుతూ...ఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రాలు గ్రామీణ యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని,ప్రత్యేకంగా పేద కుటుంబాల విద్యార్థులకు ఇది ఒక గొప్ప అవకాశం అని,పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా ఆర్థిక ఇబ్బందులను గుర్తించి,మారుమూల గ్రామీణ ప్రాంత యువతకు తమకు దగ్గరగా అందుబాటులోకి సుంకిరెడ్డి గారు తెచ్చిన ఉచిత పోలీస్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని,అందరికి ఆదర్శంగా నిలవాలని సూచిస్తూ,గ్రామాలు తండాలో స్థితిగతులను అర్థంచేసుకుని శిక్షణ శిక్షణ తరగతుల సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తున్న సుంకిరెడ్డి గారికి ప్రత్యేక □

## జహీరాబాద్ లో కిడ్నీ సెంటర్ బ్రాంచ్ ప్రారంభోత్సవం



జహీరాబాద్ మే 3 (వుదయం ప్రతినిధి ) జహీరాబాద్ పట్టణం లోని బసవనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బీదర్ కిడ్నీ సెంటర్ జహీరాబాద్ బ్రాంచ్‌ను ఆ సంస్థ యాజమాన్యం ప్రారంభించారు ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ ప్రారంభోత్సవలో పాల్గొన్నారు ఈ సందర్భంగా తన్వీర్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన నెఫ్రాలజీ మరియు యూరాలజీ వైద్య సేవలు ఒకేచోట అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు. కిడ్నీ సంబంధిత వ్యాధులపై అవగాహన పెంపొందించడం చాలా అవసరమని, ఇలాంటి ఆరోగ్య కేంద్రాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన ఉచిత మెగా కిడ్నీ స్క్రీనింగ్ క్యాంప్ ఉచిత ల్యాబ్ పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహమ్మద్ తన్వీర్ సూచించారు.ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు

## జనాభా లెక్కల స్వీయ గణనకు ప్రజలు ముందుకు రావాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి, మే 3: వుదయం.జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) విధానాన్ని జిల్లాలోని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. ఈ విధానం ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను తామే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు.మే 10 వరకు ఈ స్వీయ గణన ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇలా స్వయంగా వివరాలు నమోదు చేయడం వల్ల సమయం ఆదా కావడంతో పాటు, సమాచార ఖచ్చితత్వం కూడా పెరుగుతుందని ఆయన తెలిపారు.స్వీయ గణన విధానంముందుగా https://se.census.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి.సెల్ఫ్ ఎన్యుమరేషన్ (HLO) లాగిన్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసి, క్యాప్చా నమోదు చేసి "వెరిఫై అండ్ ప్రొసీడ్ "పై క్లిక్ చేయాలి.తదుపరి వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలి.ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలి.మొబైల్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేసి "వెరిఫై అండ్ ప్రొసీడింగ్స్ " పై క్లిక్ చేయాలి.అనంతరం భాషను ఎంపిక చేసుకుని, జిల్లా, గ్రామం/పట్టణం, పిన్ కోడ్ వివరాలను నమోదు చేయాలి. మొబైల్‌లో లొకేషన్ ఆన్ చేసి, ఇంటి స్థానాన్ని రెడ్ మార్క్‌తో గుర్తించాలి.ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా పరిశీలించి సబ్మిట్ చేయాలి.సబ్మిట్ చేసిన తర్వాత "H" అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి లభిస్తుంది. దానిని స్క్రీన్‌షాట్ తీసుకోవడం లేదా నోట్ చేసుకుని భద్రపరచుకోవాలని కలెక్టర్ సూచించారు.మే 11 తర్వాత గణనాధికారి ఇంటికి వచ్చినప్పుడు ఈ SE ID చూపిస్తే, వారు ధృవీకరణ పూర్తి చేస్తారని తెలిపారు.జిల్లాలోని ప్రతి కుటుంబం ఈ సదవకాశాన్ని వినియోగించుకుని తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని, ప్రభుత్వ కార్యక్రమానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విజ్ఞప్తి చేశారు. "మన బాధ్యతగా మన సమాచారాన్ని మనమే నమోదు చేసి సమయాన్ని ఆదా చేసుకుందాం" అని ఆయన పిలుపునిచ్చారు.

## శాస్త్రోక్తంగా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో అక్షరాభ్యాసాలు, చిన్నారులకు అన్నప్రసాలు...

**ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్.**



**నాగర్ కర్నూల్ మే 03 (వుదయం ప్రతినిధి )**

జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఆదివారం నాడు దేవతా నక్షత్రం అనురాధ నక్షత్రం ఉండటంతో శుభ కార్యాలయంలో భాగంగా

నాగర్ కర్నూల్,వనపర్తి జిల్లాల నుండి వచ్చిన శాస్త్రోక్తంగా 4కి అక్షరాభ్యాసాలు,ఇద్దరికి చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్ తెలిపారు.అనంతరం ఆలయంలో భక్తులు అమ్మవారికి సామూహిక అర్చనలు,కుంకుమార్చన నిర్వహించారు.

ఈ సరస్వతి దేవాలయంలో ప్రతిరోజు అక్షరాభ్యాసాలు 3 సంవత్సరాల లేదా 5 సంవత్సరాల నుండి చిన్నారులకు చేయనున్నట్లు తెలిపారు.

ప్రతిరోజ అన్నప్రాస కార్యక్రమాన్ని 5 నెలలు పూర్తిగా నిండి 6వ రోజు పడిన వారికి అన్న ప్రాస కార్యక్రమం వేద మంత్రోచరణనల మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అమ్మవారిని దర్శించిన భక్తులందరికీ ఆలయ ఆవరణలో ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉందని తెలిపారు.అనంతరం భక్తులందరికీ వేద ఆశీర్వచనం తీర్థప్రదల పంపిణీ చేశారు. పూజా వివరాలకు 9441303182 లో సంప్రదించలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం,నరహరి బాలస్వామి,శివకుమార్ నవీన్,భార్గవి,భక్తులు, మహిళలుతదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ చౌరస్తాలో ప్రతి సోమవారం ప్రజావాణి



**అలంపూర్ మే 03: (వుదయం ప్రతినిధి)**

ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో అలంపూర్ చౌరస్తాలో ప్రతి సోమవారం ఆర్డీఓ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మే 4 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుం దని వెల్లడించారు. అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి నిర్వహించనున్నారు. వివిధ శాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులు హాజరై ప్రజల వినతులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. కార్యక్ర మం పర్యవేక్షణ బాధ్య వేణుగోపాల్ రెడ్డి, ఉండవెల్లి డిప్యూటీ తహసీల్దార్ జి. వెంకట రమణలకు అప్పగించినట్లు తెలిపారు. ప్రజల ఫిర్యాదులను సిజిజి ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి అంగీకార పత్రాలు అందజేయడం, సంబంధిత శాఖలకు పంపించడం వంటి ప్రక్రియలను వీరు పర్యవేక్షించనున్నారు. కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్నెట్, స్టేషనరీతో పాటు ప్రజలకు నీడ, కూర్చునే సౌకర్యం, తాగునీరు వంటి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై చర్యల నివేదికలు, మధ్యంతర సమాధా నాలు, తుది నివేదికలను గరిష్టంగా 30 రోజుల్లోపు పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నీట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన రెవిన్యూ అదనపు కలెక్టర్



**మహబూబ్ నగర్ మే03 (వుదయం ప్రతినిధి )**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పాలమూరు యూనివర్శిటీ లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాలను, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ తో కలిసిఆదివారం తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ సదుపాయాలు,భద్రతా ఏర్పాట్లు పరిశీలించి సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల ప్రవేశ సమయంలో కట్టుదిట్టమైన భద్రత చర్యల మధ్య పరీక్షా ప్రశాంతంగా ముగిసింది బయో మెట్రిక్ హాజరు నమోదు నిర్వహించడం,అడ్మిట్ కార్డ్ ధృవీకరణ,ఫోటో ఐ.డి.కార్డ్ తనిఖీ,అభ్యర్థులను తనిఖీ చేసి నిషేధిత వస్తువులు పరీక్షా కేంద్రంలోకి తీసుకు రాకుండా చర్యలు తీసుకున్నారుప్రతి పరీక్ష కేంద్రంలోసి.సి. కెమెరా,పర్యవేక్షణ ,భద్రతా ఏర్పాట్లనుగావించారు.విద్యార్థులకు త్రాగు నీరు,వైద్య సదుపాయం మెడికల్ క్యాంప్,నిరంతర విద్యుత్ సరఫరా కు అన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## నేటి నుండి మే 9 వరకు రైతు వారోత్సవాలు జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ మే03(వుదయం ప్రతినిధి)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుండి (మే 4 వ తేదీ) నుండి మే 9 వరకు రైతు వారోత్సవం నిర్వహించి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు.రైతు వారోత్సవంలో భాగంగా మొదటి రోజు నేడు( మే 4 వ తేదీ)నేల ఆరోగ్య పరిరక్షణ, సమతల ఎరువుల యాజమాన్యం ప్రకృతి వ్యవసాయం, మే 5 నఉద్యాన పంటల సాగు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల ప్రత్యామ్నాయ పంటల సాగు, మే 6 నబ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక వంట రుణాలు సహకార సంఘాు ఎఫ్.పి.ఓ ల ద్వారా రైతులకు సేవలు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, మే 7 న వ్యవసాయ క్షేత్రాలు, సౌర విద్యుత్ కేంద్రాలు పి.ఎం. కుసుమ్వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్స్ ,మే 8 న పశుసంవర్ధక శాఖ,పాడి పరిశ్రమ పశుజాతి అభివృద్ధి, దూడల ప్రదర్శన, గడ్డి విత్తనాలు వేసవిలో పశు సంరక్షణ,మత్య శాఖ ద్వారా చెరువులలో కలుపు మొక్కల నివారణ, వ్యాధుల నియంత్రణ,అధికోత్పత్తికి చర్యలు ,నీటిపారుదల శాఖ ద్వారా సమర్థ నీటి విడుదల కొరకై గేట్ల నిర్వహణ, ఎతిపోతల పథకాల మరమ్మత్తులు, కాలువలలో కంపచెట్లు గుర్రపు డెక్క తొలగింపు,మే 9 ననీటిపారుదల శాఖ ద్వారా చెరువులలో కంపచెట్లు, గుర్రపు డెక్క తొలగింపు, సమతుల్య నీటి వినియోగం, కార్యాలయాల పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.షెడ్యూల్ వారీగా ప్రతి రోజు ప్రజలు,ప్రజా ప్రతినిధులు,రైతులను భాగస్వామ్యులను చేస్తూ వ్యవసాయ శాఖ,ఉద్యాన శాఖ,మత్స్య శాఖ, నీటి పారుదల శాఖ,పశు సంవర్ధక శాఖ,సహకార శాఖలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఐదేళ్లుగా.. గ్రామానికి బస్సు సౌకర్యం కరువు!




**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**

నిజాంపేట మండలంలోనే అభివృద్ధిలో.. ముందున్న ఈ గ్రామానికి బస్సు సౌకర్యం కరువైంది. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామాన్ని ప్రత్యేక గ్రామంగా ఎంచుకొని ప్రభుత్వ కార్యక్రమాలు ఈ గ్రామం నుండే కొనసాగుతున్నాయి. అయినప్పటికీ గ్రామానికి గత ఐదు సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ద్విచక్ర వాహనాలు, ఆటోలు శరణ్యమవుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులకు గ్రామస్తులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా, ఎలాంటి స్పందన లేదని వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## మట్ట వెంకటయ్య గౌడ్ ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



**వెల్దండ మే 3 (వు దయం)**

హైదరాబాదులో ఆదివారం జరిగిన అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ కుమారుడి వివాహ వేడుకల్లో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు పాల్గొనసమయంలో వెల్దండ గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ నీ చూసి బాగున్నావా వెంకటయ్య అని ఆప్యాయంగా పలకరించి భుజం తట్టి అభినందించారు

## జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపిన రతంగ్ పాండు రెడ్డి



**నారాయణపేట టౌన్ మే03 (వుదయం ప్రతినిధి)**

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మార్పుకు,ప్రజా చైతన్యానికి దోహదం చేసేవి పత్రికలేనని అన్నారు. సమాజంలోని సంబండా వర్గాల సమస్యలను ఆకర్షించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న విలేకరులకు జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.








## జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ

**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే లక్ష్మీనారాయణ ఆదివారం మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

## బాధిత కుటుంబానికి చెక్కు పంపిణి

**మంథని, వుదయం:**



తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటివ్ యూనియన్ ప్రెసిడెంట్ పర్షవేణి కుమార్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ చేశారు. మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన దేవేందర్ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను టి ఎస్ ఎస్ ఆర్ యు సభ్యులు పరమార్శించారు. దేవేందర్ కు యూనియన్ లో సభ్యత్వం ఉండడం చేత మృతుడికి వచ్చినటువంటి చెక్కును మృతుడి తండ్రి గట్టయ్యకు సభ్యులు అందజేశారు. టీఎంఎస్ ఆర్ యు సభ్యులు దేవేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎంఎస్ ఆర్ యు సభ్యులు సంతోష్, లక్ష్మణ్, ఎల్విక్ ఫార్మా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావును మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్



**మెట్ పల్లి మే 03 (వుదయం విలేఖరి)**

మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ గౌడ్ ఆదివారం జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువాడి భవన్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

## వార సంతాలో అంబలి పంపిణీ.

**బెజ్జూర్ ( వుదయం ప్రతినిధి )**




కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండల కేంద్రంలో ఆదివారం వారసంతా లో సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ చేశారు. వారసంతాకు వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజల దాహర్తిని తీర్చేందుకు ఉపశమనం కలిగించేందుకు అంబలి పంపిణీ చేయడం జరిగిందన్నారు. వార్డు సభ్యులు రమేష్ ,రాజన్న ,నాయకులు అమీరుద్దీన్, సతీష్ ,నరేందర్ గౌడ్ ,మల్లేష్ ,జహీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానాలు అందజేత

**నాగిరెడ్డిపేట్,వుదయం**



కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం ఆత్మకూరు గ్రామంలో నిర్వహించనున్న శ్రీ మరకత ఆత్మలింగేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించి ఆహ్వాన కార్యక్రమం కొనసాగుతోంది.ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, సదాశివనగర్ మరియు గాంధారి మండల బారాస నాయకులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు.ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పాడిగేల రాజేశ్వరరావు, గాంధారి మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయినేని సత్యంరావు, గాంధారి మండల బారాస అధ్యక్షుడు శివాజీ రావులకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రాలు అందజేసి మహోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని కోరారు. గ్రామంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కన్న తండ్రిని గెంటేసిన కొడుకు



**ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల మే 03 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన మల్కపుల్ల సత్యనారాయణ (78) అనే వృద్ధ తండ్రిని కన్న కొడుకు గంగాధర్ కోడలు పుష్పలత లు శనివారం రాత్రి తిట్టి బలవంతంగా ఇంట్లోంచి గెంటివేశారు ధీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి ఆదివారం ఉదయమే కొడుకు కోడలు ను సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయానికి హరి అశోక్ కుమార్ పిలిపించి తండ్రి భూములు ఇల్లు పట్టా చేయించుకొని పోషించక గెంటి వేసిన విషయంలో తీవ్రంగా మందలించారు వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ భూములు ఇల్లు తండ్రి పేరిట చేయిస్తామని 6 మాసాల జైలు శిక్ష వేయిస్తామని హెచ్చరించారు కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్లగొట్టమని పోషణ వైద్య ఖర్చులు పెట్టుతూ సంరక్షిస్తామని అసోసియేషన్ కు ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధుని వారి ఇంటికి తీసుకెళ్లారు ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం పిసి హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దళిత వాడల అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు నిరంతర కృషి: ఎరుకల ప్రవీణ్

### - మంథని నియోజకవర్గానికి రూ. 15 కోట్ల మంజూరుపై హర్షం



**మంథని, మే 03 వుదయం:**

మంథని నియోజకవర్గంలోని దళిత వాడలను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పనిచేస్తున్నారని ఎరుకల ప్రవీణ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 10 మండలాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి గాను CRR (SC Component) నిధుల నుండి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించడంపై ఆయన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల సంక్షేమానికి పెద్దపీటఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. పెద్దపల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్, పాలకుర్తి, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, మల్హర్ రావు, మరియు పలిమెల మండలాల్లో ఉన్న ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులు ఎంతో దోహదపడతాయని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఇంత భారీ మొత్తంలో నిధులు మంజూరు కావడం మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధిపై ఉన్న అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు.ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు ప్రతి పల్లెలోనూ దళిత వాడలు అభివృద్ధి చెందాలని, అక్కడ నివసించే ప్రజలకు మెరుగైన రవాణా, పారిశుధ్య సౌకర్యాలు అందాలనే ఆకాంక్షతో మంత్రి ఈ నిధులను కేటాయించారని తెలిపారు. ఈ నిధులతో దళిత వాడల రూపురేఖలు మారనున్నాయని, ఇందుకు సహకరించిన మంత్రి 10 మండలాల ప్రజలు, నాయకులు రుణపడి ఉంటారని ప్రవీణ్ పేర్కొన్నారు.మంత్రి సహకారంతో మంథని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఆయన ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**జగిత్యాల మే 03 (వుదయం ప్రతినిధి)**

సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన బింగీ మానస రాజేందర్ పోతారం గ్రామ గణేష్ పల్లి కి చెందిన దండ్ల భూమక్క పోషయ్య బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన నరుమట్ల రజిత మహేష్ జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన షరీఫ్ అప్సా రాయికల్ మండలం రామాజి పెట్ కు చెందిన ధ్యానవేని భీమక్క ఎర్రయ్య మోత్కురి ప్రమీల లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల నియోజకర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 2400 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని నియోజకవర్గంలో అత్యధిక ఇండ్లు రేచపల్లి కి 106 మంజూరు కాగా బీర్పూర్ కు 104 ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు ప్రతి గ్రామానికి 30 నుండి 50 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని పేదల ఎన్నో ఎండ్ల సొంతింటి కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరడం ఆనందంగా ఉందన్నారు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక



పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా పేదల ఇంటి కోసం నిధులు సేకరణ కు కృషి చేస్తున్నారన్నారు రాబోయే రోజుల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు దామోదర్ రావు సర్పంచులు రాధ రాజు శ్రీనివాస్ హరీష్ సుష్మిన్ బెజ్జంకి మోహన్ ఎంపీడీవోలు సలీం చిరంజీవి భీమేష్ ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్ నాయకులు కోల శ్రీనివాస్ మల్లారెడ్డి మండల సర్పంచులు ఉప సర్పంచులు మండల గ్రామ నాయకులు వార్డు సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం



**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని ప్రతి ఒక్కరూ సొంత ఇంటి నిర్మాణం చేపట్టుకోవాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రం ద్వారా సామల అక్షయ రాజ్ కుమార్ దంపతులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టుకొని ఆదివారం ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ వేడుకలు చేపట్టారు ఇట్టి వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి స్థానిక సర్పంచ్ ధ్యాగ గంగాధర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని యజమానులకు నూతన వస్త్రాలను అందజేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని అందులో భాగంగా ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రం తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా చేపట్టుకోవాలని సూచించారు అలాగే ఇంకా ఎవరైనా ఇల్లు రానివారు అర్హులు ఉంటే త్వరలోనే వారికి కూడా అందజేస్తామని తెలిపారు జువ్వాడి నర్సింగరావు తోపాటు స్థానిక సర్పంచ్ ధ్యాగ గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు

# అరవింద్ నేటి నీ ఈ స్థాయి కాంగ్రెస్ పార్టీ బిక్ష

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ నేడు ఈ స్థాయిలో ఉన్నాడు అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష అని ఆయన తండ్రి ఆయన కుటుంబం అంతా కూడా కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి చెందారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు తెలిపారు ఆదివారం మెట్పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ వస్త్రాధారణ పై నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని అగర్భ శ్రీమంతుడు అయినా రాహుల్ గాంధీ సాధారణ జీవనం గడుపుతారని మరి ఒక చాయ్ వాలా గా చెప్పుకునే వ్యక్తి లక్షలు ఖరీదు చేసే వస్త్రాలు ధరించడం మాత్రం సరైనదా అని ప్రశ్నించారు మీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ వలనే అభివృద్ధి చెందిందని నేడు కాంగ్రెస్ పార్టీ నే విమర్శించే స్థాయికి దిగజారావన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో తెలంగాణ ఏర్పాటు గురించి తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని విమర్శించారని మొన్నటికి మొన్న మీ పార్టీ పార్లమెంటు సభ్యులు తేజశ్రీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది దేశ విభజనతో పోల్చారని పాకిస్తాన్ ఏర్పాటు లాంటిదని అన్నారని దీనిని ఇప్పటివరకు ఖండించలేదని కానీ రాహుల్ గాంధీ వేసుకున్న బట్టల గురించి విమర్శించడం నీవెంత దిగజారేవో సూచిస్తుంది అన్నారు రాష్ట్రానికి పనికి వచ్చే మాటలు మాట్లాడాలి నియోజకవర్గానికి ఇప్పటి వరకు చేసిన పనులు ఎంటో చెప్పాలని పార్లమెంటు సభ్యులుగా ఎంపీ లాడ్స్ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారని నిలదీశారు కోరుట్ల శాసనసభ నియోజకవర్గం నుంచి నీవు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో నీకు పని చేసిన కార్యకర్తలని పట్టించుకోలేదని



నీకు పని చేసిన కార్యకర్త మెట్పల్లి మండలం వేంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మరణిస్తే నేటి వరకు కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ అధ్యక్షునిగా పని చేసిన నాయకుడు మృతి చెందిన ఆ కుటుంబాన్ని నేటి వరకు కూడా పరామర్శించని ఏకైక పార్లమెంటు సభ్యునివి అరవింద్ ఒక్కడేనని అన్నారు మీది సంస్కారం అనిపించుకుంటుందా వీటన్నింటిని వదిలిపెట్టి రాహుల్ గాంధీ వస్త్రధారణ విషయంలో విమర్శించడం తగదని మరోసారి ఇలాంటి విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు జువ్వాడి కృష్ణారావు తో పాటు కురుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్ మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అందులో భాగంగా కోరుట్ల పట్టణ ముక్కాస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి మనవడి వివాహ వ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం మెట్పల్లి పట్టణ వి ఎం ఆర్ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఆత్మనగర్ గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు మెట్పల్లి పట్టణ విద్యుత్ రెడ్డి గార్డెన్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు లోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో ఇబ్రహీంపట్నం మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ కూతురి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఇట్టి వివాహ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు తోపాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు సర్పంచులు మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని


**జన్నారం,మే 3(వుదయం విలేఖరి)**



శనివారం హైదరాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎండి.అస్మా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందని కళాశాల ప్రిన్సిపాల్ విజిత్ కుమార్ తెలిపారు.ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూప్ చదువుతున్న అస్మా,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందుకుంది. కళాశాలకు, జన్నారం ప్రాంతానికి అస్మా మంచి పేరు తీసుకొచ్చిందని అయన హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఎం.విజిత్ కుమార్, బాబురావు, సాయికుమార్, రవీందర్, నాగేశ్వర, మోహన్, దేవేందర్, శశికళ, స్వరూప, కరుణాకర్, కుమారస్వామి, శివరాం విద్యార్థినిని అభినందించారు.

## అడవి పందుల దాడిలో వరి పంట ద్వాంసం

**జన్నారం,మే 3(వుదయం విలేఖరి)**



జన్నారం మండలం తపాలాపూర్ గ్రామ సమీపంలో శనివారం రాత్రి అడవి పందులు బీభత్సం సృష్టించాయి. రైతు జెల్ల భీమయ్యకు చెందిన వరి పంటను పూర్తిగా ధ్వంసం చేశాయి.చేతికొచ్చిన వరి పంటను అడవి పందుల గుంపు దాడి చేసి సుమారు రెండు ఎకరాల వరకు పనికిరాకుండా చేసిందని బాధిత రైతు జెల్ల భీమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఒక్కరాత్రిలో నాశనమైందని వాపోయారు.ఈ ఘటనపై అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి, పంట నష్టాన్ని అంచనా వేసి తగిన నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో అడవి పందుల బెడద ఉందని, అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు.


## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జన్నారం, మే 3 (వుదయం విలేఖరి)**

నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో, జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు జన్నారం మండలం కొత్తూరుపల్లె గ్రామంలో నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు.దేవునిగూడ సర్పంచ్ రామటెంకి రాజేష్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఇప్పటివరకు ఈ గ్రామంలో కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారని తెలిపారు.రైతులంతా కలిసి 'సదాశివ రైతు మ్యాక్స్' పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకొని, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సహకారంతో మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇక నుంచి ఈ ప్రాంత రైతులు పండించిన ధాన్యాన్ని ఈ కేంద్రం ద్వారానే కొనుగోలు చేస్తారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మోహన్ రెడ్డి, దేవునిగూడ ఉపసర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంబడి చంద్రమౌళి, వార్డు మెంబర్ ఎంబడి పోశన్న, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**

కథలాపూర్ మండలం దుంపేట గ్రామ సర్పంచ్ మల్యాల రమేష్ తండ్రి మల్యాల రాములు తాండ్రియాల గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాచమడుగు గంగారావు తల్లి రాచమడుగు లక్ష్మీ లు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఈ పరామర్శ లో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు కథలాపూర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గండ్ర కిరణ్ రావు మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ కాసారపు జలంధర్ బాల్క సంజీవ్ పాలేపు రాజేష్ గడ్డం ప్రతాప్ రెడ్డి తెడ్డు ప్రశాంత్ మంచాల మహేష్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి శ్యామ్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

**కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇండ్లు లేకుండా ఉండకూడదని నివసించడానికి సొంత ఇల్లు లేని వారందరికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రాజారెడ్డి రాజేందర్ బక్కూరి చింతామణి ఆరేళ్ల రాజన్న గౌడ్ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూస రాజేశ్వర్ బెజ్జరాపు శ్రీనివాస్ గడ్డం లింగారెడ్డి పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం

## ఈ సమస్యలు ఉన్నవారికి మామిడిపండు చాలా డేంజర్!



వేసవిలో అందరికీ గుర్తొచ్చేది మామిడి పండు. వయసుతో సంబంధం లేకుండా అందరూ మామిడి పండ్లను ఇష్టపడతారు. పండిన మామిడి పండ్లను ముక్కలుగా కోసుకుని తినడం ఒక అద్భుతమైన అనుభూతి. అయితే, మామిడి పండ్లు తిన్న తర్వాత మొటిమలు రావడం, బరువు పెరగడం, రక్తంలో చక్కెర పెరగడం, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయనే ఆందోళన చాలా మందిలో ఉంది. అయితే, కొన్ని రకాల అనారోగ్య సమస్యలు ఉన్న వారు వీటిని తినకూడదు. ఎందుకంటే, తిన్న దగ్గర నుంచి కొత్త సమస్యలు స్టార్ట్ అవుతాయి. కాగా.. అసలు మామిడికి ఎవరు దూరంగా ఉండాలో నిపుణులు

పండ్లు సహజంగానే తియ్యగా ఉంటాయి.ఎందుకంటే దీనిలో షుగర్ కంటెంట్ ఎక్కువ ఉంటుంది. అలాగే, దీనిలో క్యాలరీలు కూడా ఉంటాయి. వీటిని అదే పనిగా తింటే బరువు అమాంతం పెరుగుతారు. డయాబెటిస్ ఉన్న వారు మామిడి పండ్లను తినకపోవడమే మంచిది లేదంటే షుగర్ లెవెల్స్ పెరిగిపోతాయి. అలాగే, మధుమేహంతో ఇబ్బంది పడేవారు కూడా వీటికి ఎంత దూరం ఉంటే అంత మంచిది. ముందుగా మామిడి పండును తినే ముందు 2–3 గంటలు నీటిలో నానబెట్టడం మంచిది. ఇలా చేస్తే పండులోని వేడి తగ్గుతుంది. ఫైటిక్ యాసిడ్ తగ్గుతుంది. మొటిమలు, కడుపు నొప్పి సమస్యలు తగ్గుతాయి. మామిడి



స్పష్టత ఇస్తున్నారు.

మామిడి పండులో పలు రకాల పోషకాలు ఉన్నాయి. విటమిన్ A, విటమిన్ C, విటమిన్ E పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాకుండా, ఇందులో విటమిన్ B6, ఫోలేట్, కెరోటినాయిడ్లు కూడా ఉంటాయి. ఇవి శరీర కణాల అభివృద్ధికి, కంటి చూపు మెరుగుపడటానికి సహాయపడతాయి. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడేవారు మామిడి పండ్లను ఎంత తక్కువ తీసుకుంటే అంత మంచిది. వీటిని తినడం వల్ల కడుపులో అజీర్తి, మలబద్ధకం లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మామిడి

పండును భోజనంతో కలిపి తినడం మంచిది కాదు. ఇలా చేస్తే జీర్ణక్రియ సరిగ్గా జరగదు. గ్యాస్, ఉబ్బరం, మొటిమలు రావచ్చు. భోజనం చేసిన 2–3 గంటల తర్వాత లేదా భోజనం ముందు ఒక గంటకు తినడం మంచిది. మధుమేహం ఉన్నవారు మామిడి పండ్లను మితంగా తీసుకోవడం, సరైన సమయంలో తినడం చాలా ముఖ్యం. ఆహారం తీసుకున్న 1–2 గంటల తర్వాత తినడం మంచిది. ముఖ్యంగా మధ్యాహ్న భోజనానికి, సాయంత్రం స్నాక్స్‌కి మధ్యలో తీసుకోవడం మంచిది. మామిడి జ్యూస్ కంటే పండును నేరుగా తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే జ్యూస్‌లో పీచుపదార్థం తగ్గిపోతుంది.

## ఉసిరి జ్యూస్ - గోధుమ గడ్డి రసం..

### రెండింట్లో లివర్ ఆరోగ్యానికి ఏది బెస్ట్..!?

లివర్ సమస్యలు ప్రస్తుత కాలంలో పెరిగిపోతున్నాయి. మారుతున్న ఆహారపు అలవాట్లతో ఫ్యాటీ లివర్ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అధిక కార్బొహైడ్రేట్లు, కూర్చునే జీవనశైలి, ఒత్తిడి వంటివి లివర్



ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. లివర్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆహారాల్లో ఉసిరిరసం, గోధుమ గడ్డి రసం రెండూ శక్తివంతమైన పానీయాలు అని చెప్పవచ్చు. వీటి పోషక విలువలు, ప్రయోజనాలు భిన్నంగా ఉన్నప్పటికీ, ఫ్యాటీ లివర్ సమస్యను నియంత్రించడంలో ఈ రెండిట్లో ఏది బెస్ట్ అనే సందేహాలను నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. శరీరం ఆరోగ్యకరంగా ఉండాలంటే లివర్ కీలక పాత్ర పోషిస్తుంది. లివర్ పేరుకునే మలినాలను తొలిగించుకొనే పానీయాలు ఎంతో అవసరం. అలాంటి వాటిలో ఉసిరి మేలు చేస్తుంది. టానిన్స్ వంటి ప్రత్యేక సమ్మేళనాలు లివర్‌లో హానికర పదార్థాలు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో ఉసిరి రసం తోడ్పాటు అందిస్తుంది. ఉసిరి ఎక్స్‌ట్రాక్ట్ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇక గోధుమ గడ్డి రసాన్ని గ్రీన్ బ్లడ్ గా చెబుతారు. ఇందులో సుమారు 70 శాతం క్లోరోఫిల్ ఉండటం వల్ల ఇది శరీరాన్ని ఆల్కలైన్ స్థితిలో ఉంచడంలో సహాయపడుతుంది. వీటి ద్వారా లివర్ ఎంజైమ్‌ల స్థాయిలను సమతుల్యం చేయవచ్చని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, ఉసిరి రసం వల్ల లిపిడ్ నియంత్రణ మెరుగుపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి లివర్ కణాల నష్టాన్ని తగ్గిస్తుంది. బెంగాల్ లో కొత్త చరిత్ర జీవన శైలి.. ఒత్తిడి అధిగమించటం అవసరం. కాగా, గోధుమ గడ్డి రసం కణ స్థాయిలో డిటాక్సిఫికేషన్‌కు సహాయపడుతుంది. క్లోరోఫిల్ అధికంగా ఉండటం వల్ల శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహకరిస్తుంది. అలాగే లివర్ ఎంజైమ్‌లను నియంత్రించి ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ ను పెంచి ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. దీనిలోని బయో ఫ్లేవనాయిడ్స్ రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఉసిరి రసం ఫ్యాటీ లివర్ నియంత్రణ.. లివర్‌లో కొవ్వు తగ్గించడంలో ఇది కొంత మెరుగైన ఫలితాలు ఇస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో 15 మి.లీ ఉసిరి రసం, 15 మి.లీ గోధుమ గడ్డి రసం కలిపి గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు. అదే సమయంలో సమతుల్యత పాటిస్తూ ఆహారం.. జీవన శైలి.. వ్యాయామం.. ఒత్తిడి తగ్గించుకోవటం ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల్లో అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## రోజుకో గ్లాస్ తాగితే చాలు..

ఈ మధ్యకాలంలో చాలామందికి బరువు తగ్గడం ఓ పెద్ద సవాల్‌గా మారింది. మరి దానికోసం ఓ ఇంటి చిట్కాను ముందుకు తెచ్చేశాం. నిమ్మ, తేనె, వేయించిన



జీలకర్ర పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తయారుచేసే ఈ వాటర్ జీవక్రియను వేగవంతం చేసి కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా అధిక బరువు సమస్య చాలామందిని వేధిస్తోంది. దాదాపు 90 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా. ఈ సమస్యను వంటింటి చిట్కాలతో ఈజీగా పరిష్కరించవచ్చు. నిమ్మ, తేనె, వేయించిన జీలకర్ర పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తయారుచేసే ఈ వాటర్ బరువు తగ్గడానికి అద్భుతంగా సహాయపడుతుంది. ఈ వాటర్ తయారీకి మూడు ముఖ్యమైన పదార్థాలు అవసరం: నిమ్మకాయలు, స్వచ్ఛమైన తేనె, వేయించి పొడి చేసిన జీలకర్ర. వీటితో పాటు 150 మిల్లీలీటర్ల గోరువెచ్చని నీళ్లు కావాలి. నిమ్మరసం బరువు తగ్గడానికి చాలా సమర్థవంతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే డయాస్మిన్, హెస్పెరిడిన్, సిట్రిక్ యాసిడ్ లాంటి అనేక రకాల పదార్థాలు జీవక్రియను(మెటబాలిజం) వేగవంతం చేసి శరీరంలోని కొవ్వును కరిగించడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడతాయి. దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు, పైగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. స్వచ్ఛమైన తేనె బరువు తగ్గడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా, ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. అయితే, చక్కెర వ్యాధిగ్రస్తులు తేనెను అధికంగా వాడటం మంచిది కాదు కాబట్టి, వారు వైద్యుల సలహా తీసుకోవడం లేదా దీనిని మినహాయించడం మంచిది. జీలకర్ర మన వంటింట్లో సంవత్సరం పొడవునా లభించే ఒక దివ్యమైన ఆహార ఔషధం. దీన్ని కొద్దిగా వేయించి పొడి చేసుకుంటే సరిపోతుంది. జీలకర్ర కూడా బరువు తగ్గడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## రోజులో ఒక వ్యక్తి ఎంత నెయ్యి తీసుకోవాలి?

గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. నెయ్యి, నూనె లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణంగా భావిస్తారు. ఈ రెండూ భారతీయ ఆహారంలో అత్యంత ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారు. భారతీయ వంటశాలలలో నెయ్యి, నూనె రెండూ మూడు భోజనాలలో ఉపయోగిస్తారు. ప్రతి ఇంట్లో వంట కోసం నూనెను ఉపయోగిస్తారు. రోటీ, కూరగాయలు, పప్పులకు కూడా నెయ్యిని కలుపుతారు. కొంతకాలం పాటు వాణిజ్య నెయ్యిని హానికరమని



ప్రజలు భావిస్తారు. కానీ ఇంట్లో తయారుచేసిన దేశీ నెయ్యి చాలా ఆరోగ్యకరమైనదని ప్రజలు భావిస్తారు. దానిని వారి ఆహారంలో విస్తృతంగా ఉపయోగిస్తారు. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి

మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన నెయ్యి, నూనె పరిమాణం గురించి చర్చించారు. సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో నెయ్యి, నూనెలను ఎక్కు వగా తీసుకుంటారని, పుట్టినరోజు, వివాహం లేదా ఒక కార్యక్రమాల్లో వీటి వాడకం ఎక్కువగా ఉంటుందన్నా రు. గతంలో ప్రత్యేక సందర్భాలలో సంవత్సరానికి ఐదు నుండి ఆరు సార్లు మాత్రమే వేయిం చిన ఆహారాన్ని తినేవారు. ఇతర రోజులలో, ప్రజలు సాత్విక లేదా పచ్చి ఆహారాన్ని తినేవారు. నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు పెరిగిపోయాయని అన్నారు.దేశీ నెయ్యి, కూరగాయల నూనె మంచివని, కానీ అవి హైడ్రోజనేటెడ్ కాకపోతే మాత్రమే అని డాక్టర్ వివరించారు. ఏదైనా నూనెను హైడ్రోజనేషన్ చేయడం వల్ల ధాన్యంలా, తెల్లగా మారుతుంది. ఇది అనారోగ్యకరమైనది. డాక్టర్ ప్రవీణ్ చంద్ర ప్రకారం, రోజంతా 1 నుండి 2 టీస్పూన్ల నెయ్యిని తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక టీస్పూన్ నెయ్యి, ఒక టీస్పూన్ నూనె. కూరగాయల నూనెలు ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెలు హానికరమైనవి. ఎందుకంటే అవి అధిక మొత్తంలో సంతృప్త కొవ్వును కలిగి ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు.

## సమ్మర్ స్పెషల్ లస్సీ..

ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. దాంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండల కారణంగా చాలామంది ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చేశారు. ఫ్రైలు, నాన్ వెజ్ ఐటెమ్స్ ను పక్కనపెట్టేస్తున్నారు. సూప్‌లు, జ్యూస్ లు తయారు చేసుకుని వాటిని లాగించేస్తున్నారు. అయితే లస్సీ అనగానే అందరికీ నోరూరుతుంది. లస్సీ ఎక్కువగా బయటే దొరుకుతుంది. కానీ లస్సీని ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు. రోడ్ సైడ్ ఉన్న టేస్ట్ కు ఏమాత్రం తగ్గకుండా లస్సీ టేస్టు ఉంటుంది. మరి తక్కువ పదార్థాలతో సూపర్ టేస్టీగా ఉండే లస్సీని ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఇక్కడ చూద్దాం.. లస్సీ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. పెరుగు ఒక కప్పు, చల్లటి నీరు లేదా పాలు అర కప్పు, చక్కెర రెండు టేబుల్ స్పూన్ లు, యాలకుల పొడి చిటికెడు, ఐస్ క్యూబ్స్ ఐదు లేదా ఆరు, డ్రై ఫ్రూట్స్ కొద్దిగా తీసుకోవాలి. ఇప్పుడు సూపర్ టేస్టీ లస్సీ తయారీ విధానం చూస్తే.. ముందుగా పెరుగును తీసుకుని దాన్ని బ్లెండర్ లో వేసి స్మూత్ గా చేసుకోవాలి. ఆ తర్వాత అందులో చక్కెర, యాలకుల పొడి వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో నీళ్లు లేదా పాలు తగినన్ని పోసి మళ్లీ బ్లెండింగ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇప్పుడు అదే మిశ్రమంలో ఐదు లేదా ఆరు ఐస్ క్యూబ్స్ వేయాలి. బాగా కలపాలి. ఇప్పుడు ఆ మిశ్రమాన్ని గ్లాసులో పోసి డ్రైఫ్రూట్స్ తో మొత్తం గార్నిష్ చేసుకోవాలి. అంతే సూపర్ టేస్టీ లస్సీ రెడీ అయినట్టే.. ఇప్పుడు చల్లగా లస్సీని సర్వ్ చేసుకోవడమే.. వేసవిలో లస్సీ సూపర్ టేస్టీగా ఉంటుంది. అంతేకాక చాలా ఆరోగ్యం కూడా.. మీరూ ఓసారి ట్రై చేయండి..



## చక్కెర మానేస్తే జరిగే అద్భుతాలు

చక్కర ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రమాదమేనని వైద్య నిపుణులు పదేపదే చెబుతుంటారు. అయితే ఒక్క పది రోజులు షుగర్ తీసుకోవడం మానేస్తే శరీరంలో జరిగే అద్భుతాను చూసి మారే ఆశ్చర్యపోతారు. చక్కెర అనేక వ్యాధులకు కారణమవుతుంది. శరీరానికి అవసరమైన దాని కంటే ఎక్కువ చక్కెర తినడం వల్ల శరీరానికి నష్టం జరుగుతుంది. అందుకే చాలా మంది చక్కెరను వదులుకోవాలని సలహా ఇస్తారు. వరుసగా పది రోజులు ఆహారం నుండి చక్కెరను తొలగిస్తే శరీరంలో అనేక మార్పులను రు గమనించవచ్చు. చక్కెర తినడం వల్ల మెదడులో డోపమైన్ విడుదల అవుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మొదట్లో ఉత్సాహంగా అనిపించవచ్చు. కానీ చక్కెర లేని ఆహారాన్ని తినడం అలవాటు చేసు కున్న తర్వాత, శరీరంపై అనేక సానుకూల ప్రభావాలను చూడటం ప్రారంభిస్తారు. చక్కెరను వదులుకుంటే, మరింత తాజాగా ఉంటారు. చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల ఉబ్బరం తగ్గుతుంది. రోజంతా ఉత్సా హంగా అనిపిస్తుంది. దీనితో పాటు ఒకటి నుండి రెండు కిలోల బరువు తగ్గుతుంది. చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అందుకే చక్కెరను మానేయాలని వైద్య నిపుణులు పదేపదే సూచిస్తుంటారు.



## ఖాళీ కడుపుతో ఓ కప్పు కరివేపాకు టీ తీసుకోండి చాలు..!!

కరివేపాకు వంటకాల్లో ఒక అనివార్యం. రుచితో పాటు, ఈ ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలకు నిలయం కూడా. యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, విటమిన్ సీ, ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉండే కరివేపాకు, శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడుతుంది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహంతో బాధపడుతున్న వారు కరివేపాకును గోరువెచ్చని నీటిలో మరిగించి తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. అంతేకాకుండా, కరివేపాకు సారం జీర్ణాశయంలోని ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరిచి, మొత్తం జీర్ణశక్తిని పెంపొందించడానికి ఉపకరిస్తుంది. దీనికి ఉండే యాంటీ–ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మ సమస్యలను తగ్గించడంలో కూడా సానుకూల ప్రభావం చూపుతాయి. కరివేపాకు రుచి, సువాసనలకే పరిమితం కాదు. దీనిలోని యాంటీ–ఒబేసిటీ, మెటబాలిక్ బూస్టర్ లక్షణాలు బరువు తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి. మరిన్ని కనుగొనండి చక్కెర టీ పోషకాహార ప్రణాళిక ఆయుర్వేద ఉత్పత్తులు యాంటీ ఒబేసిటీ టీ బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న



వారికి ఇది ఒక అద్భుతమైన సహజ పరిష్కారం. ఈ ఆకులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరంలోని కొవ్వును సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు. కరివేపాకులో ఉండే కర్బజోల్ ఆల్కలాయిడ్ జీర్ణవ్యవస్థ పనితీరును గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఇది కొవ్వు ఆమ్లాలను విడగొట్టి, శరీరంలో కొవ్వు నిల్వను నిరోధిస్తుంది. మెరుగైన జీర్ణక్రియ శరీరంలోని వ్యర్థాలను సమర్థవంతంగా బయటకు పంపడానికి సహాయపడుతుంది. తద్వారా బరువు తగ్గడానికి నేరుగా దోహదపడుతుంది. ఈ ఆకుల్లోని డైటరీ ఫైబర్, విటమిన్–బి శరీర మెటబాలిక్ రేటును పెంచుతాయి. ఎక్కువ కేలరీలు బర్న్ అయ్యి, శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. కరివేపాకులోని ఆల్కలాయిడ్లు శరీర జీవక్రియలను మెరుగుపరుస్తాయి. ఇది కొవ్వు నిల్వను నిరోధించి, శరీర ఆకృతిని మెరుగుపరుస్తుంది. కరివేపాకు ఇన్సులిన్ నిరోధకతను తగ్గించి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది స్థూలకాయం, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కరివే



పాకులోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విష పదార్థాలను సమర్థవంతంగా తొలగిస్తాయి. టాక్సిన్స్ తొలగింపు బరువు తగ్గడానికి ఒక సులువైన మార్గం. ఎందుకంటే అవి శరీరంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతాయి. ఇది ఫ్యాటీ లివర్, అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. బరువు తగ్గడానికి కరివేపాకును వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. నీటిలో కొన్ని ఆకులను మరిగించి కరివేపాకు టీగా తాగవచ్చు, లేదా ఉదయం పరగడుపున కొన్ని పచ్చి ఆకులను నమలడం మంచిది. వంటకాల్లో కరివేపాకును చేర్చడం వల్ల రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇది అతిగా తినడాన్ని నియంత్రించి, కేలరీల తీసుకోవడం తగ్గిస్తుంది. సహజంగా బరువు తగ్గడానికి కరివేపాకు ఒక అద్భుతమైన మార్గం. సరైన ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామంతో కలిపి వాడినప్పుడు ఉత్తమ ఫలితాలు లభిస్తాయి. దీనిని మితంగా వాడాలి.

## ఐపీ హక్కుల పరిరక్షణకు ప్రాధాన్య పర్యవేక్షణ జాబితాలో భారత్



మేధో సంపత్తి (ఐపీ) హక్కుల పరిరక్షణ, అమలు విషయంలో తమకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్న దేశాల్లో భారత్ ఒకటని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) ప్రకటించింది. 6 దేశాలతో 'ప్రాధాన్య పర్యవేక్షణ జాబితా'ను యూఎస్‌టీఆర్ విడుదల చేసిన ప్రత్యేక నివేదికలో వెల్లడించింది. ఇందులో భారత్, చైనా, ఇండొనేషియా, చిలీ, రష్యా, వెనెజువెలా ఉన్నాయి. ప్రాధాన్య దేశం (పీఎఫ్‌సీ)గా వియత్నాంను పేర్కొంది. దీని ప్రకారం.. ఐపీల విషయంలో వియత్నాంపై కఠిన నిఘాను యూఎస్ పెట్టనుంది. పీఎఫ్‌సీ విభాగంలో గత 13 ఏళ్లలో ఒక దేశానికి చోటు దక్కడం ఇదే తొలిసారి.




# పెరిగిన విమాన ఇంధన ధరలు



ముడిచమురు అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా విమాన ఇంధన (ఏటీఎఫ్) ధరలను శుక్రవారం మళ్లీ సవరించారు. అయితే దేశీయ విమాన సర్వీసులకు మాత్రం ఈ పెరుగుదల వర్తించదు. దీనివల్ల దేశీయ విమాన మార్గాల్లో ప్రయాణించే వారికి టికెట్ ధరల పెంపు భారం నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతర్జాతీయ విమాన సర్వీసులకు మాత్రమే ఏటీఎఫ్ ధరలను పెంచారు. ఇందువల్ల విదేశాలకు వెళ్లి, వచ్చే వారికి మాత్రం టికెట్ ధరలు మరింత భారమవుతాయి. అంతర్జాతీయ సర్వీసులకు ఏటీఎఫ్ కిలో లీటరు ధరను 1,435.31 డాలర్ల నుంచి 76.55 డాలర్లు (5.33%) పెంచి 1511.86 డాలర్లు (రూ.1,43,385) చేస్తున్నట్లు ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ సంస్థలు శుక్రవారం ప్రకటించాయి. దేశీయ విమాన సర్వీసులకు మాత్రం కిలోలీటరు ఏటీఎఫ్ ధర మార్పు లేకుండా రూ.1,04,927.18గానే ఉంటుంది. 'దేశీయ విమానయాన సంస్థలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్నాయని, ఏటీఎఫ్ ధరల రూపేణ ఉపశమనం కల్పించాలని' ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ (ఎఫ్ఐఏ) ప్రభుత్వానికి ఇప్పటికే విజ్ఞప్తి చేసింది కూడా. ఏటీఎఫ్ ధర వ్యాట్ ఆధారంగా వేర్వేరు రాష్ట్రాల్లో భిన్నంగా ఉంటోంది.

అంతర్జాతీయ విమాన సర్వీసులకు ఏటీఎఫ్ ధరను ఏప్రిల్ 1న రెట్టింపు చేసి 1435.31 డాలర్లుగా చమురు సంస్థలు ప్రకటించాయి. అప్పుడు కూడా దేశీయ సంస్థలకు మాత్రం ఈ పెంపును 25 శాతానికే పరిమితం చేశాయి. ఇందువల్ల దేశీయంగా సర్వీసులు నిర్వహించే ఇండిగో, ఎయిరిండియా, స్పైస్‌జెట్, ఆకాశ ఎయిర్ వంటి సంస్థలకు కాస్త ఊరట కలిగింది. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయంలో దాదాపు 40% వాటా ఏటీఎఫ్‌దే కావడం ఇందుకు నేపథ్యం. ప్రపంచవ్యాప్తంగా ఏటీఎఫ్ సరఫరా సమస్యను విమానయాన సంస్థలు ఎదుర్కొంటున్నాయి. అంతర్జాతీయ చమురు సరఫరాలో 20% జరిగే హర్మూజ్ జలసంధిలో, చమురు ట్యాంకర్ల రవాణాకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతుండటం ఇందుకు నేపథ్యం. దేశీయంగా ఏటీఎఫ్ ధరలను రెండు దశాబ్దాల క్రితమే నియంత్రణ పరిధి నుంచి తప్పించి, అంతర్జాతీయ ముడిచమురు ధరలకు అనుగుణంగా నిర్ణయిస్తున్నారు. అయితే పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ముడిచమురు బ్యారెల్ ధర 70 డాలర్ల నుంచి 125 డాలర్లకు చేరడం, ఈ పెరుగుదల భారాన్ని ఏటీఎఫ్‌పైకి బదిలీ చేస్తే దేశీయ విమానయాన సంస్థలు – ప్రయాణికులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడతారు కనుక.. తదనుగుణంగా ధరల పెంపులో జాగురూకతతో వ్యవహరించాలని ప్రభుత్వం, ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ సంస్థలు నిర్ణయించాయి. టెలికాం సిగ్నల్ టవర్ల వంటి పారిశ్రామిక అవసరాలకు వినియోగించే బల్క్ డీజిల్ లీటరు ధరను రూ.137 నుంచి రూ.149 చేశారు. వాహన వినియోగదారులకు పెట్రోల్ బంకుల్లో రిటెయిల్‌గా లీటరు డీజిల్‌ను రూ.95కే విక్రయిస్తుండటం గమనార్హం. దేశంలోని డీజిల్ వినియోగంలో బల్క్ డీజిల్ వాటా 1% లోపే ఉంటుందని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తెలిపింది. డీజిల్ ఎగుమతిపై సుంకాన్ని లీటరుకు రూ.55.50 నుంచి రూ.23కు, ఏటీఎఫ్‌పై లీటరుకు రూ.42 నుంచి రూ.33కు తగ్గిస్తున్నట్లు ఆర్థిక శాఖ శుక్రవారం తెలిపింది. పెట్రోల్–డీజిల్ రిటెయిల్ ధరలతో పాటు దేశీయ విమాన ప్రయాణానికి ఏటీఎఫ్ ధరను సవరించనందున.. ప్రభుత్వరంగ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు నష్టాలు తప్పవు.

## ఇజ్రాయెల్‌ను బెంబేలెత్తిస్తున్న హిజ్బుల్లా డ్రోన్లు



ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఘర్షణలో హిజ్బుల్లా సరికొత్త, ప్రమాదకరమైన ఆయుధాన్ని ప్రయోగిస్తోంది. ఎలక్ట్రానిక్ జామింగ్‌కు ఏమాత్రం చిక్కని ఫైబర్ ఆప్టిక్ గైడెడ్ క్వాడ్‌కాప్టర్ డ్రోన్లతో దాడులకు పాల్పడుతూ ఇజ్రాయెల్ సైన్యాన్ని (ఐడీఎఫ్) ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇటీవల జరిపిన ఇటువంటి దాడిలోనే 19 ఏళ్ల ఐడీఎఫ్ సార్జెంట్ ఇడాన్ ఫూక్స్ మరణించగా, మరికొందరు సైనికులు గాయపడ్డారు. ఈ దాడికి సంబంధించిన వీడియోను హిజ్బుల్లానే స్వయంగా విడుదల చేసింది. సాధారణంగా డ్రోన్లను రేడియో సిగ్నల్స్ ద్వారా నియంత్రిస్తారు. ఇజ్రాయెల్ తన సాంకేతికతతో ఆ సిగ్నల్స్‌ను జామ్ చేసి డ్రోన్లను నిర్వీర్యం చేస్తుంది. అయితే, హిజ్బుల్లా వాడుతున్న ఈ కొత్త డ్రోన్లు ఆపరేటర్‌కు ఒక సన్నని ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌తో అనుసంధానమై ఉంటాయి. దాదాపు 15 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ కేబుల్ కంటికి కనిపించకపోవడంతో, డ్రోన్‌ను గుర్తించడం, దానిపై దాడి చేయడం ఇజ్రాయెల్ సైన్యానికి కష్టంగా మారింది. చైనా లేదా ఇరాన్ నుంచి తెప్పించిన ఈ డ్రోన్లకు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో వాడిన ఫైబర్ ఆప్టిక్ పరిజ్ఞానాన్ని హిజ్బుల్లా జతచేసింది. ఈ డ్రోన్లు చాలా చిన్నవిగా ఉండి, గ్రెనేడ్ల వంటి పేలుడు పదార్థాలను మోసుకెళతాయి. వీటిని "చౌకైన, అదృశ్య, కచ్చితమైన కిల్లర్లు"గా అభివర్ణిస్తున్నారు. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ఇజ్రాయెల్ సైన్యం సరిహద్దుల్లో వలలు, ఇతర భౌతిక అడ్డంకులు ఏర్పాటు చేస్తోంది. ఎలక్ట్రానిక్ యుద్ధంలో ఆరితేరినప్పటికీ, ఈ తక్కువ ఖర్చు ఆయుధం తమకు పెను సవాల్‌గా మారిందని, దీనిని ఎదుర్కొనేందుకు ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నామని ఇజ్రాయెల్ అధికారులు అంగీకరిస్తున్నారు.

# 6% పెరిగిన నియామకాలు



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నెల (ఏప్రిల్)లో దేశీయంగా కార్యాలయ ఉద్యోగ (వైట్ కాలర్) నియామకాలు 6% పెరిగాయని నివేదిక తెలిపింది. బీమా రంగంలో అత్యధిక నియామకాల వృద్ధి నమోదైంది. 2025 ఏప్రిల్‌తో పోలిస్తే, గత నెలలో బీమా రంగంలో నియామకాలు 21% పెరిగాయి. ఆ తర్వాతి స్థానంలో బీపీఓ / ఐటీఈఎస్ (15%), స్థిరాస్తి (12%), ఆరోగ్య సంరక్షణ (11%), విద్య (9%) ఉన్నాయి.

టెలికాం, బ్యాంకింగ్ రంగాల్లో నియామకాలు 4 నెలల కనిష్ఠానికి పడిపోయాయి. ఈ రెండు రంగాల్లో నియామకాలు వరుసగా 11%; 10 శాతానికి తగ్గాయి. ఐటీ, ఔషధం, వాహన రంగ నియామకాల్లో పెద్దగా మార్పులేదు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)లలో నియామకాలు 4% తగ్గడం గమనార్హం. నెలవారీగా భారత్‌లో ఉద్యోగ విపణి, నియామకాల ధోరణిలో వస్తున్న మార్పులను గమనిస్తూ నివేదిక రూపొందిస్తోంది. నియామకాల్లో 12% వృద్ధి అంచనాతో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో బెంగళూరు (7%), చెన్నై (6%) ఉన్నాయి. దిల్లీ (3%), కోల్‌కతాలో (1%) నియామకాలు ఓ మోస్తరుగా పెరగ్గా, ముంబయిలో 3% తగ్గాయి.

# ఇక వేగంగా అదానీ గ్రూప్‌లో నిర్ణయాలు




అదానీ గ్రూప్ కోసం ఒక అంతర్గత పరివర్తన ప్రణాళికను గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రకటించారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా తమ ఉద్యోగులతో అదానీ మాట్లాడుతూ 'నిర్ణయాలు వేగంగా తీసుకోవడానికి, బలమైన కాంట్రాక్ట్ భాగస్వామ్యాలకు, భారీ స్థాయి సిబ్బంది నైపుణ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రూప్‌లో 3 మార్పులు చేపట్టనున్న'ట్లు తెలిపారు. తద్వారా అధికార శ్రేణిని సరళీకరించి, నిర్ణయాల అమలును వేగవంతం చేయొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం 3 రోజులు పడుతున్న నిర్ణయాలను, ఇక 3 గంటల్లోనే తీసుకోవాలనుకుంటున్నామన్నారు. వెండర్లు, కాంట్రాక్టర్లను చిన్న పాటి బాధ్యాతయుత భాగస్వాములతో సమన్వయం చేయనున్నారు. శిక్షణ, వృత్తిపర ప్రగతి నిమిత్తం అదానీ ట్రైనింగ్ అకాడమీ వంటి చర్యలనూ ప్రతిపాదించారు.

మూడు స్తంభాలివీ..: 'సంస్థలు పెద్దగా మారే కొద్దీ నిర్ణయాలు ఆలస్యమవుతూ వస్తుంటాయి. ఒక స్థాయి నుంచి మరొక స్థాయికి వెళ్లడానికి ఎక్కువ సమయం పడుతోంది. ఇది జరగకూడదని భావిస్తున్నాం. మూడంచెల నమూనా మా మొదటి స్తంభం (మార్పు). ఇక రెండో స్తంభం భాగస్వామ్య నమూనా. మా ఉద్యోగులు పని ఎలా జరగాలన్న దానిని దిశానిర్దేశం చేస్తారు. మా భాగస్వాములు(కాంట్రాక్టర్లు, సరఫరాదార్లు, వెండర్లు) క్షేత్రస్థాయిలో ఆ పనిని అమలు చేస్తారు. భారీ స్థాయిలో ఉన్న వీరి మధ్య సమన్వయానికి అదనపు అధికార శ్రేణులను నియమించాం. దీంతో నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయి. దీనిని మార్చనున్నాం. ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాదు, సిబ్బంది సాధికారికంగా ముందడుగు వేయడమే ఈ భాగసామ్య నమూనా ముఖ్య ఉద్దేశం. మూడో స్తంభం నేర్చుకోవడం–అభివృద్ధి చెందడం. నైపుణ్యం లేని వారు.. పాక్షికంగా, పాక్షిక నైపుణ్యం ఉన్న వారు నిపుణులుగా మారాల్సి ఉంది. కార్మికుల నుంచి సూపర్‌వైజర్‌గా, మేనేజర్‌గా, లీడర్‌గా మారాలి. ఇందుకోసం అదానీ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నామ'న్నారు.




## 'ఐపీఎల్ 2026' సీజన్ సరికొత్త ఘనత



బ్యాట్‌తో జరుగుతోన్న పోరాటంలో పాపం బంతికి ఘోర పరాభవం ఎదురవుతోంది. స్కోరు బోర్డుపై 200+ లక్ష్యం ఉన్నా సరే.. బౌలర్లకు మాత్రం టెన్షన్ తప్పడం లేదు. మరోవైపు రికార్డులు బ్రేక్ అవుతూ ఉంటే అభిమానులకూ ఆసక్తే కదా.. ఈసారి 'ఐపీఎల్ సీజన్' సరికొత్త ఘనతను తన ఖాతాలో వేసుకుంది. టీ20ల్లో ఓపెనర్ నుంచి లోయర్ ఆర్డర్ వరకూ ఒకటే బాదుడు. ఈ క్రమంలో రికార్డులకు కొదవేం ఉండదు. ఒక రోజు ఉన్న రికార్డు.. తర్వాత రోజునే బద్దలవడం క్రికెట్‌లో సహజమే. ఐపీఎల్ చరిత్రలోనే ఈ 19వ సీజన్‌కు ఓ ఘనత ఉంది. ఇప్పటి వరకు ఏ సీజన్‌లోనూ ఎక్కువ సార్లు 200+ లక్ష్యాలను ఛేదించడం జరగలేదు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక 11 సార్లు 200+ టార్గెట్లను ఆయా జట్లు అలవోకగా ఛేదించాయి. గత సీజన్‌లో మొత్తం 9 సార్లే కాగా.. ఇప్పుడు ఆ రికార్డును దాదాపు సగం మ్యాచుల్లోనే అధిగమించడం గమనార్హం. ఇందులోనే పంజాబ్ ఛేదించిన 264 పరుగుల లక్ష్యం కూడా ఉంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక లక్ష్య ఛేదన ఇదే. దిల్లీ క్యాపిటల్స్‌పై పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది.

# మళ్లీ బుమ్రా- భువీ కాంబినేషన్ రావాలి: సెహ్వాగ్

అద్భుతమైన ఆటతీరు కనబరిస్తే ఎంపిక చేయడానికి వయసు అడ్డంకి కాబోదని భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శనతో అదరగొడుతోన్న స్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్ విషయంలో బీసీసీఐ పునరాలోచన చేయాలని సూచించాడు. ప్రస్తుతం భువీ వద్దే పర్పుల్ క్యాప్ (అత్యధిక వికెట్లు తీసే బౌలర్) ఉంది. బ్యాటర్లు దూకుడుగా ఆడే టీ20ల్లో ఇప్పటికీ భువీ సత్తా చాటుతున్నాడు. స్వింగ్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెడుతున్నాడు. ఈ క్రమంలో అతడికి అవకాశం కల్పించాలని సెహ్వాగ్ బీసీసీఐకి కీలక సూచనలు ఇచ్చాడు. జస్‌ప్రీత్ బుమ్రాకు భువీ జతైతే ప్రత్యర్థులకు మరిన్ని కష్టాలు తప్పవని తెలిపాడు. "వయసు అనేది అదొక నంబర్ మాత్రమేనని ఒక్కోసారి అనిపిస్తుంటుంది. భువనేశ్వర్‌కు ఇప్పుడు 35 లేదా 36 ఏళ్లు ఉండొచ్చు. ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. అలాంటప్పుడు టీ20 ఫార్మాట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు పునరాగమనంపై ఆలోచన చేయడంలో తప్పులేదు. సెలక్టర్లూ దీనిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. బుమ్రా, భువనేశ్వర్ కుమార్ కాంబినేషన్‌ను ఇప్పటికే చూశాం. మరోసారి అలా ప్రయత్నించొచ్చు. భువీ బౌలింగ్‌లో ఇప్పటికీ ఆ షార్ప్‌నెస్ తగ్గలేదు. మునుపటి భువనేశ్వర్‌ను చూస్తున్నట్లే ఉంది. అందుకే, అతడు మళ్లీ జాతీయ జట్టులోకి అడుగు పెట్టేందుకు ఆలోచనలు చేయాలి" అని వీరేంద్ర సెహ్వాగ్ వెల్లడించాడు.




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తోన్న భువనేశ్వర్ పవర్ ప్లేలో అత్యంత కీలక బౌలర్. దిల్లీతో జరిగిన మ్యాచ్‌లో భువీ దెబ్బకు ప్రత్యర్థి బ్యాటర్లు హడలెత్తారు. ప్రస్తుతం అతడి వద్దే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌కు ఇచ్చే పర్పుల్ క్యాప్ ఉంది. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో 9 మ్యాచులు ఆడిన భువనేశ్వర్ 17 వికెట్లు పడగొట్టాడు. ఎకానమీ కూడా 7.54 కావడం గమనార్హం. ఆర్సీబీ విజయాల్లో అతడిదే కీలక పాత్ర.

# ధోని, రోహిత్ ఆడటంపై కోచ్‌లు ఏమన్నారంటే?

ఇప్పటివరకు ఐపీఎల్ 2026 సీజన్‌లో ఎంఎస్ ధోని ఒక్క మ్యాచ్ ఆడలేదు. ఇక రోహిత్ శర్మ మొదట్లో కనిపించినా.. గాయం వల్ల గత నాలుగు మ్యాచులకు దూరమైన సంగతి తెలిసిందే. ఇవాళ చెపాక్ వేదికగా సీఎస్‌కే, ముంబయి మ్యాచ్ జరగనుంది. ఈ ఇద్దరు స్టార్ క్రికెటర్లు కలిసిన వీడియోలు వైరల్‌గా మారాయి. వారితోపాటు సూర్యకుమార్ యాదవ్ జత కలిశాడు. ఈ క్రమంలో ధోని, రోహిత్ బరిలోకి దిగుతారా? లేదా? అనేది అభిమానుల్లో నెలకొన్న సందేహాలను ఆయా జట్ల కోచ్‌లు నివృత్తి చేశారు. ముంబయి ప్రధాన కోచ్ మహేల జయవర్ధనె, చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ స్పందించారు. "ఎంఎస్ ధోని బాగున్నాడు. తప్పకుండా మ్యాచులు ఆడతాడు. అయితే, ఇవాళ ముంబయితో బరిలోకి దిగుతాడా? అనేది ఇప్పుడే చెప్పలేను. గాయం నుంచి కోలుకుంటున్న తీరు బాగుంది. అతడి బ్యాటింగ్, కీపింగ్ నైపుణ్యంపై మాకు ఎలాంటి అనుమానం లేదు. ఇప్పటికీ అతడికి మంచి రన్నింగ్ పవర్ ఉంది" అని బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ తెలిపాడు.




44ఏళ్ల ధోని దాదాపు ప్రతి మ్యాచ్ సమయంలోనూ ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. అయితే, గాయం తిరగబెట్టడంతో కొన్ని మ్యాచులకు దూరమవుతాడని ఐపీఎల్ ప్రారంభానికి కొన్ని రోజుల ముందే సీఎస్‌కే ప్రకటించడంతో అభిమానులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. "రోహిత్ శర్మ గాయం నుంచి కోలుకున్నాడు. అందుకోసం చాలా కష్టపడ్డాడు. రోజూ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోంది. మ్యాచ్ సమయానికి ఎలా ఉంటాడనేది గమనిస్తాం. అప్పుడు నిర్ణయం తీసుకుంటాం. అతడి విషయంలో మెడికల్ టీమ్ ఏం చెబితే అదే పాటిస్తాం" అని ముంబయి ఇండియన్స్ ప్రధాన కోచ్ మహేల జయవర్ధనె వెల్లడించాడు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో సీఎస్‌కే ఏడో స్థానంలో ఉంది. 8 మ్యాచులు ఆడిన చెన్నై మూడు విజయాలను నమోదు చేసింది. ఇక ముంబయి ఇండియన్స్ పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ముంబయి 8 మ్యాచులు ఆడి కేవలం రెండింట్లో గెలిచింది. పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో కొనసాగుతోంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే ఇరుజట్లకూ ప్రతి మ్యాచ్ కీలకమే.

# తొలి భారత ఓపెనర్‌గా కేఎల్ రాహుల్ రికార్డు




దిల్లీ క్యాపిటల్స్ మళ్లీ విజయాల బాటలోకి వచ్చింది. గత మూడు మ్యాచుల్లో ఘోర ఓటములతో ఇబ్బందిపడిన దిల్లీ కీలక సమయంలో రాజస్థాన్‌పై సూపర్ విక్టరీ సాధించింది. దిల్లీ క్యాపిటల్స్ చరిత్రలో అత్యధిక లక్ష్య ఛేదనను పూర్తి చేసి గెలవడం గమనార్హం. మరోసారి కేఎల్ రాహుల్ (75) కీలక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. రాజస్థాన్ నిర్దేశించిన 226 పరుగుల లక్ష్య ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. అత్యధిక పరుగులు చేసే బ్యాటర్‌కు ఇచ్చే ఆరెంజ్ క్యాప్‌ను మళ్లీ ధరించాడు. ప్రస్తుతం 9 మ్యాచుల్లో 433 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈక్రమంలో మరో అరుదైన ఘనతను కేఎల్ రాహుల్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో భారత్ తరఫున మరే ఓపెనర్ ఇప్పటివరకూ ఈ ఘనత సాధించకపోవడం గమనార్హం. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకూ ఓపెనర్‌గా ముగ్గురు మాత్రమే 200 సిక్స్‌లు కొట్టారు. అందులో కేఎల్ రాహుల్ మూడో ప్లేయర్. కానీ, తొలి భారత ఆటగాడిగా నిలవడం విశేషం. కేఎల్ రాహుల్ 112 మ్యాచుల్లో ఓపెనర్‌గా ఆడాడు. అందులో 200+ సిక్స్‌లను బాదేశాడు. తాజాగా దిల్లీతోనూ నాలుగు సిక్స్‌లు కొట్టిన కేఎల్ ఖాతాలో ప్రస్తుతం 203 సిక్స్‌లు ఉన్నాయి. ఐపీఎల్‌లో ఓపెనర్‌గా కేఎల్ 50.01 సగటున 141.38 స్ట్రైక్‌రేట్‌తో 4,851 పరుగులు చేశాడు.

# ఆ ఇద్దరికే ఈ విజయం అంకితం: అక్షర్

పంజాబ్‌పై 263 పరుగుల భారీ స్కోరు.. కానీ విజయం వరించలేదు. ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్‌పై ఘోర పరాభవం. ఈ రెండింటిని నుంచి బయటపడేలా అద్భుత ప్రదర్శనతో దిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన భారీ టార్గెట్‌ను అలవోకగా ఛేదించి గెలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన మిచెల్ స్టార్క్ నాలుగు ఓవర్లలో మూడు వికెట్లు తీసి 40 పరుగులు ఇచ్చాడు. కేఎల్ రాహుల్ (75) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

అయితే, ఈ విజయాన్ని రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అభిమానులకు అంకితం చేస్తున్నట్లు కెప్టెన్ అక్షర్ పటేల్ వెల్లడించాడు. "గత మ్యాచ్ తర్వాత మా జట్టు అభిమానులు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు విడిచారు. వారికి సంఘీభావంగా ఈ విజయాన్ని అంకితం చేస్తున్నా. మా దిల్లీ క్యాపిటల్స్ కుటుంబంలో ఇద్దరిని కోల్పోయాం" అని అక్షర్ పటేల్ తెలిపాడు. ఆర్సీబీతో మ్యాచ్ అనంతరం ఇద్దరు సోదరులు యాగ్యా భాటియా, అభవ్ భాటియా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. బైక్‌పై వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వారిద్దరూ మృతి చెందారు.





దిల్లీ క్యాపిటల్స్ తన సోషల్ మీడియా ఖాతాలో వారిద్దరికి సంఘీభావం చెబుతూ పోస్టు పెట్టింది. "మిచెల్ స్టార్క్ తొలి మ్యాచ్ ఆడాడు. చాలా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఎందుకు అతడిని లెజెండ్ అని పిలుస్తారో ఇప్పుడు అర్థమైంది. నెలల తర్వాత మైదానంలోకి దిగినా.. బంతిని విసిరే నైపుణ్యంలో ఏమాత్రం తేడా రాలేదు. ఇక జేమీసన్ కూడా సూపర్‌గా అదరగొట్టాడు. పవర్‌ప్లేలో దూకుడుగా ఆడే ఇద్దరు బ్యాటర్లను త్వరగా ఔట్ కావడం కెప్టెన్‌గా సంతోషమనిపించింది.

# వుదయం సినిమా

MOVIE TIME!

## ఈనెల 7న అగధ

తాంత్రిక థ్రిల్లర్ 'అగధ' అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలుస్తోంది. ఎందుకంటే, ఈ చిత్ర దర్శక నిర్మాతలు విడుదల చేసిన తొలి పోస్టర్‌తోనే భారీ ఉత్సుకతను రేకెత్తించగలిగారు. ఒక భారీ విగ్రహం ముందు ఒక మహిళ నిలబడి ఉన్న చిత్రం యొక్క మొట్టమొదటి పోస్టర్, ట్రేడ్, ప్రేక్షకులు మరియు వ్యాపార వర్గాలలో సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇప్పుడు దర్శక నిర్మాతలు ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో, ఒక చీకటి గుహ లాంటి ప్రదేశంలో ఒక వ్యక్తి నిర్భయంగా నిలబడి, అనేక చేతులు కలిగిన ఒక భారీ తాంత్రిక విగ్రహాన్ని ఎదుర్కొంటున్నట్లుగా ఉంది. అతని చుట్టూ క్రతువుల అగ్నుల నుండి జ్వాలలు పైకి లేస్తున్నాయి, మరియు అతను ఒక చేతిలో కత్తిని, మరొక చేతిలో తెగిపోయిన వస్తువును పట్టుకుని ఉన్నాడు. ఇది దైవిక తాంత్రికత మరియు ప్రమాదంతో కూడిన ఒక శక్తివంతమైన ఘర్షణను సూచిస్తుంది.





## ప్రారంభమైన #గోపీచంద్34

**వుదయం సినిమా :** హీరో టి. గోపీచంద్ ప్రతిష్ఠాత్మక చిత్రం #గోపీచంద్34 ద్వారా ప్రముఖ ఫైట్ మాస్టర్ వి వెంకట్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బలమైన కథాంశాలతో కూడిన చిత్రాలను అందించడంలో పేరుపొందిన '70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్' బ్యానర్‌పై, విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కథానాయికగా మలయాళ నటి అనార్కలి నజర్‌ను ఎంపిక చేసినట్లు నిర్మాతలు ప్రకటించారు. ఈ చిత్రం ద్వారా ఆమె తెలుగు చిత్రసీమలో అడుగుపెడుతున్నారు.

ఈ చిత్రం ప్రారంభోత్సవం నేడు పూజా కార్యక్రమాలతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు చిత్ర యూనిట్ సభ్యులతో పాటు పలువురు ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. గ్రాండ్ గా జరిగిన ముహూర్త కార్యక్రమంలో దర్శకుడు శివ నిర్వాణ, నిర్మాత కెఎల్ దామోదర్ ప్రసాద్, 'మైత్రి మూవీ మేకర్స్' రవి శంకర్ స్క్రిప్ట్‌ను అందజేశారు. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, మల్లెమాల శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఫస్ట్ క్లాప్ కొట్టారు. నిర్మాత దిల్ రాజు ముహూర్తపు సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



## ఎల్లిపాయకారం రెస్టారెంట్ ప్రారంభం





**వుదయం సినిమా :** నగరంలోని గచ్చిబౌలిలో ప్రముఖ ఫుడ్ బ్రాండ్ 'ఎల్లిపాయకారం' నూతన అవుట్‌లెట్ ను ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఘనంగా ప్రారంభించారు. గచ్చిబౌలిలోని ఎల్లో సఫైర్ హోటల్స్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి రాజకీయ, సినీ సెలెబ్రేటీలు హాజరై సందడి చేశారు. ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, నటి కె సుధ, నటులు మధు దామరాజు, మహేష్ ఆచంట, షఫీ, దర్శకుడు కార్తీక్ దండు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రుచులను ఆస్వాదించారు.

ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. సాంప్రదాయ ఆరోగ్యకరమైన ఎల్లిపాయ కారంను నగర ప్రజలకు అందించడం అభినందనీయం. ఎల్లిపాయ కారం మరో బ్రాంచి గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు. తెలిపారు.

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. ఎల్లిపాయ కారం ఐటీ ప్రాంతంలో నాటు రుచులను అందించడం అభినందనీయం. ఆరోగ్య పరంగా ఎల్లిపాయకారం ఎంత మంచిదో ఈ రెస్టారెంట్ అలాంటి ఆహారం అందించాలి. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న ఎల్లో శాఫిరే హోటల్ నిర్వాహకులకు అభినందనలు, శుభాకాంక్షలు.

## AI సెలబ్రిటీ క్లినిక్ ప్రారంభం



**వుదయం సినిమా :** మాక్ ఏస్థెటిక్స్ కు చెందిన మైరా ఏస్థెటిక్ సెంటర్, హైదరాబాద్‌లోని కొకాపేట్‌లో తన ఎలైట్ సెలబ్రిటీ బ్రాంచ్‌ను మే 3న ఉదయం 11 గంటలకు ఘనంగా హీరోయిన్ ఫారియా అబ్దుల్లా ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నటి ఫారియా అబ్దుల్లా హాజరయ్యారు , మాక్ ఏస్థెటిక్స్ స్థాపకురాలు మరియు చైర్‌పర్సన్ డా. శ్రీవల్లి కొర్రపాటి గారు కూడా పాల్గొననున్నారు. భారతదేశంలో అత్యాధునిక సాంకేతికతను ఏస్థెటిక్స్ రంగంలో ప్రవేశపెట్టిన ప్రముఖులలో ఆమె ఒకరు. భారతదేశపు మొట్టమొదటి AI ఆధారిత ఏస్థెటిక్ క్లినిక్‌గా గుర్తింపు పొందిన మాక్ ఏస్థెటిక్స్, చర్మం, జుట్టు, లేజర్ మరియు హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్‌లో 100కి పైగా ఆధునిక చికిత్సలను అందిస్తోంది. ఈ కొత్త ఎలైట్ బ్రాంచ్‌లో అత్యాధునిక AI టెక్నాలజీతో కూడిన పరికరాలు, ప్రపంచ స్థాయి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. మాక్ ఏస్థెటిక్స్ ప్రత్యేకతలలో ఒకటి లైఫ్‌టైమ్ మెయింటెనెన్స్ ఫ్రీ లేజర్ ట్రీట్మెంట్స్, ఇవి దీర్ఘకాలిక మరియు శాశ్వత ఫలితాలను అందిస్తాయి, ఏస్థెటిక్ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నాయి.

**ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు:**

★ అన్ని లేజర్ ట్రీట్మెంట్స్‌పై 50% వరకు డిస్కౌంట్

★ ₹4,00,000 విలువైన వార్షిక మెంబర్‌షిప్‌ను ప్రత్యేక ప్రారంభ ఆఫర్‌గా ₹1,50,000 + పన్నులతో అందిస్తున్నారు.

## కాన్సెప్ట్ పోస్టర్‌తో ది రెడ్ బ్యాగ్



డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్‌తో కొత్త నిర్మాత హరికృష్ణ సోమిశెట్టి 'ది రెడ్ బ్యాగ్' అనే సినిమాని నిర్మిస్తున్నారు. ఓ బ్యాగ్ చుట్టూ తిరిగే కథతో 'ది రెడ్ బ్యాగ్' అనే సినిమాకి రవి కుమార్ సీరపు కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్‌ను టీం పూర్తి చేసింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిలోనూ సినిమాపై ఆసక్తిని పెంచేసింది.

కాన్సెప్ట్ పోస్టర్‌లో ఇచ్చిన డీటైల్స్, వదిలిన హింట్స్ తో 'ది రెడ్ బ్యాగ్' మీద బజ్ క్రియేట్ అయింది. చేతినిండా రక్తం.. ఆ బ్యాగుని పట్టుకున్న తీరు, పోస్టర్‌లో ఉన్న కత్తులు, గన్నులు, రక్తంతో నిండిన ఆ ప్రాంతం ఇలా అన్నింటిని చూస్తే యాక్షన్ లవర్స్ కి ట్రీట్ ఇచ్చేలా సినిమా ఉండబోతోందని అర్థం అవుతోంది.

వుదయం సినిమా :

## నేను యం ఏ థియేటర్ ఆర్ట్స్ చదివాను




**వుదయం సినిమా :** వైబ్రెంట్ గ్లోబల్ స్కూల్ వేడుకల్లో నటుడు రాజీవ్ కనకాల సందడి చేశారు. ఆ స్కూల్‌లో చదువుకున్న విద్యార్థులకు మంచి మార్కులు రావటంతో స్కూల్ అధినేత లోహిత్‌తో కలిసి ఎంతో ఆనందంగా విద్యార్థులను సత్కరించారు రాజీవ్ కనకాల. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడుతూ-"లోహిత్ చాలా మంచి ఉద్దేశ్యంతో విద్యార్థులకు చక్కని సదుపాయాలతో వైబ్రెంట్ గ్లోబల్ స్కూల్‌ని నిర్వహిస్తున్న తీరు చూసి ఎంతో ఆనందంగా ఉంది. పిల్లలు ఎంతో చలాకిగా చురుకుగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారు. ఇప్పటినుండే ఐఐటి ఫౌండేషన్‌కి కావాల్సిన మెళకువలను పిల్లలకు అందిస్తున్న స్కూల్ టీచర్స్‌ని యాజమాన్యాన్ని మనస్పూర్తిగా అభినందిస్తున్నా" అన్నారు. వైబ్రెంట్ స్కూల్ యజమాని లోహిత్ మాట్లాడుతూ- 'పిల్లల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని వారి చదువులకి కావాల్సిన అన్ని రకాల సదుపాయాలను నేను దగ్గరుండి సమకూర్చటం వల్లే హైదరాబాద్‌లో వేలమంది పిల్లలు నగరంలోని మా స్కూల్స్‌లో చదువుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చి మా స్టాఫ్‌తో పాటు మా విద్యార్థులను వారి తల్లితండ్రులను కలిసి ఎంతో సమయం వెచ్చించిన రాజీవ్ కనకాల గారికి థ్యాంక్స్'

## జీ5లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోన్న మేము 'కాప్'లం



**వుదయం సినిమా :** వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకులకు కావాల్సిన ఎంటర్‌టైన్మెంట్‌ను అందిస్తోన్న టాప్ ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ జీ5 ఇప్పుడు మరో కొత్త సిరీస్ స్ట్రీమింగ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. అదే "మేము 'కాప్'లం". కామెడీ, మిస్టరీ కలయికగా రూపొందిన ఈ సిరీస్ అందరినీ మెప్పించే కథాంశంతో రూపొందుతోంది. గ్రామీణ నేపథ్యంలో, అక్కడి రోజువారీ జీవితం, స్థానిక రాజకీయాలు, ఊహించని గందరగోళం..ఇలా అన్నీ కలగలిపిన ఆసక్తికరమైన కథతో ఈ సిరీస్ తెరకెక్కుతోంది. తాజాగా సిరీస్ టైటిల్‌ను మేకర్స్ ఓ స్పెషల్ వీడియో ద్వారా రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అందులో గెటప్ శ్రీను, జాఫర్ కనిపించారు. ఆ వీడియో అన్నీ ఫ్లాట్‌ఫామ్స్ లో వైరల్‌గా మారి.. ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. లోకల్ ఫ్లేవర్‌తో బలమైన పాత్రల చుట్టూ తిరిగే కథనం, వ్యంగ్యమైన కనిపించే కథా పాత్రలతో "మేము కాప్'లం" తెలుగు జీ5 ఒరిజినల్స్ లో మరోసారి ప్రేక్షకులను మెప్పించే వెబ్ సిరీస్‌గా కనిపించనుంది. మనం ఎప్పుడూ చూసే, మనల్ని ప్రతిబింబించే కథలను ఆధునిక మేళవింపుతో చూపించే జీ5 ప్రాజెక్ట్‌ల జాబితాలో ఇది ఒకటిగా మారనుంది.

## వేదవ్యాస్ లోగో ఆవిష్కరణ



**వుదయం సినిమా :** ప్రముఖ దర్శకులు ఎస్.వి.కృష్ణారెడ్డి దర్శకత్వంలో "వేద వ్యాస్ " చిత్రాన్ని నిర్మిస్తున్న సంస్థ "సాయి ప్రగతి ఫిలిమ్స్ " బ్యానర్ విజువల్ లోగో ఆవిష్కరణ మే 2 వ తేదీ సాయంత్రం ఘట్కేసర్ లోని కాప్రిట్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకలో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. షిర్డీ సాయిబాబా విగ్రహానికి నిర్మాత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎస్.వి.కృష్ణారెడ్డి , కె అచ్చిరెడ్డి కలిసి పూజ చేస్తున్న దృశ్యాన్ని బ్యానర్ లోగోలో చిత్రీకరించారు . వేద వ్యాస్ సినిమా నిర్మాత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కాప్రిట్ సంస్థల చైర్మన్ గా వ్యవహారిస్తున్న వేడుకకు 4 వేలకు పైగా విద్యార్థిని , విద్యార్థులు హాజరయి కేరింతలు కొడుతూ వేద వ్యాస్ యూనిట్ కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసారు . కార్యక్రమంలో నిర్మాత ప్రతాప్ రెడ్డి తో పాటు దర్శకులు ఎస్.వి కృష్ణారెడ్డి , సమర్పకులు కె అచ్చిరెడ్డి , హీరో పిడుగు విశ్వనాథ్ , నటుడు రఘుబాబు, తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ రామ్ వెంకటేష్,కాప్రిట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, సెక్రటరి రాకేష్‌రెడ్డి మరియు అనేకమంది అతిధులు హాజరయి "వేద వ్యాస్" సినిమా విజయవంతం కావాలని అభిలషిస్తూ ప్రసంగించారు.


## డోంట్ స్లీప్ ఫస్ట్ లుక్



**వుదయం సినిమా :** మలయాళ ఫిల్మ్ మేకర్స్ తెలుగు స్టార్లతో కలిసి పనిచేస్తున్నారు. మమ్ముట్టి నటించిన 'స్ట్రీట్ లైట్స్'కి దర్శకత్వం వహించిన సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్, 'చౌర్య పాఠం'లో ఆకట్టుకున్న ఇంద్ర రామ్ హీరోగా సైకలాజికల్ థ్రిల్లర్ 'డోంట్ స్లీప్' సినిమా చేస్తున్నారు. వి. చూడామణి ఈ చిత్రాన్ని వి డ్రీమ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 2 గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రివిల్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంలో రవీంద్ర విజయ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. రవీంద్ర విజయ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఆయన ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు.

## ఆ మూమెంట్ మర్చిపోలేను

### నటుడు లతీష్



**వుదయం సినిమా :** 'తిమ్మరాజుపల్లి టీవీ' చిత్రానికి మంచి విజయం దక్కిన సంగతి తెలిసిందే. ఈ మూవీతో కిరణ్ అబ్బవరం దాదాపుగా 50 మంది ఆర్టిస్టులు, టెక్నీషియన్లను తెరకు పరిచయం చేశారు. ఈ సినిమాలో విలన్ పాత్రలో సిద్ధయ్యగా నటించిన యాక్టర్ లతీష్ మంచి పేరుని సంపాదించుకున్నారు. తనకు దక్కిన ఈ మొదటి విజయం గురించి చెబుతూ తన సంతోషాన్ని పంచుకున్నారు. కిరణ్ అబ్బవరం అన్న సినిమా చూసిన తరువాత టీం అందరినీ మెచ్చుకున్నారు. అందులో మరీ ముఖ్యంగా ప్రదీప్ అన్నని, నన్ను ఎంతో ప్రశంసించారు. బయట ఇంత సైలెన్స్‌గా ఉన్నావ్.. స్క్రీన్ మీద అలా కనిపించావ్ ఏంట్రా అని ఆశ్చర్యపోయారు. అద్భుతంగా చేశావ్ అని కిరణ్ అన్న మెచ్చుకున్నారు. నరేష్ అగస్త్య గారు కూడా చాలా పొగిడారు. మా బషీర్ సార్ కూడా నన్ను చాలా మెచ్చుకున్నారు. నలుగురు శిష్యులు ఒకే సినిమాలో నటించడంతో బషీర్ సార్ కూడా సంతోషించారు. ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్లిన తరువాత నా గురించి చెప్పి.. నన్ను హగ్ చేసుకున్నారు. ఆ మూమెంట్ ఎప్పటికీ మర్చిపోలేను.

## 14న కేన్స్ బిజినెస్ వింగ్‌లో బాలన్ ది బాయ్




**వుదయం సినిమా :** గ్రాండియర్ ఫిలిం మేకింగ్ కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమా "బాలన్ ది బాయ్ ". ఈ చిత్రానికి "ఆవేశం" ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్ తో "మంజుమ్మెల్ బాయ్స్" చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. "బాలన్" సినిమా ప్రఖ్యాత కేన్స్ ఫిలిం ఫెస్టివల్ లో ప్రదర్శితం కానుంది. ఈ నెల 14న కేన్స్ ఫిలిం ఫెస్టివల్ బిజినెస్ వింగ్ అయిన మార్షే డు ఫిలింలో "బాలన్ ది బాయ్ " స్క్రీనింగ్ జరగనుంది. తమ మూవీ కేన్స్ లో స్క్రీనింగ్ కానుండటంపై మూవీ మేకర్స్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. డైరెక్టర్ చిదంబరం మాట్లాడుతూ కేన్స్ ఫిలిం ఫెస్టివల్ ప్రపంచ సినిమాకు ఇల్లు లాంటిది. ఇక్కడి ప్రేక్షకులు సినిమాను నమ్ముతారు. మా "బాలన్ ది బాయ్ " మూవీ అలాంటి నిజమైన మూవీ లవర్స్ ను హత్తుకుంటుంది. బాలన్ సినిమా చూస్తూ ప్రేక్షకులు అనుభూతికి లోనవుతారు. సినిమా చూశాక ఆ ఫీల్ ను తమతో పాటే తీసుకెళ్తారు. మనం ఎక్కడి నుంచి వచ్చాం, ఎక్కడికి ప్రయాణిస్తున్నాం తెలుసుకోవాలనే తపనతో రూపొందించిన చిత్రమిది.



Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.